# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | అదివారం, 09 జూన్ 2024 | సంపుటి: 17 | సంచిక: 36 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , వైశాఖ మాసము , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:45 PM. దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధననష్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## నితీశ్‌ను ప్రధానిని చేస్తామన్న ఇండియా కూటమి

**జెడియూ నేత త్యాగి సంచలన వ్యాఖ్యలు**

**అదంతా ఉత్తిదే అని తిప్పికొట్టిన కాంగ్రెస్ నేతలు**



న్యూఢిల్లీ,జూన్8: కేంద్రంలోని భాజపాను ఓడించడమే లక్ష్యంగా ఏర్పడిన 'ఇండియా' కూటమి బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్‌కు ప్రధాన మంత్రిగా మిగతా 2లో..

## నేడు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష

ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిన ఆర్టీసి



హైదరాబాద్,జూన్8: తెలంగాణలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు సర్వం సిద్ధమైంది.. ఆదివారం జరగనున్న గ్రూప్ 1 పరీక్ష కోసం 897 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ కీలక ప్రకటన చేసింది. పరీక్ష రాసే అభ్యర్థుల సౌకర్యార్థం టిజిఆర్‌టిసి ప్రత్యేక చర్యలు మిగతా 2లో..

# మీడియా దిగ్గజం రామోజీ కన్నుమూత

## అస్వస్థతలో ఆస్పత్రిలో తుదిశ్వాస



- ఫిలిం సిటీకి భౌతిక కాయం తరలింపు
- దిగ్భ్రాంతి వ్యక్తంచేసిన సిఎం రేవంత్
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం
- ఘనంగా నివాళి అర్పించిన ప్రముఖులు
- రామోజీ మృతికి చంద్రబాబు దిగ్భ్రాంతి
- మీడియా రంగంలో ఆయనది ప్రత్యేక శకం
- అసామాన్య విజేత అంటూ చంద్రబాబు నివాళి
- రామోజీ మృతికి సినీ ప్రముఖుల దిగ్భ్రాంతి
- రాజమౌళి, కీరవాణి, రాజేంద్రప్రసాద్ తదితరుల నివాళి
- నేడు చిత్ర పరిశ్రమ బందుకు పిలుపు

హైదరాబాద్,జూన్8: తెలుగు పత్రికా రంగంలో విప్లవం సృష్టించిన అక్షరం రాలిపోయింది. అనంతలోకాలకు ఎగిపోయింది. మహోన్నత పత్రికా సామ్రాజ్యాన్ని ప్రజలకు అందించిన రామోజీరావు అనంత లోకాలు వెళ్లిపోయారు. శనివారం తెల్లవారు జామున రామోజీరావు అస్తమయం చెందారు. శుక్రవారం రాత్రి అస్వస్థతకు గురవడంతో కుటుంబసభ్యులు ఆయనను నానక్‌రామ్ గూడలోని స్టార్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున 4.50 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఫిల్మ్‌సిటీలోని నివాసానికి ఆయన పార్థివదేహాన్ని తరలించారు. 1936, నవంబర్ 16న ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పెదపారు పూడిలో చెరుకూరి వెంకటసుబ్బారావు, సుబ్బమ్మ దంపతులకు రామోజీరావు జన్మించారు. చిననాటినుంచే విలక్షణ, సృజనాత్మకత కలిగిన ఆయన.. ఈనాడు దినపత్రికను ప్రారంభించి సంచలనం సృష్టించారు. 1974, ఆగస్టు 10న విశాఖపట్టణంలో ఈనాడును ప్రారంభించారు. అనంతరం సితార సినీ పత్రిక, ఈటీవీ చానళ్లను కూడా తీసుకొచ్చి మీడియా మహా సామ్రాజ్యాన్ని నిర్మించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫిల్మ్ సిటీని నిర్మించారు. సినిమా మొత్తాన్ని అక్కడే షూటింగ్ చేసుకునేలా సకల వసతులు కల్పించారు. ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతిపై పలువురు ప్రముఖుల సంతాపం వ్యక్తం చెబుతున్నారు. రామోజీ రావు మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. తెలుగు జర్నలిజానికి విశ్వసనీయత, తెలుగు పారిశ్రామిక రంగానికి విలువలు జోడించారని గుర్తుచేశారు. రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ప్రకటించారు. రామోజీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామోజీరావు అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీచేశారు. సీడబ్ల్యూసీ సమావేశంలో కోసం రేవంత్ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. అంత్యక్రియల ఏర్పాట్లను పర్యవేక్షించాలని రంగారెడ్డి కలెక్టర్, సైబరాబాద్ కమిషనర్‌కు సీఎస్ ఆదేశాలు జారీచేశారు. ఇదిలావుంటే ఫిలిం సిటీకి తరలివచ్చిన ప్రముఖ నేతలు రామోజీ భౌతిక కాయం వద్ద నివాళి అర్పించారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు. ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు అస్తమయంపై తెదేపా అధినేత చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఒక సామాన్య కుటుంబంలో జన్మించి అసామాన్య విజయాలు సాధించిన రామోజీరావు మరణం తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని అన్నారు. అక్షర యోధుడుగా పేరున్న రామోజీ తెలుగు రాష్ట్రాలకు, దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఢిల్లీలో ఉన్న చంద్రబాబు నేరుగా ఫిల్మ్‌సిటీకి చేరుకుని భార్యతో కలసి రామోజీ భౌతిక కాయం వద్ద నివాళి అర్పించారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో

## రామోజీ మహత్తర దార్శనికుడు

- మీడియాను విప్లవాత్మకంగా మార్చిన యోధుడు
- ఆయన మృతి పత్రికా రంగానికి తీరనిలోటు
- సంతాపం ప్రకటించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ
- సంతాపం తెలియచేసిన రాజ్‌నాథ్, ఖర్గే, మమత తదితరులు

న్యూఢిల్లీ,జూన్8: మీడియా దిగ్గజం రామోజీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మోదీ రామోజీరావుకు నివాళులు ప్రకటించారు. భారతీయ మీడియాను విప్లవాత్మకంగా మార్చిన దార్శనికుడు రామోజీ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన సహకారం జర్నలిజం, సినిమా ప్రపంచంలో చెరగని ముద్ర వేసిందన్నారు. రామోజీ అవిశ్రాంత ప్రయత్నాల కారణంగా మీడియా, వినోద ప్రపంచంలో ఎన్నో ఆవిష్కరణలు, కొత్త ప్రమాణాలు నెలకొల్పారని వెల్లడించారు. ఈ క్రమంలో రామోజీరావు మృతికి సంతాపం తెలుపుతూ భారతీయ మీడియాను విప్లవాత్మకంగా మార్చిన దార్శనికుడని ప్రధాని మోదీ అభివర్ణించారు. దీంతోపాటు ఆయనతో మాట్లాడటం, ఆయన నుంచి ప్రయోజనం పొందే అవకాశాలు లభించడం నా అదృష్టమని మోదీ అన్నారు. మిగతా 12లో..

## నేడు ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారం

- మోడీతో ప్రమాణం చేయించనున్న రాష్ట్రపతి
- ప్రమాణస్వీకారోత్సవానికి ముస్తాబైన రాష్ట్రపతిభవన్
- సాయంత్రం 7.15 గంటలకు ప్రమాణ కార్యక్రమం
- ఢిల్లీ అంతటా భద్రత కట్టుదిట్టం.. కమెండోల పర్యవేక్షణ
- ఢిల్లీకి చేరుకుంటున్న విదేశీ ప్రముఖులు



న్యూఢిల్లీ,జూన్8: నరేంద్రమోదీ మూడోసారి భారతదేశ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. ఆదివారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో జరిగే కార్యక్రమంలో ఆయన ప్రధానిగా ప్రమాణం చేస్తారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు కూడా ప్రమాణం చేస్తారు. ఇందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాని, మంత్రులతో ప్రమాణం చేయిస్తారు. మోడీ వరుసగా మూడోసారి ప్రమాణం చేయడం ద్వారా తొలిప్రధాని నెహ్రూ రికార్డును సమం చేయబోతున్నారు. ఇప్పటికే 2014, 2019ల్లో ఆయన రెండు పర్యాయాలు ప్రధానిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో మరోసారి ప్రజలు ఎన్డీఏ కూటమికి పట్టం కట్టడంతో.. ఎన్డీఏ ఎంపీలంతా కలిసి మోదీని తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. దాంతో ఆయన మూడోసారి పీఎంగా ప్రమాణస్వీకారం చేసేందుకు సిద్ధమయ్యారు.సాయంత్రం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో

## లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేతగా రాహుల్

- సీడబ్ల్యూసీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం
- రాహుల్ జోడో యాత్రతో కాంగ్రెస్‌కు ఆదరణ
- ఎన్నికల్లో ఎన్నో రకాలుగా అడ్డంకులు సృష్టించారు
- అయినా కాంగ్రెస్ ధైర్యంగా నిలబడి గెలిచింది
- సమావేశ వివరాలను వెల్లడించిన కేసీ వేణుగోపాల్
- రాహుల్ జోడోతో పెరిగిన కాంగ్రెస్ బలం
- సిడబ్ల్యుసి సమావేశంలో ఖర్గే వెల్లడి
- పార్లమెంట్‌లోను, వెలుపలా కూటమి పాత్ర అదే
- లోక్‌సభ ఎన్నికల తీర్పుతో విభజనవాదాలకు తిరస్కరణ
- సిడబ్లుసి సమావేశంలో పార్టీ అధ్యక్షుడు ఖర్గే

న్యూఢిల్లీ,జూన్8: కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీని ఆ పార్టీ లోక్‌సభ పక్ష నేతగా బాధ్యతలు చేపట్టాలని సీడబ్ల్యూసీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ తెలిపారు. శనివారం నాడు ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీ అయ్యింది. సుమారు మూడు గంటల పాటు ఈ సమావేశం సాగింది. సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాల గురించి కేసీ వేణుగోపాల్ మీడియాకు వెల్లడించారు. సిడబ్ల్యూసీ సమావేశంలో లోక్‌సభ



## ఢిల్లీలో బిజీగా సిఎం రేవంత్‌రెడ్డి

కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, ప్రియాంకలకు అభినందనలు

న్యూఢిల్లీ,జూన్8: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. ఏఐసిసి అగ్రనేత సోనియాగాంధీతో భేటీ సీఎం రేవంత్ రెడ్డి అయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం, పార్టీలో తాజా రాజకీయ పరిణామాలు ఇతర అంశాలపై చర్చించనున్నారు. ఢిల్లీలో జరిగే సీడబ్ల్యూసీ సమావేశానికి ఆయన హాజరు అయ్యారు. ఈ క్రమంలోనే ఆయన పార్టీ నేతలతో మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన అంశాలపై చర్చించే అవకాశం ఉందని చెబుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు మంత్రివర్గాన్ని విస్తరించలేదు. ఇదిలావుంటే పార్టీ మంచి ఫలితాలు సాధించినందుకు కాంగ్రెస్ అగ్రనేతలు మిగతా 12లో..



## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**ఏడుగురు మావోయిస్టులు మృతి**

**ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలు**

భద్రాచలం, జూన్ 08, ప్రజాజ్యోతి

దండకారణ్యం దద్దరిల్లుతోంది నిత్యం తుపాకుల మోతాతో హడలెత్తిపోతుంది. ఎక్కడ చూసినా రక్తం అంటిన మరకలే దర్శనమిస్తున్నాయి. మావోయిస్టులో అమర్చిన





బాంబులకు అమాయకమైన ప్రజలు మృత్యువాత పడుతున్నారు. చత్తీస్గడ్ సరిహద్దుల్లో శుక్రవారం మొదలైన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందగా ముగ్గురు జవాన్లు తీవ్రంగా గాయపడ్డట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే చతిస్గడ్, నారాయణపూర్ జిల్లా దంతివాడ - కొండగావ్ సరిహద్దు ప్రాంతంలోని తూర్పు బస్టర్ డివిజన్ కు చెందిన గోబెల్ ప్రాంతంలో ముంగెడి గ్రామం పరిధిలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య భారీ ఎన్కౌంటర్ జరిగింది. ఈ ఎదురు కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందగా మరికొంత మందికి తీవ్ర గాయాలు అయినట్లు తెలిపిన ఉన్నత అధికారులు తెలియజేశారు. ఈ ఎదురు కాల్పుల్లో ముగ్గురు సైనికులు కుడా తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు ధృవీకరించారు. నారాయణపూర్, కొండగావ్, దంతేవాడ, జగదల్పూర్ జిల్లాల డిఆర్జి, ఐటిబి ల్పి యొక్క 45వ కార్ప్స్ చెందిన భద్రతా బలగాలు శుక్రవారం జాయింట్ ఆపరేషన్ చేపట్టగా, గోబెల్ ప్రాంతంలోని ముంగేడి గ్రామ పరిధిలో తారసపడ్డ మావోయిస్టులకు, భద్రతా బలగాలకు పెద్ద ఎత్తున ఎదురుకాల్పులు కొనసాగినట్లు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. సంఘటన స్థలం నుంచి భారీ ఎత్తున మావోయిస్టు సామాగ్రి, మందు గుండు సామాగ్రి మరియు ఆయుధాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు.

## ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేపప్రసాదం ప్రారంభం

- వివిధ రాష్ట్రాల నుంచి భారీగా ప్రజల రాక
- చేప ప్రసాదం పంపిణీలో విషాదం
- సొమ్మసిల్లి పడిపోయిన వ్యక్తి మృతి
- నిజామాబాద్‌కు చెందిన వ్యక్తిగా గుర్తింపు

హైదరాబాద్,జూన్8: మృగశిరకార్తె ప్రారంభంతో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేప ప్రసాదం పంపిణీ ప్రారంభం అయ్యింది. చేప మందు కోసం తెలుగు రాష్ట్రాలతో పాటు బిహార్, యూపీ, చత్తీస్‌గఢ్, ఢిల్లీ, హర్యానాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. వేలాదిమందితో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ కిక్కిరిసిపోయింది. మిగతా 12లో..



## నీట్ ఎగ్జామ్‌లో అవకతవకలు

- సమగ్ర విచారణ జరపాలన్న కేటీఆర్
- నీట్ పరీక్షలో అవకతవకాలకు ఆస్కారం లేదు
- పలువురు విద్యార్థుల ఫిర్యాదులపై విచారణ
- ఎన్‌టిఎ డైరెక్టర్ జనరల్ సుభోద్ కుమార్ వెల్లడి

హైదరాబాద్,జూన్8: నీట్ ఎగ్జామ్‌లో అవకతవకలపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. హై లెవల్ ఎక్స్ పర్ట్ కమిటీ ద్వారా విచారణ జరిపించాలని కేటీఆర్ కేంద్రాన్ని



## యూపిలో కాంగ్రెస్ ధన్యవాద్ యాత్ర

11 నుంచి 15 వరకు చేపట్టే అవకాశం

లక్నో,జూన్8: దేశంలో అత్యధిక లోక్‌సభ స్థానాలున్న ఉత్తరప్రదేశ్ లో ఇటీవల వెలువడిన ఎన్నికల ఫలితాల్లో భాజపాకు కాస్త షాక్ తగిలింది. కాషాయ పార్టీకి పట్టున్న ఈ రాష్ట్రంలో ఇండియా కూటమి అంచనాలకు భిన్నంగా ఎక్కువ సీట్లు దక్కించుకుంది. తమను గెలిపించిన యూపీ ప్రజలకు కృతజ్ఞతలు మిగతా 12లో..

# సంపాదకీయం

## ఫలితాలు కనువిప్పు కావాలి !

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ముగిసి..కొత్త ప్రభుత్వాలు ఏర్పడుతున్న తరుణంలో ఫలితాలపై విశ్లేషణలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌తో పాటు, ఒడిషాలో కొత్త ప్రభుత్వాలు ఏర్పడబోతున్నాయి. కేంద్రంలోనూ అసలు సిసలు ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడబోతోంది. గుడ్డిలో మెల్లలా ఎన్‌డిఎకు ఒడిషాలో, ఎపిలో ప్రభుత్వాలు ఏర్పాటు చేసే అవకాశం వచ్చింది. అయితే ఈ ఫలితాలు నేతలకు కనువిప్పు కావాలి. ప్రజల అవసరాలు, ఆకాంక్షలను తెలుసుకుని పాలన సాగించాలి. దేశంలో ఉన్న వనరులను సద్వినియోగం చేయడం ద్వారా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చ గలగాలి. అప్పుడే దీర్ఘకాలిక ప్రయోజనాలు నెరవేరుతాయి. ఓ ఏడాది క్రితం కర్నాటకలో, ఆరేడు నెలల క్రితం తెలంగాణలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఇవన్నీ కూడా ప్రజలు కోరుకున్న మార్పులే. మనమెంతగా నిజాయితీగా ఉన్నామని చాటుకున్నా..ప్రజల ముందు వేషాలు వేయడం కుదరదని ఓటు ద్వారా చెప్పారు. ప్రధానంగా గత ఆరేడునెలల క్రితం తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం ఘోరంగా ఓడింది. ఉద్యమపార్టీగా వచ్చిన టిఆర్ఎస్ ఫక్తు రాజకీయం మాత్రమే వంట బట్టించుకుని, కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించింది. అప్పులను చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసింది. దీనికి సంబంధించిన ప్రజల్లో వస్తున్న ఆందోళనలను ఎప్పుడూ పట్టించుకోలేదు. ప్రజలను అణచివేసి, రాజకీయ పార్టీలను తొక్కి అధికారం నిలబెట్టుకోవాలనుకున్న కల్వకుంట్ల వారి కలల కల్లలు అయ్యాయి. అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో మరింతగా బొందపెట్టారు. లేద్దామన్నా లేవకుండా పాతిపెట్టారు. ఇప్పటికిప్పుడు ఎన్ని వేషాలు వేసినా బిఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితి మాత్రం లేదనే చెప్పాలి. అలాగే ఎపిలో కూడా జగన్ అంతకుమించి అన్నట్లు నిరంకుశంగా వ్యవహరించారు. తను మాత్రమే అధికారంలో ఉంటే చాలనుకుని విపక్ష నేతలపై కేసులు, దాడులతో నిరంకుశంగా పాలించారు. ప్రజల స్వేచ్ఛను హరించారు. అభివృద్ధి అంటే ప్రజల ఖాతాల్లో డబ్బులు వేయడమే అన్న సూక్తిని ఒంటబట్టించుకున్నారు. అందుకోసం విపరీతంగా అప్పులు చేశారు. ఈ క్రమంలో జగన్ పాలనపై వస్తున్న హెచ్చరికలను పట్టించుకోలేదు. సరికదా తాను అవ్వాతాతలు, అక్కచెల్లెళ్లు అందరికీ పంచి పెట్టాను ..అయినా ఓట్లేయలేదని వాపోయారు. పాలన అంటే పంచిపెట్టడం అనుకున్నారు. నిజానికి ప్రజలతో సంబంధం లేకుండా నిరంకుశంగా పాలన చేస్తే పరిణామాలు ఇలాగే ఉంటాయని కర్నాటక, తరవాత తెలంగాణ, ఇప్పుడు ఆంధ్రా, ఒడిషాలు నిరూపించాయి. అలాగే కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి కూడా ఇదో హెచ్చరిక కావాలి. కానీ ఆయన ఆత్మవిమర్శ చేసుకోలేదని, ఎన్‌డిఎ సమావేశంలో చేసిన ప్రసంగాన్ని బట్టి అర్థం అవుతుంది. ప్రజలను దూరంగా పెట్టి పాలిద్దామనుకునే వారికి ప్రజల్లో అంతగా ఆదరణ ఉండదని తాజా ఫలితాలు తెలియ చేస్తున్నాయి. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలను అంటిపెట్టుకుని వారిని కేంద్రంగా చేసుకుని అభివృద్ధి పనులు సాగించాలి. ఇష్టం వచ్చినట్లు అప్పులు చేసి, సగం వెనకేసుకుని అభివృద్ధి చేసామంటే ప్రజలు నమ్మరని గుర్తించాలి. రాజ్యాంగేతర శక్తుల్లా మారి అధికారం చెలాయిస్తే ఎలా ఉంటుందో ఇటీవల మూడు ప్రభుత్వాల పతనాలు నిరూపించాయి. ఆంధ్రప్రదేశ్‌లో అధికారం కోల్పోయిన వైఎస్ఆర్‌సిపి అధినేత జగన్ రెడ్డి పతనం వెనుక అధికారులే కీలక పాత్ర వహించారని, వారు సిఎంఒ కార్యాలయంలో రాజ్యాంగేతర శక్తులుగా మారి మంత్రులు, ఎంఎల్‌ఎలకు, ప్రజలకు సిఎంను దూరం చేశారని కొందరు వైసిపి నేతలే ఇప్పుడు జ్ఞానోదయం పొంది వ్యాఖ్యానిస్తున్నారు. కానీ ఇది వినడానికి అతికినట్లుగా లేదు. ఎందుకంటే నాయకుడు అన్నవాడికి ప్రజలతో నిత్య సంబంధం అవసరం. కాన్వాయ్ కార్లలో తిరుగుతూ, విమానాల్లో చక్కర్లు కొడితే కెసిఆర్ అయినా, జగన్ అయినా నేలకు దిగాల్సిందే. ప్రజల పవర్ ఏంటో తెలుసుకోవాల్సిందే. ఈ ఇద్దరు నేతలు అహంకారమే అలంకరణగా పాలన సాగించారు. ప్రజలు అనేవారిని పురుగుల్లా చూశారు. చట్టాలను చట్టుబండలు చేశారు. పోలీసులను అడ్డం పెట్టుకుని ఇష్టారాజ్యంగా ఏలారు. ఒడిషాలో సిఎం అవినీతి పరుడు కాకున్నా ప్రజలతో నేరుగా సంబంధాలు లేవు. అందుకే అక్కడ బిజెపి పాగా వేయగలిగింది. సిఎం జగన్ మోహన్ రెడ్డికి ప్రజాక్షేత్రంలో ఏమి జరుగుతుందో, ప్రజల నిజ సమస్యలేమిటో తెలియకుండా పోయింది. సిఎంలో అధికారులపై ఆధారపడి, క్షేత్రస్థాయిలో ప్రజలు పట్టించుకోక పోతే ఫలితాలు ఇలాగే ఉంటాయి. ప్రజలను కలవాల్సిన అసవరం సిఎంకు ఏముందని గతంలో కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను గమనిస్తే ఆయన స్థాయి ఏమిటో ప్రజలకు అర్థం అయ్యింది. అందుకే ప్రజలు కర్రును ఎర్రగా కాల్చి మళ్లీ కోరుకోకుండా వాతలు పెట్టారు. ఇప్పుడా వాతలను మాన్పించుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా ఆ రాష్ట్రంతో పాటు ఒడిశాలో అధికారం కోల్పోయిన నవీన్ పట్నాయక్, తెలంగాణలో పదవిని చేజార్చుకున్న కెసిఆర్ లకు కూడా ఇవి వర్తిస్తాయి. అధికారంలో ఉన్నప్పుడు బ్యూరోక్రాట్ల పాలనకు అవకాశం ఇవ్వరాదు. ప్రజాప్రతినిధులుగా ఉన్న మంత్రులు, ఎంఎల్‌ఎలు, ఎంపిలకు మధ్య వారధిలా సిఎం అనేవాడు ఉండాలి. అప్పుడే ప్రజాక్షేత్రంలోని అసలు సమస్యలు, పాలనలో మంచి చెడులు అధినేత దృష్టికి వస్తాయి. తప్పులుంటే సరిదిద్దుకునే అవకాశం కల్పించుకోవాలి. ఒడిశాలో 24 ఏళ్ళుగా ఏకచ్ఛత్రాధిపత్యంగా పాలన సాగించిన నవీన్ పట్నాయక్ పదవీచ్యుతుడు కావడానికి కూడా అక్కడ ప్రైవేటు సెక్రటరీగా పని చేసిన వికె పాండ్యన్ కారణమని రాజకీయ, అధికార వర్గాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా ప్రచారం జరుగుతున్నది. వికె పాండ్యన్ గడిచిన కొన్ని సంవత్సరాలుగా సూపర్ సిఎంగా వ్యవహరించారని, పరిపాలనలో సిఎంకు, ఇతర ప్రజా ప్రతినిధులకు మధ్య గ్యాప్ పెంచారని అక్కడ ప్రస్తుతం విజయ దుందుభి మోగించిన బిజెపి వర్గాలు ఎన్నికల్లో దీన్నే ప్రధాన ప్రచార అస్త్రంగా వాడుకున్నాయని అంటున్నారు. మొత్తంగా కార్యదర్శులకు పెత్తనం ఇస్తే ఇలాగే జరుగుతుంది. సిఎ అంటే అధికారం చెలాయించే నియంత కాదని గుర్తించాలి. ప్రజలకు తాను ప్రతినిధిని అని గుర్తించాలి. ప్రజల కోసం పనిచేసే సేవకుడిని అనే స్పృహలో ఉండాలి. అప్పుడే..పాలన సజావుగా సాగుతుంది. ప్రజలు కూడా నిరంతరాయంగా అలాంటి పాలకులను ఆదరిస్తారు.

# నేడు ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారం



మొదటిపేజీ తరువాయి..

ఆయన ప్రమాణస్వీకారం చేయనున్నారు. నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ పార్లమెంటరీ పార్టీ తన నాయకుడిగా ఎన్నుకున్న తర్వాత జూన్ 7న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాని నరేంద్ర మోదీని తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని అధికారికంగా కోరారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే గెలుపుతో మూడోసారి ప్రధానిగా నరేంద్రమోడీ ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. 2014, 2019లో కాకుండా ఈ సారి మ్యాజిక్‌ఫిగర్(272)ని బీజేపీ స్వతహాగా సాధించలేకపోయింది. 240 సీట్ల వద్దే ఆగిపోయింది. దీంతో కూటమిలోని తెలుగుదేశం(టీడీపీ), జనతాదళ్ యునైటెడ్(జేడీయూ), శివసేన కీలకంగా మారాయి. మొత్తం 543 ఎంపీ సీట్లలో ఎన్డీయేకి ప్రస్తుతం 293 ఎంపీ బలం ఉంది. ఇదిలా ఉంటే మోడీ 3.0 సర్కార్‌లో మిత్రపక్షాలకు బెర్తులు ఖరారైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం.. చంద్రబాబు నాయుడు టీడీపికి నాలుగు మంత్రిత్వ శాఖలు, నితీష్ కుమార్ జేడీయూకి 2 మంత్రిత్వ శాఖలు దక్కే అవకాశం దాదాపుగా ఖరారు అయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే జేడీయూ నుంచి ఇద్దరు సీనియర్ నేతలైన లాలన్ సింగ్, రామ్‌నాథ్ ఠాకూర్ల పేర్లను ప్రతిపాదించింది. ప్రస్తుతం టీడీపికి 16, జేడీయూకి 12 సీట్లు ఉన్నాయి. ఇదిలావుంటే అనధికార సమాచారం మేరకు మోడీతో పాటు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా తదితరులు ప్రమాణం చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ అంతటా భద్రతను కట్టుదిట్టం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి దేశ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేస్తున్న తొలి వ్యక్తిగా నరేంద్రమోదీ గుర్తింపు పొందారు. ప్రమాణస్వీకారం నేపథ్యంలో రాష్ట్రపతి భవన్ పరసరాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. అదేవిధంగా భద్రతా కారణాల రీత్యా ఢిల్లీని నో ఫ్లై జోన్‌గా కూడా ప్రకటించారు. డ్రోన్‌లు, పారా గ్లైడర్‌లు, ఎయిర్ బెలూన్స్ లాంటివి ఎగుర వేయకుండా నిషేధం విధించారు. కాగా మోదీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి బంగ్లాదేశ్, శ్రీలంక, భూటాన్, నేపాల్, మారిషస్, మాల్దీవ్స్ తదితర దేశాల అధినేతలు హాజరుకానున్నారు. దీంతో భద్రత కోసం పలు ప్రాంతాల్లో రహదారులన్నింటిని మూసివేయనున్నారు. ట్రాఫిక్‌ను మళ్లించనున్నారు. ఐదు కంపెనీల పారామిలిటరీ బలగాలు, కమాండోలు, డ్రోన్లు, స్నిపర్లతో బహుళ స్థాయి భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. మూడోసారి భారత ప్రధానిగా నరేంద్ర మోదీ రాష్ట్రపతి భవన్‌లో ఆదివారం రాత్రి 7.15 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం లో భారత్‌తో పాటు ప్రపంచంలోని పలు దేశాలకు చెందిన ప్రముఖుల కూడా పాల్గొనబోతున్నారు. దీనిలో సార్క్ దేశాల అతిథులను ఆహ్వానించారు. ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరవుతున్నప్పుడు అతిథులకు హోటల్‌కు వెళ్లే మార్గం పూర్తిగా సురక్షితంగా ఉంటుంది.

# లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేతగా రాహుల్



మొదటిపేజీ తరువాయి..

ఎన్నికలపై, ఎన్నికల ఫలితాలపై చర్చించామన్నారు. సీబీఐ, ఈడీ సంస్థలతో కాంగ్రెస్ నేతలను బ్లాక్‌మెయిల్ చేశారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారని చెప్పారు. కాంగ్రెస్ పని అయిపోయిందని చాలా మంది కామెంట్స్ చేశారని.. ఎగ్జిట్ పోల్స్‌పై పోరాటం చేశామని కేసీ వేణుగోపాల్ చెప్పుకొచ్చారు. ఇండియా కూటమి ఎజెండాను పక్కదోవ పట్టించే విధంగా వ్యవహరించారని కేసీ విమర్శించారు. మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ కోసం చేసిన కృషిని సీడబ్ల్యూసీ సమావేశంలో అభినందించామన్నారు. ఓట్లేసిన ప్రజలకు కాంగ్రెస్ నేతలు అభినందనలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ అన్నీ అబద్దాలు చెప్పారని కేసీ వేణుగోపాల్ విమర్శించారు. పార్టీ గెలుపు కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి ఈ సమావేశంలో కాంగ్రెస్ ధన్యవాదాలు తెలిపింది. రాహుల్ గాంధీ చేసిన రెండు యాత్రలు కాంగ్రెస్ గెలుపునకు కలిసి వచ్చాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. తమతో కలిసి వచ్చిన కూటమి నేతలకు సైతం కాంగ్రెస్ ధన్యవాదాలు తెలిపింది. సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో కాంగ్రెస్ ముందుంటుందని కేసీ వేణుగోపాల్ ఉద్ఘాటించారు. లోక్ సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ ఉండాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీతోపాటు సీఎం రేవంత్ రెడ్డి, కర్నాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుక్విందర్ సింగ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, తదితర కీలక నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోక్ సభ ప్రతిపక్ష నేతను ఎన్నుకోవడంతోపాటు పలు అంశాలపై చర్చించారు. సార్వత్రిక ఎన్నికల్లో కేరళలోని వాయనాడ్ సీటును, ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ స్థానాల్లో ఘన విజయం సాధించిన రాహుల్ గాంధీని ప్రతిపక్ష నేతగా ప్రతిపాదించారు. త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నట్లు కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ తెలిపారు. పార్లమెంటులో ప్రతిపక్షనేతగా నాయకత్వం వహించడానికి రాహుల్ సరైన వ్యక్తి అన్నారు.

ఎన్నికల ప్రచారం, గ్యారంటీలపై కూడా సమావేశంలో చర్చించామన్నారు. ఎన్నికల సమయంలో బ్యాంక్ అకౌంట్లు ఫ్రీజ్ చేసినా, కాంగ్రెస్ నేతలను బెదిరించినా.. బీజేపీకి గట్టి పోటీ ఇచ్చామన్నారు. రాజ్యాంగం, ప్రజస్వామ్యాన్ని రక్షించడానికి కాంగ్రెస్ కార్యకర్తలు యోధుల్లా పోరాడారని కేసీ వేణుగోపాల్ అన్నారు. రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్‌కు ఓట్లు సీట్లు పెరిగాయన్నారు ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే. మణిపూర్ లో రెండు సీట్లు గెలుచుకున్నామని, మహారాష్ట్రలో అతిపెద్ద పార్టీగా అవతరించామని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని చెప్పారు. ఢిల్లీలో జరిగిన సిడబ్ల్యుసి సమావేశంలో పాల్గొన్న ఖర్గే.. ప్రజలు పార్టీపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయొద్దన్నారు. ఇండియా కూటమి పలు రాష్ట్రాల్లో గణనీయమైన పాత్ర పోషించిందని చెప్పారు. ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక హాజరైన మీటింగ్ లో పలు కీలక అంశాలపై చర్చించారు.

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్నాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ అఓ సుక్విందర్ సింగ్, తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, అచిఅ ప్రత్యేక ఆహ్వానితుడు దామోదర రాజనర్సింహ, అటెండ్ అయ్యారు. ఏపీ నుంచి రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు, జేడీ శీలం, పల్లంరాజు హాజరయ్యారు. లోక్‌సభ ఎన్నికల తీర్పు విభజనవాద, విద్వేష రాజకీయాలకు 'నిర్ణయాత్మక తిరస్కరణ' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. శనివారం ఢిల్లీలో పార్టీ కార్యవర్గం (సిడబ్లుసి) సమావేశంలో ఈ విషయం స్పష్టం చేశారు. ఇండియా కూటమి పార్లమెంట్‌లోను, వెలుపలా సంఘటితంగా వ్యవహరిస్తూనే ఉండాలని ఖర్గే నొక్కిచెప్పారు. ప్రతిపక్ష నాయకుని పాత్ర పోషించాలని రాహుల్ గాంధీకి కాంగ్రెస్ నేతలు విజ్ఞప్తి చేశారు. ఖర్గే సిడబ్లుసి సమావేశంలో ప్రారంభోపన్యాసం చేస్తూ, పార్టీ ఒక వైపు 'పునరుత్థానాన్ని' వేడుక చేసుకుంటూనే, మరొక వైపు ఒకింత ఆత్మావలోకనం చేసుకోవాలని సూచించారు. కొన్ని రాష్ట్రాల్లో పార్టీ ప్రదర్శన తన సామర్థ్యానికి, అంచనాలకు తగినట్లుగా లేదని ఆయన చెప్పారు. ప్రజలు కాంగ్రెస్‌పై తమ విశ్వాసాన్ని తిరిగి వ్యక్తం చేశారని,నిరంకుశ శక్తులకు, రాజ్యాంగం వ్యతిరేకులకు వారు గట్టి సమాధానం ఇచ్చారని ఖర్గే ఉద్ఘాటించారు. అధికార పార్టీ నియంతృత్వ, ప్రజాస్వామ్య వ్యతిరేక పద్ధతులకు వ్యతిరేకంగా ప్రజలు మాట్లాడారు. గడచిన పది సంవత్సరాల రాజకీయాలకు అది కచ్చితమైన తిరస్కరణ. విభజనవాద, విద్వేష రాజకీయాలకు తిరస్కరణ' అని ఆయన పేర్కొన్నారు. అనుకూల పరిస్థితుల్లో ఎన్నికల్లో గెలిచినందుకు కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ఎంపిలను ఆయన అభినందించారు. భారత్ జోడో యాత్ర, భారత్ జోడో న్యాయ్ యాత్ర సాగిన ప్రాంతాల్లో కాంగ్రెస్ వోట్ల వాటా, సీట్ల సంఖ్య పెరిగినట్లు ఖర్గే తెలియజేశారు. 'భారత్ జోడో యాత్ర సాగిన చోట్ల కాంగ్రెస్ పార్టీ వోట్ల శాతం, సీట్ల సంఖ్య పెరగడం చూశామని మీ దృష్టికి తెస్తున్నా' అని ఆయన చెప్పారు. ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలను కూడా ఆయన అభినందించారు. ప్రతి పార్టీ వేర్వేరు రాష్ట్రాల్లో తనకు నిర్దేశరచిన పాత్ర పోషించిందని, ప్రతి పార్టీ ఇతర పార్టీల విజయానికి తోడ్పడిందని ఆయన తెలిపారు.'ఇండియా కూటమి కొనసాగి తీరాలని మన కృతనిశ్చయం. మనం పార్లమెంట్‌లోను, వెలుపల సంఘటితంగా, సమన్వయంతో వ్యవహరించాలి' అని ఆయన చెప్పారు. ఎన్నికల ప్రచారంలో లేవనెత్తిన సమస్యలు దేశ ప్రజలను వేధిస్తున్న సమస్యలు అని, కూటమి సభ్యులు పార్లమెంట్‌లోను వెలుపల వాటిని లేవనెత్తుతూనే ఉండాలని ఖర్గే స్పష్టం చేశారు. ఇంతకు ముందు శాసనసభ ఎన్నికల్లో మనం మెరుగైన ప్రదర్శన ఇచ్చి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రాష్ట్రాల్లో మన ప్రవర్శనను పునరావృతం చేయలేకపోయాం. అటువంటి ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక చర్చలను త్వరలో జరుపుతాం అని ఆయన చెప్పారు. మనం సరిదిద్దే చర్యలు తీసుకోవలసి ఉంటుంది. పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా '24 గంటలూ, 365 రోజులూ' ప్రజల మధ్య పార్టీ కృషి సాగుతూనే ఉంటుంది. సమస్యలను లేవదీస్తూనే ఉంటుందని ఆయన తెలిపారు. అవిశ్రాంతంగా పని చేస్తున్నందుకు పార్టీ నేతలు, కార్యకర్తలకు కాంగ్రెస్ అధ్యక్షుడు ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన ముఖ్యంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పేర్లను ఈ సందర్భంగా ప్రస్తావించారు.

కాంగ్రెస్ పార్టీ మణిపూర్‌లోని రెండు సీట్లను గెలుచుకుందని ఆయన తెలియజేస్తూ, పార్టీ నాగాలాండ్, అస్సాం, మేఘాలయలో కూడా సీట్లు నెగ్గిందని చెప్పారు. ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి, మైనారిటీ వోటర్ల ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లోను, గ్రామీణ ప్రాంతాల్లోను సీట్ల సంఖ్యను పార్టీ పెంచుకుందని ఖర్గే తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో కూడా పార్టీ తన ఉనికిని చాటుకోవలసి ఉంటుందని ఖర్గే సూచించారు. అయితే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో ఆశించిన ఫలితాలు రాలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు లోక్‌సభ ఎన్నికల్లో కొనసాగలేదు. పార్టీ సామర్థ్యానికి, అంచనాలకు తగినట్లు ఈ రాష్ట్రాల్లో ఫలితాలు రాలేదు. ఇలాంటి రాష్ట్రాలపై త్వరలోనే ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తాం. తక్షణమే వీటిని సరిదిద్దాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండే రాష్ట్రాల్లో ఎలాంటి పొరపాట్లు జరగడానికి వీల్లేదని ఖర్గే అన్నారు. ఈ ఎన్నికల్లో ఇండియా బ్లాక్ మంచి ఫలితాలు సాధించిందని, భవిష్యత్తులో కూడా ఈ ఇండియా బ్లాక్ కొనసాగాలని ఖర్గే తెలిపారు.భవిష్యత్తులో జరిగే పార్లమెంటరీ సమావేశాల్లో ఎన్నికల ప్రచారంలో లేవనెత్తిన అంశాలను ప్రస్తావించాలి. కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. గత పదేళ్ల మోడీ పాలనను ప్రజలు తిరస్కరించారు. దేశవ్యాప్తంగా జరిగిన భారత్‌జోడో యాత్ర వల్ల కాంగ్రెస్ పార్టీకి అత్యధిక ఓట్లు, సీట్లు దక్కాయి అని ఖర్గే అన్నారు.

# నీట్ ఎగ్జామ్‌లో అవకతవకలు

మొదటిపేజీ తరువాయి..

డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన కీలకమైన ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది వైద్య విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేసే నీట్ ఎగ్జామ్‌కు సంబంధించిన కొన్ని వ్యవహారాలు చూస్తుంటే కచ్చితంగా అవకతవకలు జరిగినట్లు స్పష్టంగా అర్థమవుతోందన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ సంవత్సరం నీట్ ఎగ్జామ్‌లో 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులతో ఫస్ట్ ర్యాంక్ సాధించటం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. దీనితో తోడు ఈ సారి చాలా మంది విద్యార్థులు 718, 719 మార్కులు సాధించారు. నీట్‌లో (?4, -1) మార్కింగ్ విధానం ఉంటుంది. ఈ లెక్కన 718, 719 మార్కులు రావటమన్నది సాధ్యమయ్యే పనికాదన్నారు. దీని గురించి ప్రశ్నిస్తే 'గ్రేస్ మార్కులు' ఇచ్చామని చెబుతున్నారు. కొంతమంది విద్యార్థులకు ఏకంగా 100 వరకు గ్రేస్ మార్కులు ఇచ్చినట్లు తెలుస్తోంది. గ్రేస్ మార్కుల కోసం ఏ విధానం అవలంబించారన్నది చెప్పకపోవటం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. నీట్ ఫలితాలను ప్రిపోన్ చేసి ఎన్నికల ఫలితాల రోజే హడావుడిగా విడుదల చేయటం కూడా ఎన్నో అనుమానాలను రేకెత్తిస్తోందన్నారు. కొత్తగా ఏర్పడిన ఎన్డీయే సర్కార్ రానున్న రోజుల్లో ఇలాంటి సమస్యలకు సంబంధించి చాలా సవాళ్లను ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. అయితే నీట్ ఎగ్జామ్ విషయంలో బీఆర్ఎస్ తరపున పలు పశ్నలతో పాటు కొన్ని డిమాండ్లను కేటీఆర్ కేంద్రం ముందుంచారు. గత 5 ఏళ్లలో తెలంగాణ నుంచి ఏ విద్యార్థి కూడా నీట్‌లో టాప్ 5 ర్యాంకింగ్‌లో లేరు. దీనికి కచ్చితంగా నీట్ ఎగ్జామ్‌లో జరుగుతున్న అక్రమాలే కారణమని మేము నమ్ముతున్నాం.గ్రేస్ మార్కుల కేటాయింపు కోసం అనుసరించిన విధానాన్ని బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. ఒక ప్రామాణిక పద్దతిలో ప్రతి విద్యార్థికి మేలు చేసేలా ఈ విధానం ఉండాలని బీఆర్ఎస్ కోరుతుంది. కానీ 1500 మంది విద్యార్థుల గ్రూప్‌కు మాత్రమే మేలు చేసే విధంగా గ్రేస్ మార్కులు కలిపారు. అది సరైన విధానం కాదు. ఈ మొత్తం వ్యవహారంపై హై లెవల్ ఎక్స్‌పర్ట్ కమిటీతో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. నీట్ ఎగ్జామ్‌లో జరిగిన అవకతవకలు, అక్రమాలను బయటపెట్టి అన్యాయం జరిగిన విద్యార్థులకు వారి కుటుంబాలకు న్యాయం చేయాలి. అక్రమాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలో అవకతవకలపై 1600 మంది విద్యార్థులు చేసిన ఫిర్యాదులను హై పవర్డ్ నిపుణుల కమిటీ పరిశీ పరిశీలిస్తోందని నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ (ఎన్‌టిఎ) తెలిపింది. నీట్ ప్రశ్నాపత్రం లీక్ కాలేదని ఎన్‌టిఎ డైరెక్టర్ జనరల్ సుభోద్ కుమార్ పేర్కొన్నారు. నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయంటూ వచ్చిన వార్తలపై శనివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నీట్ ప్రశ్నాపత్రం లీక్ కాలేదని, పేపర్ లీకైనట్లు మే 6న వచ్చిన వార్తలను ఖండిస్తున్నామని అన్నారు. నీట్ ప్రశ్నాపత్రాలు సోషల్ మీడియాలో 4.30 తర్వాత పరీక్ష ప్రారంభమైన రెండు గంటల



అనంతరం సాయంత్రం 4.30 గంటల సమయంలో ప్రశ్నాపత్రాలు సోషల్ మీడియాలో షేర్ అయ్యాయని అన్నారు. పరీక్షల నిర్వహణలో రాజీపడలేదని అన్నారు. సమస్య కేవలం 1600 మంది విద్యార్థులదని, 4,750 పరీక్షా కేంద్రాల్లో ఆరు కేంద్రాల్లో మాత్రమే సమస్య ఎదురైందని అన్నారు. యుపిఎస్‌సి మాజీ చైర్‌పర్సన్ ఆధ్వర్యంలోని కొత్త కమిటీ కాంపన్సేటరీ మార్క్స్, సమయం కోల్పోయిన విద్యార్థుల సమస్యలను పరిశీలిస్తుందని అన్నారు. కమిటీ సిఫారసు మేరకు ఎన్‌టిఎ తగిన సమయంలో నివేదికను సమర్పిస్తుందని అన్నారు. కౌన్సిలింగ్, అడ్మిషన్ ప్రక్రియ ప్రభావితం కాదని అన్నారు. దేశవ్యాప్తంగా ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేశామని, పోలీసులకు సహకరిస్తామని అన్నారు. సమయం నష్టం, సమాధానమిచ్చిన ప్రశ్నల ఆధారంగా గ్రేస్ మార్కుల విధానం ఆధారపడి ఉంటుందని సుభోద్ కుమార్ తెలిపారు. గరిష్టంగా 720, అత్యల్పంగా -20 అని, ఇది అభ్యర్థులపై ఆధారపడి ఉంటుందని అన్నారు. 1600 మంది విద్యార్థుల సమస్యను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఫలితాలను పున:పరిశీలించాలని కోరుతూ 2,000 మంది విద్యార్థుల సంతకాలతో ఓ పిటిషన్‌ను దాఖలైన సంగతి తెలిసిందే. హై కటాఫ్ మార్క్స్ ఉన్నాయని, ఎక్కువ మందికి ఫుల్ స్కోర్ వచ్చిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. 67మంది విద్యార్థులు 720/720 మార్క్స్ సాధించారని, దీనిపై అనుమానాలు ఉన్నాయని, ఇలా ఎప్పుడూ జరగలేదని పేర్కొన్నారు. సాధారణంగా ముగ్గురు లేదా నలుగురికి మాత్రమే ఫుల్ స్కోర్ వస్తుందని తెలిపారు.

## ఎన్నో విషయాలు పంచుకుందామనుకున్నా

హైదరాబాద్,జూన్8 : ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మరణంతో కలత చెందానని జనసేనాని పవన్ కళ్యాణ్ అన్నారు. ఆయన లేరన్న విషయాన్ని తెలు మీడియా ఇండస్ట్రీ జీర్ణించుకోలేకపోతోంది. తెలుగు రాష్ట్రాలకు చెందిన సినీ, రాజకీయ ప్రముఖులతో పాటు యావత్ ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజలు, ప్రముఖులు మీడియా, సోషల్ మీడియా వేదికగా రామోజీ మరణంపై స్పందిస్తున్నారు. ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హుటాహుటిన హైదరాబాద్ చేరుకున్నారు. తన మిత్రుడు, టాలీవుడ్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో కలిసి ఫిల్మ్‌సిటీకి వెళ్లిన పవన్.. రామోజీరావు భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన పవన్.. పలు విషయాలు పంచుకున్నారు. 'రామోజీరావు మృతి దిగ్భ్రాంతి కలిగించింది. రామోజీరావు మహోన్నతమైన వ్యక్తి. తెలుగు రాష్ట్రాల్లో వేలాది మంది జర్నలిస్టులు ఈనాడు జర్నలిజం స్కూలు నుంచే వచ్చారు. ఇప్పుడున్న ఏ జర్నలిస్ట్‌కు అయినా ఈనాడు రూట్స్ ఉంటాయి. అలా వేలాది మంది జర్నలిస్టులను రామోజీరావు అందించారు. సినీ ఇండస్ట్రీకి కూడా ఆయన ఎంతో చేశారు. రామోజీరావును గత కొన్నేళ్లుగా ప్రభుత్వాలు చాలా ఇబ్బంది పెట్టాయి.. వాటన్నింటినీ ఈ వయసులో కూడా తట్టుకున్నారు. ఇబ్బంది పెట్టిన ప్రభుత్వాలు ఈ రోజు లేవు. ఇదే విషయాన్ని రామోజీరావుకు చెప్పాలని అనుకున్నాను. ప్రమాణస్వీకారం తర్వాత వచ్చి కలుద్దామనుకున్నాను. దురదృష్టం ఇంతలోనే ఇలా జరిగిపోయింది. ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి అండగా నిలబడ్డారు. ఆయన కుటుంబానికి భగవంతుడు అండగా ఉండాలి. జనసేన తరపున సంతాపం తెలియజేస్తున్నాను' అని పవన్ కళ్యాణ్ విచారం వ్యక్తం చేశారు.

# నేడు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష

మొదటిపేజీ తరువాయి..

తీసుకుంటోందని.. రవాణా పరంగా ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు టీజీఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్వీట్ చేసి వెల్లడించారు. గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష రాసే అభ్యర్థుల సౌకర్యార్థం టిజిఆర్‌టిసి ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. అభ్యర్థులకు ఆదివారం రవాణాపరంగా అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను నడుపుతోంది. రాష్ట్రంలోని 897 పరీక్షా కేంద్రాలకు బస్సులను నడపాలని క్షేత్రస్థాయి ఆర్టీసీ అధికారులకు ఇప్పటికే సంస్థ యాజమాన్యం ఆదేశాల్విడం జరిగిందని సజ్జనార్ తెలిపారు.



# నితీశ్‌ను ప్రధానిని చేస్తామన్న ఇండియా కూటమి

మొదటిపేజీ తరువాయి..

ఆఫర్ ఇచ్చినట్లు జేడీ(యూ) వర్గాలు వెల్లడించాయి. అయితే, ఆయన మాత్రం ఆ ఆఫర్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. ఆ పార్టీ నేత కేసీ త్యాగి ఓ జాతీయమీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఇండియా కూటమి నీతీశ్ కుమార్‌కు ప్రధాన మంత్రిగా ఆఫర్ ఇచ్చింది. ఆయన మాత్రం ఆ అవకాశాన్ని తిరస్కరించారు. దీని గురించి నేరుగా నీతీశ్‌ను కలిసేందుకు కొందరు నేతలు ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం మేము ఎన్డీయే



కూటమితో ఉన్నాం. ఇప్పుడు వెనక్కి తిరిగి చూసే ప్రసక్తే లేదు' అని త్యాగి పేర్కొన్నారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు భిన్నంగా సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన సంగతి తెలిసిందే. ఎన్డీయే కూటమి 293 సీట్లు సాధించగా.. ఇండియా కూటమి ఆ అంచనాలకు మించి 234 స్థానాలను సొంతం చేసుకుంది. ఈ క్రమంలోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకునేందుకు ఇండియా కూటమి తన సంఖ్యా బలాన్ని పెంచుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించిందని వార్తలు వినిపించాయి. అందుకోసం ఎన్డీయే మిత్రపక్షాలైన తెలుగు దేశం పార్టీ, జేడీ(యూ)లను తమ కూటమిలో చేర్చుకునేందుకు యత్నించిందని ఊహాగానాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో నీతీశ్‌కు వచ్చిన ఆఫర్ గురించి తాజాగా పార్టీ నేత చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. దీనిపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. త్యాగి చేసిన వ్యాఖ్యలను ఖండించింది. నీతీశ్‌ను ప్రధానిగా చేసేందుకు ఇండియా కూటమి సంప్రదించడంపై కాంగ్రెస్‌కు ఎలాంటి సమాచారం లేదు. ఈ విషయం గురించి కేవలం ఆయనకు మాత్రమే తెలుసని హస్తం పార్టీ నేత కేసీ వేణుగోపాల్ కౌంటర్ ఇచ్చారు.

# రామోజీరావు మరణం బాధాకరం

### రాజీలేని జీవితం గడిపిన రామోజీ
### దేశంలో అంతటి పలుకుబడి ఉన్న వ్యక్తిని చూడలేదు
### మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్ కుమార్ వ్యాఖ్య

రాజమండ్రి,జూన్8: భారతదేశంలో రామోజీరావు అంత పలుకుబడి ఉన్న వ్యక్తిని తాను మరెక్కడా చూడలేదని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. రామోజీరావు మరణం వార్త తెలిసిన తర్వాత రాజమండ్రిలో మీడియాతో మాట్లాడారు. రామోజీరావు మరణం బాధాకరం అని, కుటుంబానికి ప్రగాడ సానుభూతి అని తెలిపారు. ఆయన ఎవరితోని రాజీ పడకుండా పూర్తి జీవితం గడిపారన్నారు. ఆయనను కలుద్దామని చాలాసార్లు ప్రయత్నం చేశాను కానీ సాధ్యం కాలేదన్నారు. రామోజీరావు ఏ రంగంలోకి ప్రవేశించినా ఒక సెలబ్రిటీ స్థాయికి ఎదిగారని గుర్తు చేసుకున్నారు. రామోజీరావుపై ఆర్థిక పరమైన ఆరోపణలు చేసి ఆయనపై కోర్టుల్లో పిటిషన్లు వేసింది ఉండవల్లి అరుణ్ కుమార్. ఈ సంస్థ చట్టపరమైన నిబంధనలు పాటించడం లేదంటూ ఉండవల్లి అరుణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ హోదాలో పలు కేసులు వేశారు. డిపాజిట్ల సేకరణ ఆర్బీఐ నిబంధనలకు విరుద్ధంగా సాగిందని ఉండవల్లి ఆరోపణ కాగా, అందరికీ డిపాజిట్లు తిరిగి చెల్లించామని మార్గదర్శి స్పష్టం చేసింది. మార్గదర్శి చిట్ ఫండ్స్ ద్వారా డిపాజిట్లు సేకరించకూడదని.. అయినా



సేకరించారని ఆయన కేసులు వేశారు. ఆ కేసుల కారణంగా ఈటీవీ మీడియా నెట్ వర్క్ లో ఇతర రాష్ట్రాల్లో విస్తరించిన వ్యాపార సామ్రాజ్యాన్ని అమ్మేసి డిపాజిట్లు చెల్లించేశారు. తాను ఎంపీగా దిగిపోయినప్పటికీ, కాంగ్రెస్ అధికారంలో లేనప్పటికీ, ఉండవల్లి అరుణ్ కుమార్ మాత్రం నిరంతరం ఆ కేసును కొనసాగిస్తూ వచ్చారు. వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉండగా ఏపీ సీఐడీ కూడా మార్గదర్శిపై కేసు పెట్టి, రామోజీ రావును విచారించింది. మీడియా ద్వారా తమను ఇబ్బంది పెడుతున్నారన్న ఉద్దేశంతోనే ఉండవల్లి ద్వారా వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ జగన్ ఇబ్బంది పెట్టారన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఇప్పుడు ఉండవల్లి అరుణ్ కుమార్ కూడా రామోజీరావును ప్రశంసిస్తున్నారు. ఆయన దేనికీ లొంగలేదని.. టైగర్‌గానే చనిపోయారని అంటున్నారు.

FARM LANDS FOR SALE

Wgl-Hyd Industrial Corridor H/w Near: Aler Jain Temple 100 Acres Farm Land venture in 20, 40 Guntas with 60 Fruit, 60 Maha gani Plants + Drip, 12, 24 monthly EMI facility also available. 20 Guntas @ 35 lacks only gated community.

Cont: 7981096757

## జన్నారం: అన్ని రకాల పాఠ్యపుస్తకాలను ఇవ్వాలి

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ప్రజా జ్యోతి జూన్ 8

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు అధికారులు అన్ని రకాల పాఠ్యపుస్తకాలను ఇవ్వాలని బీజేవైఎం జన్నారం మండల అధ్యక్షుడు ములుగు



ప్రవీణ్ కోరారు. గత సంవత్సరం విద్యార్థుల కోసం పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన అవి పూర్తిస్థాయిలో సరఫరా కాలేదన్నారు. విద్యార్థులు కొన్ని నెలల తరబడి పాఠ్యపుస్తకాలు లేక ఇబ్బంది పడ్డారని, విద్యార్థులకు అన్ని పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని కోరారు.

## రామోజీ రావు కు ఘన నివాళి

మందమర్రి , జూన్ 08 ప్రజాజ్యోతి :

ఈనాడు, ఈ టీవీ మీడియా సామ్రాజ్యాధినేత భారతీయ సినిమా దిగ్గజం రామోజీ రావు మృతికి మంచిర్యాల జిల్లా నృత్య, కళాకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు సంతాపం వ్యక్తం చేశారు. శనివారం



రామోజీ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాంబాబు మాట్లాడుతూ.. రామోజీ రావు భారతీయ మీడియా %ు% చలనచిత్ర, టెలివిజన్ పరిశ్రమకు చేసిన సేవలు చరిత్రపుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించబడుతాయని అన్నారు. ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనటువంటిదని, చాలా ఏళ్ల క్రితం ప్రస్తుతం ఈ టీవీ లో ధమ్ రిధమ్, ఢీ, డాన్స్ షో లు, జబర్దస్త్ వంటి కామిడి షో లు నిర్వహించి ఎంతో మంది గ్రామీణ, పట్టణ కళాకారులను వేదిక ఇచ్చిన గొప్ప వ్యక్తి అని అన్నారు. మహనీయుడి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా నృత్య, కళాకారుల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ఎల్. మోహిని, సభ్యులు వనితా, ఇప్ప వెంకటేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ రవీందర్ ను పరామర్శించిన ప్రొ. కోదండరాం

మందమర్రి , జూన్ 08 ప్రజాజ్యోతి : మాతృ వియోగంతో బాధపడుతున్న తెలంగాణ వికాస సమితి రాష్ట్ర నాయకులు, సీనియర్ పాత్రికేయులు హెచ్. రవీందర్ ను శనివారం ఆయన నివాసంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర



అధ్యక్షుడు ప్రొ. కోదండరాం పరామర్శించారు. ముందుగా హెచ్ రవీందర్ మాతృమూర్తి ఈశ్వరమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించి, రవీందర్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా రవీందర్ స్వయంగా రచించి, విడుదల చేసిన అమ్మ నాన్న యాదిలో సముద్రమంత మనుషులు పుస్తకాన్ని కోదండరాం కు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ రవీందర్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతికి సంతాపం

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 8

జన్నారం.ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు మృతికి జన్నారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సంతాపం ప్రకటించారు.ముందుగా ఆయన చిత్ర పటం వద్ద



రెండు నిమిషాలు మౌనం పాటించారు.పత్రిక రంగంలో రామోజీరావు చేసిన సేవలు మరువలేనివని క్లబ్ సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమములో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిలివేరి నర్సయ్య. బీ అర్ ఎస్ జిల్లా అధికార ప్రతినిధి సిటిమల భరత్ కుమార్.బీ అర్ ఎస్ నాయకులు తాళ్ళ పెల్లి రాజేశ్వర్. ప్రెస్ క్లబ్ కార్యదర్శి గాజుల లింగన్న గౌడ్.ఉపాధ్యక్షుడు ఎంబడి మల్లేశం.గౌరవ అధ్యక్షులు మంద పెల్లి కాంతయ్య.ప్రచార కార్యదర్శి జాడి వెంకట్ .ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగాల దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

మందమర్రి , జూన్ 08 ప్రజాజ్యోతి :

సింగరేణిలో 2024 మార్చి 15న వెలువడిన నోటిఫికేషన్ నం. 02/2024 ద్వారా మేనేజ్ మెంట్ ట్రైనీ (ఈ%ు%ఎం), మేనేజ్ మెంట్ ట్రైనీ (సిస్టమ్స్), జెఎంఈటి, అసిస్టెంట్ ఫోర్ మెన్ ట్రైనీ (ఎలక్ట్రికల్), అసిస్టెంట్ ఫోర్ మెన్ ట్రైనీ(మెకానికల్), ఫిట్టర్ ట్రైనీ %ు% ఎలక్ట్రిషియన్ ట్రైనీ ఉద్యోగాలలో గల ఖాళీలు భర్తీ చేయుటకై అర్హులైన అభ్యర్థుల నుండి ఆన్లైన్ లో 2024 జూన్ 10 మధ్యాహ్నం 12 నుంచి 2024 జూన్ 29 సాయంత్రం 5 గంటల వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని జీఎం పర్సనల్ వెల్ఫేర్ %ు% ఆర్సి బి.ఆర్. దీక్షితులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆసుపత్రి ఎదుట ధర్నాలో ఏ ఐ టీ యూ సీ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకటస్వామి

బెల్లంపల్లి జూన్ 8 ప్రజా జ్యోతి

బెల్లంపల్లి పట్టణంలో గల సింగరేణి ఏరియా ఆసుపత్రిని మూసి వేసేందుకు సింగరేణి యాజమాన్యం చేస్తున్న కుట్రలనువెంటనేనిలిపి వేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏ ఐ టీ యూ సీ )సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లివెంకటస్వామి అన్నారు.ఏఐటీ యూ సీ ఆధ్వర్యంలో శనివారం బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిఎదుటధర్నానిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ దాదాపు 80 ఏళ్ల చరిత్ర గల బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో పూర్వం 250 పడకలు ఉండేవన్నారు. ఆసుపత్రిని సింగరేణి యాజమాన్యం నిర్వీర్యం చేస్తూ వచ్చిందన్నారు. నేడు ఈ అస్పత్రిని కేవలం 70 పడకలకే కుదించి ఉన్న సిబ్బందిని ఇతర ఏరియాలకు బదిలీలు చేస్తూ పదవి విరమణ చేసిన సిబ్బంది స్థానంలో కొత్తవారిని ఎందుకు నియమించడం లేదో సింగరేణి యాజమాన్యం కార్మికులకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.బెల్లంపల్లి లో నివసిస్తున్నవేలాదిమందికార్మికులకు,వారికుటుంబీకు లకునాణ్యమైనవైద్యసేవలందించాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గత కొంత కాలంగా దశలవారీగా వార్డులను మూసివేసి



చివరగా అత్యవస వైద్య సేవలందించే క్యాజ్ వాలిటీ లో కార్మికులకు చికిత్సలు చేసి ఇన్ పేషెంట్ లుగాఉంచడంగర్హనీయమన్నారు.బెల్లంపల్లిలో దాదాపు 10 వేల మంది కి పైగా సింగరేణి కార్మికులు,వారి కుటుంబీకులు నివసిస్తున్నారని వీరికి బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి లో నే వాన్యమైన వైద్య చికిత్సలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

బెల్లంపల్లిలో అన్ని రకాల రవాణా సౌకర్యాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. ఈ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి గా అభివృద్ధి పరచాలనివెంకటస్వామిసింగరేణి యాజమాన్యాన్ని కోరారు. అభివృద్ధి పరచాల్సిన ఈ ఏరియా ఆసుపత్రిని ఎందుకు మూసి వేస్తున్నారో కార్మిక వర్గానికి సింగరేణి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

కొద్దిరోజులక్రితంమూసివేసిన మెయిల్,ఫిమేల్ ,ఆర్తో ,గైనిక్ వార్డులను వెంటనే పునరుద్ధరించాలని ఆయన తెలిపారు.

బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి సత్వర చర్యలు తీసుకోకుంటే బెల్లంపల్లి ఏరియాలో గనులు,డీ పార్ట్ మెంట్ల లో త్వరలో సమ్మె ను చేపడతామని ఆయన హెచ్చరించారు. ఆసుపత్రిని పరిరక్షించుకునేందుకు దశలవారీగా అనేక రకాల ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అందుకు సింగరేణి సీ ఎం డీ బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలోఏఐటీయూసీబెల్లంపల్లి బ్రాంచి సెక్రటరీ దా గం మల్లేష్, బెల్లంపల్లి ,గోలేటి బ్రాంచీ ల ఇంచార్జీ చిప్ప నర్సయ్య, నాయకులు డి.ఆర్ శ్రీధర్, శ్రీనివాస్, పెద్ద సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణంపై ఇంకెన్నాళ్లు ఈ నిరీక్షణ

**-దశాబ్దాలు గడుస్తున్న నిర్మాణం కానీ వంతెన-**

**-వర్షాకాలం వచ్చిందంటే చాలు నిలిచిపోతున్న రాకపోకలు-**

**-ఈ ప్రభుత్వంలోనైనా నిర్మాణం అయ్యేనా!-**

**-మంత్రి సీతక్క ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి అంటున్న గ్రామస్తులు-**

బోథ్.జూన్.8.( ప్రజా జ్యోతి)

బోథ్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతి లలో ఒకటైన ధన్నూర్ బి గ్రామ సమీపంలోని వాగుపై లో లెవెల్ వంతెన ఉండడం, ఇది చిన్నపాటి వర్షానికే వంతెన పై నుండి నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచి పోయి బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోతున్నాయి.



అంతే కాకుండా గ్రామానికి ఇరువైపులా వాగులు ఉండడంతో బయటికి వెళ్లలేని దుస్థితి నెలకొంది. గర్భిణీ స్త్రీలు ,వృద్ధులు, చిన్న పిల్లలకు ఆరోగ్యపరమైన అత్యవసరాలు ఎదురైతే ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం ఇప్పటికే పలుమార్లు స్థానిక ప్రజా ప్రతినిధులు రాష్ట్ర మంత్రులతో పాటు ఉన్నతాధికారుల దృష్టికి సైతం తీసుకెళ్లినప్పటికీ నేటికీ పరిష్కారానికి నోచుకోలేదు. ఇటీవల పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క గ్రామంలో పర్యటించిన సందర్భంగా గ్రామస్తులు వంతెన నిర్మాణం విషయమై ప్రస్తావించగా త్వరలోనే వంతెన నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. కానీ నేటి వరకు వంతెన నిర్మాణ అంశంలో ఎలాంటి కదలిక లేకపోవడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఈ నాయకుల మాటలు నీటి మూటలేనా అని పెదవిరుస్తున్నారు. ఈ ఏడాది వాతావరణ శాఖ అధిక వర్షాలు ఉంటాయని ప్రకటించిన నేపథ్యంలో తమ పరిస్థితిని ఆలోచించుకొని ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి బ్రిడ్జి నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ద్వారా రూ 35.75 లక్షల రికవరీ

బోథ్ సివిల్ కోర్టు జడ్జి హుస్సేన్

బోథ్ జూన్ 8, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా బోథ్ కోర్టు లో నిర్వహించిన జాతీయ లోక్ ఆదాలత్ కార్యక్రమంలో బోథ్ కోర్టు పరిధిలో సుమారు బ్యాం కు ఆదాలత్ ద్వారా 36 కేసుల లో రూ 39,75,000 రికవరీ చేయడం జరి గిందని బోథ్ సివిల్ కోర్టు




జడ్జి హుస్సేన్ తెలిపారు. సిసి అడ్మిషన్ నేరం ఒప్పుకోవడం వల్లన 18 కేసు లు, ఎస్టిసి కేసులు 103, ఎక్సైజ్ కేసులు 51, రాజీమార్గం ద్వారా 25 కేసులు పరిష్కారం చేయ డం జరిగిందని జడ్జి బి హుస్సే న్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వామన్ రావ్ దేశ్ పాండే, పిపి శ్రీధర్, న్యాయవాదులు సుభా ష్, మెహన్ రావ్, అంగద్ కేంద్రే, పంద్రం శంకర్, ఆడెపు హరీష్, కుమ్మరి విజయ్ కుమా ర్, జమీర్, దమ్మాపాల్, బోథ్ ఎస్ఐ రాము, బజార్ హత్నూర్ ఎస్ఐ నరేష్, కోర్టు పిసి లు పా ల్గొన్నారు.

## అదుపుతప్పి సిమెంట్ లారీ బోల్తా

నేరడిగొండ జూన్ 8 (ప్రజా జ్యోతి ): మండలంలోని కుప్టీ ఘాట్ ప్రాంతంలో అదుపుతప్పిలారీ బోల్తా పడిన ఘటనలో డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయని ఎన్ హెచ్ ఎ ఐ పెట్రోలింగ్ సిబ్బంది తెలిపారు, పెట్రోలింగ్ సిబ్బంది రాము తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రలోని గడ్ చందూర్ నుండి సిమెంట్ లోడుతో నాందేడ్ జిల్లాకు వెళుతుండగా కుప్టీ ఘాట్ ప్రాంతంలో టైర్ బ్లాస్ట్ అవ్వడంతో లోడుతో ఉన్న లారీ అదుపుతప్పి బోల్తా కొట్టిందని తెలిపారు, అనంతరం లారీ డ్రైవర్ను ప్రథమ చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించినట్టు పేర్కొన్నారు, ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా ప్రోక్లైన్తో బోల్తా పడ్డ లారీని పక్కకు జరిపి వాహన చోదకులకు అంతరాయం లేకుండా మార్గాన్ని క్లియర్ చేశామని పేర్కొన్నారు.



## ఈనాడు గ్రూప్ చైర్మన్ రామోజీరావు మృతి పట్ల సంతాపం

నిర్మల్ జూన్ 8 ( ప్రజా జ్యోతి ):

ఈనాడు గ్రూప్ చైర్మన్ రామోజీ రావు మృతిపట్ల బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంతాపం తెలిపారు. వ్యాపారవేత్తగా, ఈనాడు మీడియా సంస్థల, అధిపతిగా, రామోజీ ఫిల్మ్ సిటీ వ్యవస్థాపకుడిగా ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. రామోజీ రావు మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని, ఆయన మృతి తెలుగు ప్రజలకు తీరని లోటన్నారు. రామోజీ రావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. స్వయం కృషితో ఎదిగిన గొప్ప దార్శనికుడని రామోజీ రావు ను స్మరించుకున్నారు. ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.

## ఆర్మీ జవాన్ కుటుంబాన్ని పరా మర్శించిన కాంగ్రెస్ పార్టీ పార్ల మెంట్ నాయకురాలు ఆత్రం సు గుణ

సిరికొండ రూరల్ జూన్ 8,( ప్రజా జ్యోతి)

ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్ లో అవల్దార్‌గా విధులు నిర్వహి స్తున్న సిరికొండ మండల కేంద్రా నికి చెందినఆర్మీ జవాన్ సూర్య వంశి





రాజేశ్వర్ ఇటీవల మృతి చెందారు.ఈ విషయం తెలుసు కున్న కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆ త్రం సుగుణ, బోథ్ అసెంబ్లీ కాం గ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేంద ర్ వారి స్వగృహానికి వెళ్లి బాధి త కుటుంబాన్ని శుక్రవారం ప రామర్శించారు. మృతికి గల కారణాలను తెలుసుకుని సా నుభూతి ప్రకటించారు. ఆర్మీజ వాన్ చిత్రపటానికి పూల మా ల వేసి నివాళులర్పించారు. సు గుణక్కతో వారి కుటుంబ స భ్యులు కన్నీరు మున్నీరుగా వి లపించారు.వారిని ఓదార్చిన సుగుణ క్క కుటుంబానికి అం డగా ఉంటామని, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క తో మాట్లాడి ప్ర భుత్వం నుంచి అందే సహాయా న్ని తక్షణమే అందించడానికి కృషి చేస్తానని తెలిపారు.ఆమె వెంట మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్, బ్లాక్ ప్రెసిడెంట్ మహ మ్మద్ ఖాన్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు కష్టం వేస్తే ఎంతకైనా తెగిస్తా

### పేద రైతులకు అన్యాయం జరి గితే పొలంలో బస చేయడాని కైనా సిద్ధమే బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

ఇచ్చోడ రూరల్ జూన్ 8, (ప్రజా జ్యోతి)

అటవీ శాఖ అధికారులు అ మాయక రైతులను ప్రజలను వేధింపులకు గురి చేస్తూ కష్టా లను తెచ్చిపెడితే ఎంతకైనా





తెగిస్తామని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హెచ్చరించారు. ఇచ్చోడ మండలంలోని కేశవ్ పట్నం శి వారులో అటవీశాఖ అధికారు లు పేద రైతులపై చెలాయిస్తు న్న పెత్తనాన్ని అడ్డుకునేందుకు బోథ్ శాసన సభ్యులు అనిల్ జాధవ్ బైకుపై పేద రైతుల పొ లాల వద్దకు చేరారు. నిరుపేద బిడ్డలకు అన్యాయం జరిగితే తాను ఎంతకైనా తెగి స్తానని, ఎంతటి దూరమైన వస్తానని రైతులకు అన్యాయం జరుగు తుంది అంటే అవసరమైతే పొలంలోనే బస చేస్తానని అన్నారు. గిరిజన రైతులకు అటవీ హక్కుప పట్టాలు ఇచ్చి వారికి అండగా నిలిచింది ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. కొన్ని కారణాల వల్ల మరి కొందరికి పట్టాలు అం దలేనే విషయాన్ని పసిగట్టిన కాంగ్రెస్ ఈరోజు అమాయకమై న పేద వారిపై పెత్తనం చేయ డం సరి కాదని హెచ్చరించారు. కేశవ్ పట్నం శివారులో గల పే దవారు బ్రతకడానికి ఏకైక మా ర్గం పొలం చేయడం, దానిని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకొని వారి పొట్టని కొడుతుందని అ న్నారు. పేదవారికి ఎప్పుడూ బీ ఆర్ఎస్ పార్టీ తరపున వారి ఎమ్మెల్యే గా నాబాధ్యత అని వారిని తప్పకుండా కాపాడు కుంటానని అన్నారు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇకపై ఇలాంటి నీచపు పనులు మానే సి పేద వారికి పట్టాలను అంద జేసి వారి జీవితాలు కాపాడా లని డిమాండ్ చేశారు.ఇలాంటి చర్యలు మళ్ళీ చేపట్టి రైతుల ను ఇబ్బందులకు గురి చేసి వా రి జీవితాలతో ఆటలాడితే తాము రోడ్డెక్కి ధర్నాలకు దిగా ల్సి వస్తుందని ఈ సందర్భంగా ప్రభుతాన్ని హేచ్చరించారు.

## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు పటిష్ట బందోబస్తు

మందమర్రి , జూన్ 08 ప్రజాజ్యోతి :

ఈనెల 9న నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు పట్టణంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ అన్నారు. గ్రూప్-1 పరీక్షల దృష్ట్యా మందమర్రి సర్కిల్ పరిధిలో గల ఐదు పరీక్ష కేంద్రాలలో విధులు నిర్వర్తించబోయే పోలీస్ సిబ్బందికి,





మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన బ్రీఫింగ్ కార్యక్రమంలో ఏసిపి పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్లు అనుమతి లేదని, పరీక్ష రాసే అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే లోపలికి పంపించాలని సిబ్బందికి సూచించారు. 144 సిఆర్ పిసి సెక్షన్ అమలులో ఉంటుందని, కాబట్టి పరీక్ష కేంద్రాల దగ్గరలోని జిరాక్స్ సెంటర్లు మూసి వేయాలని, నలుగురికి మించి జనాలు ఒకే చోట గుమికుడి ఉండరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, సర్కిల్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## రామోజీ మృతి పట్ల డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు , కాంగ్రెస్ నాయకురాలు సంతాపం.

నిర్మల్ జూన్ 8 ( ప్రజా జ్యోతి )

ప్రముఖ మీడియా నిపుణులు, రామోజీ గ్రూప్ చైర్మన్ రామోజీ రావు మృతి పట్ల ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు , నాయకురాలు ఆత్రం సుగుణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని డీసీసీ అధ్యక్షుడి క్యాంపు కార్యాలయంలో



నిర్వహించిన సంతాప సభలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన సేవలను స్మరించుకుంటు సంతాపం వ్యక్తం చేశారు.రామోజీ కుంటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.రామోజీ సేవలతో పత్రికా, టీవీ, సినిమా రంగాల్లో ఎంతో మందికి ఉపాధి లభించిందని గుర్తు చేశారు. దీంతోపాటు రామోజీ శ్రమ, తపన, నిబద్ధత, క్రమ శిక్షణ కల్గిన మంచి వ్యక్తి అని సుగుణక్క పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సమావేశాన్ని జయప్రదం చేయండి

కుంటోళ్ల వెంకటస్వామి రాష్ట్ర ఉపాధ్యక్షులు.

నిర్మల్ జూన్ 8 ( ప్రజా జ్యోతి )

తేదీ. 9. 6.2024. ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు పట్టణము లోని బుధ వార్ పేట్ ఎస్సీ కాలనీలో గల అంబేద్కర్ భవనం లో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించబడు ఈ సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు గ్రామ , మండల, నియోజకవర్గాల, డివిజన్ స్థాయి నూతన కమిటీల ఏర్పాటు కొరకు పదాధికారుల, కార్యవర్గ సభ్యులందరి అభిప్రాయాలను తీసుకొనబడును .సంఘాన్ని బలోపేతం చేయడానికి తగు నిర్ణయాలు తీసుకోవడానికి చేర్చనీయాంశాలు మాట్లాడుకొనబడును .రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది.ఈ సమావేశానికి జిల్లా కమిటీ పదాధికారులు కార్యవర్గ సభ్యులు సలహాదారులు.పట్టణ కమిటీ పదాధికారులు కార్యవర్గ సభ్యులు సకాలంలో హాజరై ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు. కుంటోళ్ల వెంకటస్వామి పత్రిక ప్రకటన లో తెలిపారు.



## మృతురాలికి నివాళులర్పించిన ఏల సోమసుందర్

**దేవరుప్పుల జూన్ 8 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రానికి చెందిన గ్రామ సిబ్బంది చింత రామచంద్రు తల్లి చింత సర్వమ్మ (70) అనారోగ్యంతో మృతి చెందారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఏల సోమ సుందర్ శనివారం వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను ప్రార్థించి, రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. వారి వెంట ఎంపీటీసీ తోటకూర కిష్టయ్య, గ్రామపార్టీ అధ్యక్షులు లొడంగి వెంకన్న, కార్యదర్శి జోగు ఐలుమల్లు, సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య, చింత యాదగిరి, ఆలకుంట్ల యాదగిరి, తోటకూర దశరథ, నీలరపు వెంకన్న, తోటకురి రామచంద్రు, గొడిశాల మల్లేష్, ఉప్పుల పర్శరాములు, పల్సం నరసింహ, యువజన నాయకులు ఉప్పుల సామ్రాట్, జోగు ప్రదీప్, జోగు కిరణ్, చింత సురేష్, తదితరులున్నారు.

## మృతురాలికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు



**దేవరుప్పుల జూన్ 8 (ప్రజాజ్యోతి):** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రానికి చెందిన గ్రామ సిబ్బంది చింత రామచంద్రు తల్లి సర్వమ్మ (70) మరణించగా శనివారం వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కొంత ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో దేవరుప్పుల గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పులయ్య, సీనియర్ నాయకులు ధర్మారెడ్డి, మాజీ సర్పంచ్ నర్మదా, పులిగిల్ల వెంకన్న, పులిగిల్ల ఎల్లయ్య, జక్కుల గంగరాజు, తీగల కొండయ్య, తోటకూరి వెంకన్న, గోలి కృష్ణారెడ్డి, పూర్ణచందర్, నీలారపు నరేష్, మహేష్, ఉప్పుల యాదగిరి, ప్రభాకర్, కావటి రమేష్, ఉప్పుల మహేష్, చింత యాకన్న, జలగం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ పక్షనేత గా మోడీ ఏకగ్రీవంగా ఎన్నిక...

**శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి.కే.రాంబాబు**



**సంగెం జూన్08(ప్రజాజ్యోతి):** డిల్లీ పార్లమెంట్ పాత భవనంలో శనివారం రోజున పార్లమెంట్ ఎన్డీఎ పార్లమెంట్ పక్షనేతగా ప్రధాని నరేంద్ర మోడీని ఎన్డీఏ కూటమి నేతలందరి సమక్షంలో కేంద్ర రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రవేశ పెట్టగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా నితిన్ గడ్కరి చంద్రబాబు నాయుడు చిరాగ్ పాశ్వన్ పవన్ కళ్యాణ్ కూటమి నేతలు ఏకగ్రీవంగా ఆమోదించారు.ఎన్డీఏ ఎంపీ అభ్యర్థులు ధ్వనులతో మోడీ మోడీ నినాదాలతో మద్దతు తెలిపి ప్రధాని నరేంద్ర మోడీని ఎన్డీఏ పక్ష నేతగా పార్లమెంటరీ పార్టీ పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టికొప్పుల రాంబాబు శుభాకాంక్షలు తెలియజేసారు.వరుసగా మూడో సారి ఎన్డీఏ పక్ష నేతగా మోడీని ఎన్నుకునందుకు కూటమి నాయకులకు ఎంపీలందరికి ధన్యవాదాలు తెలిపారు

## కేసీఆర్ ను కలిసిన సోమనపల్లి మాజీ సర్పంచ్

*** ఉద్దమారి మహేష్ యాదవ్**



**టేకుమట్ల జూన్ 08 ప్రజాజ్యోతి న్యూస్ :** వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల పైన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో నిర్వహించినటువంటి సమీక్ష సమావేశం తర్వాత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి సన్నిహితుడు జయశంకర్ జిల్లా టేకుమట్ల మండలంలోని సోమనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఉద్ధమారి మహేష్ యాదవ్ రాకేష్ రెడ్డితో కసిఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసినారు.

## తీన్మార్ మల్లన్న గెలుపు..

**మరిపెడ, జూన్08(ప్రజా జ్యోతి)** మరిపెడ మండల కేంద్రంలో ప్రజా సంఘాల కార్యాలయంలో యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు మాట్లాడుతూ నల్లగొండ,ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారం కోసం ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి తండా ప్రతి గ్రామానికి వాడవాడకు అహర్నిశలు కృషి చేశారు వారి శ్రమకు ఫలితం దక్కింది అని వీరబాబు అన్నారు. కౌంటింగ్ మూడు రోజుల పాటు హోరా హోరిగా సాగింది.ఈ పోరులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపొందారు అన్నారు. ప్రజల గొంతుకగా ఉన్న మల్లన్నకు పట్టాభద్రులు నిరుద్యోగులు మేధావులు కాంగ్రెస్ శ్రేణులు పట్టం కట్టారు ఈ గెలుపు పట్టాభద్రుల గెలుపు అని యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు అన్నారు. మల్లన్న ఇలాగే విజయాలు సాధించుకుంటూ గొప్ప పదవులు పొందాలని ప్రజల కష్టకాలంలో ప్రజా గొంతుకై నిత్యం తోడుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలిండియా ఆదివాసి ఆల్ ఇండియా వైస్ చైర్మన్ బెల్లయ్య నాయక్, యు ఎస్ ఎఫ్ ఐ మండల కమిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తులకు దూరంగా ఉండాలి

**వెంకటాపురం ఎస్సై అశోక్**




**వెంకటాపురం జూన్ 8 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని కర్రివాని గుప్ప గ్రామంలో శనివారం ఉదయం ఎస్సై ఆర్.అశోక్ ఆధ్వర్యంలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై గ్రామ ప్రజలతో మాట్లాడుతూ..కాలం చెల్లిన సిద్ధాంతాలతో అమాయక ప్రజల ప్రాణాలను పొట్టన పెట్టుకుంటున్న విప్లవ పార్టీలకు ఎవరు సహకరించ కూడదని అన్నారు.వారివల్ల ప్రజలకు నష్టం తప్ప లాభం లేదని,అందువల్లనే ఎవరైనా అనుమానితులు,కొత్త వ్య క్తులు గ్రామ పరిసర ప్రాంతాల్లో సంచరించినట్లతే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని తెలిపారు.అదే విదంగా మావోయిస్ట్ పోస్టర్స్ చూపించి అట్టి పోస్టర్స్ ను ఊర్లో అంటించి అందులోని వారెవరైనా కనిపించినట్లతే వెంటనే సమాచారం అందించాలని గ్రామస్తులను కోరారు. అనుమానిత వ్యక్తుల వివరాలు తెలిపినట్లైతే తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచి తగిన బహుమతి ఇవ్వడం జరుగుతుంది.అన్నారు.గ్రామంలోని తల్లి దండ్రులందరూ 6 నుండి14 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరినీ తప్పకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు,సిఆర్పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

# మూడోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు పట్ల హర్షం



**ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్**

**మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 08(ప్రజాజ్యోతి ):** కేంద్రంలో ముచ్చటగా మూడోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం పట్ల హర్షం వెలిబుచ్చారు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ గారు ఈరోజు ఏర్పాటుచేసిన ఓబీసీ మోర్చా సమావేశంలో మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం అన్ని రంగాలలో అనేక విధాలుగా అభివృద్ధి సాధించిందని గుర్తు చేశారు ఈ నేపథ్యంలోని మంగళవారం నాలుగో తేదీన వెలువడిన పార్లమెంటు ఎన్నికల ఫలితాల్లో బిజెపి పార్టీ అతి పెద్ద పార్టీగా అవతరించిందని గుర్తు చేశారు కేంద్రంలోని మిత్రపక్ష పార్టీల నాయకులతో కలిసి జూన్ 9న దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ గారు ప్రమాణ స్వీకారం చేయడం భారతదేశ ప్రజలకు దేశానికి శుభ పరిణామం అన్నారు కేంద్రంలోని బిజెపి పార్టీని నిలువరించడానికి ఇండియా కూటమి పేరుతో ముందుకు వచ్చి ఎన్నో కుట్రలు కుతంత్రాలు పండిన కేంద్రంలోని ఆయా రాష్ట్రాల ప్రజల ఓటు అనే ఆయుధంతో ఇండియా కూటమి పార్టీలకు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు భారత దేశ ప్రధానిగా మోడీ నాయకత్వంలోని దేశం ప్రపంచ దేశాలలో విశ్వ గురువుగా ముందుందని పేర్కొన్నారు ఈ నేపథ్యంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గెలిచిన ఎంపీలకు శుభాకాంక్షలు తెలియజేశారు రానున్న 2009 సంవత్సరంలో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం వచ్చి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా శ్రేణులు పాల్గొన్నారు.

# నారగోని ఎల్లగౌడ్ ఆశయాలను కొనసాగిస్తాం..!

**-ఎంసీపీఐ(యు) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి**




**సంగెం జూన్08(ప్రజాజ్యోతి):** మండలంలోని ఎల్గూర్ రంగంపేట గ్రామంలో యంసిపిఐయు సీనియర్ నాయకులు కామ్రేడ్ నారగోని ఎల్లగౌడు సంతాప సభ యంసిపిఐ (యు) సంగెం మండల కార్యదర్శి కామ్రేడ్ ఎండి ఇస్మాయిల్ అధ్యక్షతన జరిగినది.ఈ కార్యక్రమానికి కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ గోనె కుమారస్వామి హాజరై మాట్లాడుతూ....ఎల్లగౌడ్ ప్రజల మనసులో ఎప్పుడు మెదులుతూనే ఉంటాడని గ్రామ ప్రజల సమస్యలను మండలంలోని ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి ఎప్పటికప్పుడు తెలియజేస్తుండేవాడని కొనియాడారు.అదేవిధంగా కల్లుగీత కార్మికుల సమస్యలపై అనేక ఉద్యమాలు చేపట్టినాడని సమస్యలు పరిష్కారమే అయ్యేంత వరకు పోరాడినాడని రంగంపేటకు ఎర్రజెండా ఆధ్వర్యంలో గ్రామంలోని కి విద్యుత్ సౌకర్యం తీసుకొచ్చినాడని అనేక సమస్యలపై ముందుకెళుతూ ఉద్యమాలు చేపట్టినాడని వారి ఆశయాలను కలలుగ న్న జనతా ప్రజాస్వామ్య విప్లవ దశను తీసుకుని ముందుకు నడవాలని ఎర్రజెండా పట్టుకొని వాళ్ళ ఆశయాలను ముందుకు ముందుకు తీసుకుపోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న మాట్లాడుతూ..పేదప్రజల హక్కుల కోసం యంసిపిఐయు పార్టీ చేసిన ప్రతి ప్రజా పోరాటంలో కామ్రేడ్ ఎల్లా గౌడ్ ముందు వరుసలో ఉండే వారిని అన్నారు. వృద్దాప్యంలో కూడా రాజకీయ విలువలకు కట్టుబడి పని చేసిన చైతన్య మూర్తి కామ్రేడ్ ఎల్లా గౌడ్ అని వారి ఆశయ సాధన లో ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని అంటూ నివాళులు అర్పిస్తూ పాడిన పాటలు అందరినీ ఆకర్షించాయి. జిల్లా కమిటీ సభ్యులు కందికొండ కుమారస్వామి,జక్క అశోక్,కుమారస్వామి,మండల ఐలయ్య,నారగోని సాంబయ్య,యాదగిరి,యుగంధర్ సంపతి తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల కురుమలకు న్యాయం చేయాలి

**బిజెపి జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి**



**వర్ధన్నపేట, జూన్ 08 (ప్రజా జ్యోతి):** వర్ధన్నపేట. మండలంలోని వందలాదిమంది గొల్ల కురుమలు గత 2, సంవత్సరాల క్రితం గత ప్రభుత్వం గొల్ల కురుమలకు సబ్సిడీ కింద గొర్రెలు అందిస్తామని చెప్పిన హామీ కోసం చాలా మంది పేద గొల్ల కురుములు కష్టపడి సంపాదించుకున్న మరియు అప్పులు తెచ్చి డీడీలు తీసి ప్రభుత్వ ఖాతాలో జమచేసి రెండు సంవత్సరాలుగా వేచి చూస్తున్నా ఇప్పటికీ గొర్రెలు రాక అప్పుల పాలై వీధిన పడ్డ కుటుంబాలను ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయిన తర్వాత ఏర్పడ్డ కొత్త ప్రభుత్వం వారికి ఎటువంటి న్యాయం చేయకుండా పాత డీడీలను వాపస్ తీసుకోవాలని ఒత్తిడి తెస్తూ వారి డీడీలను తిరిగి ఇచ్చే ప్రయత్నం చేస్తుంది తప్ప రెండు సంవత్సరాలుగా వాళ్ళ డబ్బులను ప్రభుత్వ ఖాతాల్లో ఉంచుకొని వాటి ద్వారా లబ్ధి పొందిన ప్రభుత్వం వారికి ఎటువంటి లబ్ధి చేకూర్చకుండా వారి కుటుంబాలను వీధిన పడేలా చేసిన గత ప్రభుత్వం ఇప్పటి ప్రభుత్వం ఆ కుటుంబాలకు ఏ విధమైన సమాధానం చెబుతుందని మహేందర్ రెడ్డి ప్రశ్నించారు. కొన్ని పేద కుటుంబాలు రెండు రూపాయలు మూడు రూపాయల వడ్డీకి తీసుకువచ్చి మాకు ఏదైనా లబ్ధి చేకూరుతుందేమో దాని వల్ల మా కుటుంబం బతుకుతుంది ఆ గోర్లు సబ్సిడీ ద్వారా అందడంతో కుటుంబం బతుకుతుంది అని ఆలోచనతో అప్పు తెచ్చి డీడీలు తీసి అప్పులు తిరిగి చెల్లించలేక వడ్డీ కడుతూ వాటిని తీర్చలేక ఇబ్బందుల పాలవుతున్న కుటుంబాలను వారి కుటుంబాల్లో అంతర్గత కలహాలకు గురిచేసిన గత ప్రభుత్వం కొత్తగా ఎన్నికైన ప్రభుత్వం కూడా వారికి న్యాయం చేయకపోవడం చాలా విడ్డూరంగా ఉందని మహేందర్ రెడ్డి అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని డీడీలు తీసిన ప్రతి ఒక్కరికి గొర్రెలు పంపిణీ చేసి ప్రతి కుటుంబాన్ని ఆదుకునే విధంగా ప్రభుత్వం తోడ్పడాలని లేకుంటే వారి తరపున పోరాటం చేస్తామని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు మహేందర్ రెడ్డి అన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వర్ధన్నపేట, జూన్ 08 (ప్రజా జ్యోతి):** వర్ధన్నపేట నియోజకవర్గం, వర్ధన్నపేట మండలం లోని, కట్ర్యాల గ్రామానికి చెందిన కొండ్రతి అఖిల్ ఈత కొడుతూ శ్వాస (ఊపిరి) అడక మరణించడం జరిగింది. అఖిల్ భౌతికాయాన్ని ఎమ్మెల్యే కేర్ నాగరాజు సందర్శించి పూల దండ కాప్పి నివాళి అర్పించడం జరగింది. అఖిల్ తల్లి ,దండ్రి నీ ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి ఎదిగిన కొడుకు చినిపోయినందున భరోసా నివ్వడం జరిగింది. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజీ రెడ్డి, టి పి సి సి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మానీ శేఖర్ రావు, డిసిసి వైస్ ప్రసిడెంట్లు గుజ్జ రవీందర్ రెడ్డి, పొషాల వెంకన్న గౌడ్, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, బీసీ సెల్ వరంగల్ జిల్లా కార్యదర్శి గజ్జెల సధయ్య, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి అక్బర్, కట్రియల గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్, కట్ర్యాల దేవస్థాన చైర్మన్ కట్ల వెంకటయ్య,ఐ నవోల్ మండల అధ్యక్షుడు సమ్మెట మహేష్ గౌడ్,కాంటెస్టెడ్ జడ్పిటిసి పోలేపెల్లి బుచ్చి రెడ్డి,జిల్లా నాయకులు శ్రీ పాది సతీష్,బుర్ర సురేందర్ గౌడ్,తాటికాయల కుమారస్వామి, ఏలిక ట్టే చిన్న రాజు, మరుపట్ల సాయికుమార్, ఎండి అంకుస్, ఎండి ఇబ్రహీం, ఎండి వర్షిద్, జిల్లా నాయకులు నాంపల్లి రవీందర్, మండల మహిళా నాయకురాలు తీగల సునీత గౌడ్, బైరీ రాజులు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతి పత్రిక రంగానికి తీరని లోటు

**మరిపెడ, జూన్08,(ప్రజాజ్యోతి):** ఈనాడు గ్రూప్ సంస్థ చైర్మన్ రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరని లోటు అని ఆయన చేసిన సేవలు మర్చిపోలేని టి యు డబ్ల్యు జే (ఐజేయు) మహబూబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్తర్ పాషా అన్నారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలోని రామోజీరావు మృతి పట్ల ప్రగడ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు. రామోజీరావు పత్రిక రంగంలో నూతన వరవడిని సృష్టించారని, డిజిటల్ మీడియా వరకు అన్నిట్లో ఆయనదే మొదటి స్థానం మన్నారు. ఆయన పత్రిక రంగమే కాకుండా సినీ ఇండస్ట్రీ, మార్గదర్శి చిట్ ఫండ్ ప్రియా పచ్చళ్ళు, నిర్మాతగా , రామోజీ ఫిలిం సిటీ ఇండస్ట్రీ అధినేతగా అనేక మందికి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ వారందరికీ జీవన ఆధారంగా నిలిచిన ఆయన మృతి చెందడం బాధాకరమన్నారు.జీవించి ఉండగానే సొంతంగా స్మారకం నిర్మించుకున్న ఏకైక వ్యక్తి రామోజీరావు అన్నారు. మరణం ఒక వరం, నాకు చావు భయం లేదు చాటి చెప్పి చూపించారని, రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ..స్మారకన్ని నిర్మించుకోవడం మహా అద్భుతం అన్నారు. రాబోయే తరాలకు ఒక మార్గదర్శిగా రామోజీరావు నిలిచారని పేర్కొన్నారు.

## విత్తన దుకాణాల ఆకస్మిక తనిఖీ



**కేసముద్రం, జూన్ 08 (ప్రజా జ్యోతి ):** కేసముద్రం మండల కేంద్రంలో శనివారం మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ మేరకు ఆయన విత్తన దుకాణాలలో విత్తన రిజిస్టర్లు స్టాక్ బుక్కులు స్టాక్ బోర్డు కంపెనీ పిసీలు గోదాంలో నిల్వ ఉన్న స్టాకు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విత్తన డీలరు విధిగా ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్ స్టాక్ బోర్డుపై అప్డేట్ చేయాలని సూచించారు. అనుమతి లేని విత్తనాలు ఎవరైనా డీలర్లు అమ్మినట్లయితే విత్తన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి డీలరు విధిగా రైతుల వారి స్టాక్ రిజిస్టర్ మెయింటినెన్స్ చేయాలని విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు విత్తన డీలర్ విధిగా బిల్లులు ఇవ్వాలని పేర్కొన్నారు.

## కెసిఆర్నీ మర్యాద పూర్వకంగా కలిసిన ఉద్యమకారులు

**కేసముద్రం, జూన్ 08(ప్రజా జ్యోతి):** తెలంగాణ పోరాట యోధుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని శనివారం తెలంగాణ ఉద్యమ కారులు నల్లా కిరణ్, బండారు గోపి, వేల్పుల రేవంత్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కెసిఆర్ తో మాట్లాడుతూ మీ ఉద్యమ పోరాటం వల్లనే తెలంగాణ సాకారం అయ్యింది, గెలుపు వోటములతో సంబధం లేకుండా మీ వెనకే పోరాడుతమని తెలిపారు.ఈ సందర్భంగా కెసిఆర్ దీవెనలు ఆశీర్వాదాలు పొంది, తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## అపూర్వ విద్యార్థుల సమ్మేళనం

**మరిపెడ, జూన్08(ప్రజాజ్యోతి)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని శ్రీరాఘవ విజ్ఞానికేతన పాఠశాల లో 2000-2001 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు శనివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా అంతా కలిసి సంతోషంగా గడిపారు. 24 ఏళ్ల తర్వాత ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాలనడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నా రు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులనుపూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగాసన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వివిధ వృత్తులలో ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగాలలో, వ్యాపార రంగంలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో కలసి తిరిగి తమ అను బంధాలను స్మరించుకున్నారు. తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు కుటుంబ నేపథ్యాల విషయాల గురించి ఒకరికొకరు తమపిల్లలు చదువుల గురించి వివరాలు చెప్పుకుంటు ఎంతో ఆనందోత్సాహాలతో గడిపారు.విద్యార్థి దశలో ఉన్న వారు నేడు మంచి స్థానాల్లో ఉండటంతో గురువులు వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు అబ్బాయ్య, రాజేందర్, నరేందర్, వెంకోబా, సురేందర్, శ్రీను, అజ్గర్, కృష్ణ, ఉపాధ్యాయిని అరుణ ఈ కార్యక్రమ నిర్వహణ కమిటీ సభ్యులు రఫీ,కె వెంకన్న, ప్రభాకర్, లాల్ చంద్,అంజత్ ,భీమా పాల్గొన్నారు.

## అలుపెరుగని అక్షర యోధుడు రామోజీరావు..

**మొగుళ్లపల్లి, ఏప్రిల్ 08ప్రజాజ్యోతి :** సాధారణ వ్యక్తిగా జీవితాన్ని మొదలుపెట్టి అక్షర యోధుడిగా అలుపెరుగని యాత్ర చేసి చరిత్ర సృష్టించిన యోధుడు ఈనాడు గ్రూప్స్ చైర్మన్ రామోజీ రావు..అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పర్కాల సమ్మయ్య గౌడ్, వేముల మహేందర్ గౌడ్ కొనియాడారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. దివంగతులైన రామోజీరావుకు వారు ఘన నివాళులర్పించారు. అనంతరం ఈ సందర్భంగా రామోజీ రావు గురించి మాట్లాడారు. 70వ దశకంలో ఒక ఆదర్శంతో పత్రికను స్థాపించిన రామోజీరావు ఎన్ని విమర్శలు వచ్చినా..ఎదుర్కొంటూ తన లక్ష్యాన్ని వీడకుండా పత్రికను ఆదర్శవంతంగా ముందుకు నడిపారని కొనియాడారు. కొందరు రాజకీయ నాయకులకు నచ్చిన, నచ్చకపోయినా ఆయన తన పంథా వీడకుండా ముందుకు సాగరన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాటూరి రవీందర్ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు దుర్గం సురేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంగళపల్లి శ్రీనివాస్, ముగ్గుల్లపల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మల భద్రయ్య, మురహరి మనోజ్, యూనియన్ నాయకులు వేముల కిరణ్ గౌడ్, తంగళ్ళపల్లి హరీష్, రాము, చెక్క శ్రీధర్, బుర్ర రమేష్ తదితరులున్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

మోతె జూన్ 8( ప్రజా జ్యోతి ):
పరిసరాల పరిశుభ్రత పాటించాలనీ ఏఎన్ఎం పద్మ కుమారి అన్నారు శనివారం మోతె మండల కేంద్రం లోని ఎస్సీ కాలనీలో పలు విధులను పరిశీలించిన ఆమె మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు తమ ఇంటి చుట్టూ ఉన్న



పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలనీ వాడి పడేసిన కొబ్బరి బొండాలు ప్లాస్టిక్ వస్తువులు బాటిళ్లను లేకుండా తొలగించి ప్రతి వారం లో ఒక్క రోజు నీటి తొట్లు అర బెట్టాలని కోరారు. ఇంటి లో వాడిన నీటిని బజారులోకి రానియ వద్దని నీటి నిల్వలు లేకుండా చూడాలని తెలిపారు.మురుగు నీటి నిల్వల తో ఈగలు దోమలు చేరి రోగాల బారిన పడతారని ఎప్పటి కప్పుడు మురుగు నీటిని తొలగించాలని కోరారు ఈ కార్యక్రమం లో ఆశ కార్యకర్త డి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నాంపల్లి,జూన్,08(ప్రజాజ్యోతి):
మండలంలోని నేరళ్లపల్లి గ్రామానికి చెందిన కర్నాటి అంకుల్ మృతి చెందారు. శనివారం విషయం తెలుసుకున్న స్థానిక మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ గఫర్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి,



మనోధైర్యం కల్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు రూ.11వేలు ఆర్థిక సాయంతో పాటు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బచ్చుబోయిన రమేష్, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి మల్లమ్మ రామస్వామి, మాజీ ఉపసర్పంచి ఉడుత వెంకటమ్మ యాదయ్య, మాజీ డైరెక్టర్ బచ్చనబోయిన సత్తయ్య, బ్యాంక్ డైరెక్టర్ మేకల సైదమ్మ, షేక్ హసీన్ సైదు సీన్, గుండెబోయిన మల్లయ్య, రాములు, బచ్చనబోయిన కొండల్, శీను, రాజు, పొగాకు సత్యనారి, లక్ష్మణ్, ఎడ్ల అంజి, శ్రీశైలం, ఎరుకలి వెంకటేశం, చిన్న నరసింహ, పల్లె శ్రీరాములు ,క్షత్రియ, ఆక యాదయ్య, కొంగలి శివ, మేకలి రాజు, పెద్దిరాజు రాజు, నాగరాజు, ఉడుత యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల 42 శాతానికి పెంచాలి

చండూర్,జూన్ ,08(ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను 20 నుంచి 42 శాతానికి పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని బీసీ జిల్లా నాయకులు తాందారి యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు.శనివారం చండూరు



మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ కులగణన చేయడంతో పాటు బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలన్నారు. కామారెడ్డి బీసీ డెకరేషన్ సభలో ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థలలో రిజర్వేషన్లను అమలు పరచాలని విజ్ఞప్తి చేశారు. సమగ్ర కుటుంబ సర్వేలో బీసీలు 54 శాతంగా ఉన్నట్టు తేలిందని దాని ఆధారంగా నైనా బిసి రిజర్వేషన్లను పెంచుతూ ఒక ఆడినెన్సు జారీ చేయాలని తర్వాత చట్టం తేవచ్చు అని సూచించారు మళ్లీ సమయం లేదంటూ బుకాయిసు పాత రిజర్వేషన్లను 23% తోనే ఎన్నికలు జరిపి బీసీలను మోసం చేయొద్దని 42 శాతానికి కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎనుముల రేవంత్ రెడ్డి, బీసీలకు తగిన న్యాయం చేయాలని 42 శాతానికి ఎన్నికలు నిర్వహిస్తారని ఆశిస్తూ బీసీ సమాజం మొత్తం కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ చేనేత నాయకులు జూలూరి వెంకటేశం, తిరందాసు ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల 42 శాతానికి పెంచాలి

చండూర్,జూన్ ,08(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను 20 నుంచి 42 శాతానికి పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని బీసీ జిల్లా నాయకులు తాందారి యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు.శనివారం చండూరు మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ కులగణన చేయడంతో పాటు బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలన్నారు. కామారెడ్డి బీసీ డెకరేషన్ సభలో ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థలలో రిజర్వేషన్లను అమలు పరచాలని విజ్ఞప్తి చేశారు. సమగ్ర కుటుంబ సర్వేలో బీసీలు 54 శాతంగా ఉన్నట్టు తేలిందని దాని ఆధారంగా నైనా బిసి రిజర్వేషన్లను పెంచుతూ ఒక ఆడినెన్సు జారీ చేయాలని తర్వాత చట్టం తేవచ్చు అని సూచించారు మళ్లీ సమయం లేదంటూ బుకాయిసు పాత రిజర్వేషన్లను 23% తోనే ఎన్నికలు జరిపి బీసీలను మోసం చేయొద్దని 42 శాతానికి కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎనుముల రేవంత్ రెడ్డి, బీసీలకు తగిన న్యాయం చేయాలని 42 శాతానికి ఎన్నికలు నిర్వహిస్తారని ఆశిస్తూ బీసీ సమాజం మొత్తం కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ చేనేత నాయకులు జూలూరి వెంకటేశం, తిరందాసు ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు కోదాడలో అందుబాటులోకి తేవడం అభినందనీయం

### నాణ్యమైన వైద్య సేవలతో తేజ పిల్లల హాస్పిటల్ పేరు గడించాలి .

### డాక్టర్ జాస్తి సుబ్బారావు

కోదాడ టౌన్ జూన్ 8 ( ప్రజా జ్యోతి)
కోదాడ పట్టణంలో చిన్నపిల్లలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తేవడం అభినందనీయమని కోదాడ పట్టణ



ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో అపోలో మెడికల్ షాప్ వెనుక డాక్టర్ అశోక్ కంటి ఆసుపత్రి ఎదురు వీధిలో డాక్టర్ కక్కిరేణి ప్రసాద్ నూతనంగా ఏర్పాటు చేసిన తేజ పిల్లల హాస్పిటల్ ,స్వప్న స్కాన్ సెంటర్ లను ఆయన ప్రారంభించి మాట్లాడారు . వైద్యశాల ను పూర్తి వ్యాపార దృక్పథంతో కాకుండా కొంతమేరకు సేవా దృక్పథంతో సేవలందించాలన్నారు. నాణ్యమైన వైద్య సేవలతో తేజ పిల్లల హాస్పిటల్ పేరు గడించాలన్నారు . నాణ్యమైన వైద్య సేవలు అందించి వృత్తికి వన్నె తేవాలన్నారు. వైద్యశాల డాక్టర్ కక్కిరేణి ప్రసాద్ మాట్లాడుతూ వైద్యశాల ప్రారంభోత్సవం సందర్భంగా మొదటి రెండు వారాలు ప్రతి శుక్రవారం ఓపి ఉ



చితంగా చూస్తామన్నారు. పిల్లలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రేడియాలజిస్ట్ డాక్టర్ స్వప్న, డాక్టర్ రామారావు, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ శివ, రోజా, డాక్టర్ జనార్ధన్, డాక్టర్ కకిరేణి కిషోర్, డాక్టర్ కక్కిరేణి దివ్య, కక్కిరేణి సూర్యనారాయణ, హరిబాబు, లచ్చయ్య రావెళ్ల సీతారామయ్య,బొల్లు రాంబాబు, గడ్డం నరసయ్య పలువురు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఫలితాలు, సౌకర్యాల పై విస్తృతంగా ప్రచారం చేయాలి -ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, జూన్ 08,( ప్రజా జ్యోతి ): ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు సైతం సాధించిన ఫలితాలపై, సౌకర్యాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు.శనివారం



మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల,బాలికల ఉన్నత పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలబకల్వాడఉపాధ్యాయులచే రూపొందించబడిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎస్ఎస్సి ఫలితాలలో సాధించిన ప్రగతి, ప్రభుత్వం పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న మౌళిక,భౌతిక సదుపాయాలకు సంబంధించిన అంశాలపై ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులకు వివరించాలని కోరారు.ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రతి పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, ఎలక్ట్రిఫికేషన్ మైనర్ రిపేర్లు మూత్రశాలలు మరుగుదొడ్ల రిపేర్లు,నిర్మాణానికి నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టినిందని పాఠశాల ప్రారంభం నాటికి అందుబాటులో వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు 10/10 జిపిఏ తో ప్రతిభ చాటారని, భవిష్యత్తులో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు నమ్మకాన్ని కల్పించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి "మీ డబ్బు మీ దగ్గరే, మీ పిల్లల భవిష్యత్తు మా దగ్గర అంటూ ప్రభుత్వ పాఠశాలల్లోనే మీ పిల్లలను చేర్పించండి వాళ్ళ భవిష్యత్తును తీర్చిదిద్దండి"అనే నినాదంతో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి శ్రీకారం చుట్టారని స్వయం సహాయక సంఘాలు విద్యార్థుల తల్లుల కమిటీలు బాధ్యత తీసుకొని విద్యార్థులను నమోదు చేయించాలని కోరారు.పాఠశాలల పనితీరును పర్యవేక్షించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. బాలికల హైస్కూల్లో బురదతో ఇబ్బందులు ఉన్నాయాలని తెలపడంతో వెంటనే స్పందించి తన సొంత ఖర్చులతో గ్రౌండ్ నందు మట్టి పోయించి లెవెల్ చేయించారు. ఈ సందర్భంగా తన ఐదు సంవత్సరాల పదవి కాలంలో విద్యా,వైద్యానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఎటువంటి సమస్యలు నా దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించి సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలాజీ నాయక్, ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి, ధర్మానాయక్, కరుణాకర్ రెడ్డి, కస్తూరి ప్రభాకర్, కౌన్సిలర్ లావూరి రవి, పట్టణ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి,చలపతిరావు,ధీరావత్ రవితేజ,కుర్ర నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 22 ఏండ్ల తర్వాత అ'పూర్వ' కలయిక..!

తుంగతుర్తి జూన్ 8 (ప్రజా జ్యోతి)
వారంతా 2001-02 వ సంవత్సరంలో పదవ తరగతి చదివారు. ఎక్కడెక్కడో స్థిర పడ్డారు. కొందరు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తుంటే.. మరికొందరు సొంతంగా వ్యాపారాలు చేస్తున్నారు. ఇంకొందరు స్వశక్తితో కష్టపడుతూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. వీరంతా 22 ఏండ్ల తర్వాత శనివారం ఒక్కచోటుకు చేరారు. చిన్నపిల్లల్లా మారి సందడి చేశారు. ఆడిపాడి గంతులేశారు. చిన్ననాటి స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ అపురూప ఘట్టానికి తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ వేదికగా మారింది. వెంపటి హైస్కూల్లో 2001-02వ సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకకు ఆనాడు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులతో పాటు, ఆ పాఠశాలలో చదువుకున్న 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు 74 మంది విద్యార్థులకు గాను 50 మంది హాజరయ్యారు. ఆడి పాడి సందడి చేయడమే కాకుండా ఆనాటి తీపి గురుతులను నెమరు వేసుకున్నారు. ఆ బ్యాచ్ కు చెందిన సహచర విద్యార్థులు వివిధ కారణాలతో మృతి చెందితే వారికి ఘనంగా నివాళులు అర్పించారు. మౌనం పాటించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. భౌతికంగా చనిపోయిన మిత్రులు తమ మధ్య లేకున్నా వారి స్మృతులు తమతోనే ఉన్నాయన్నారు. గురువులందరినీ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. మెమంటోలను బహూకరించారు.
ఈ సందర్భంగా హాజరైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. 22 సంవత్సరాల క్రితం పాఠాలు చెప్పిన తమను గుర్తుంచుకుని ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన పూర్వ విద్యార్థులను కొనియాడారు. రిటైర్మెంట్ అయి వివిధ ప్రాంతాల్లో స్థిర పడ్డా తమను ఇక్కడికి తీసుకురావడం ఆనందాన్ని కలిగించిందని, విద్యార్థుల ప్రేమకు చాలా సంతోష పడుతున్నామని వెల్లడించారు. తాము పాఠాలు చెప్పిన విద్యార్థుల్లో చాలా మంది ప్రభుత్వ ఉద్యోగాలతో తో పాటు



వివిధ రంగాల్లో స్థిర పడటం గొప్ప విషయమన్నారు. పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ..22 ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థులంతా కలిసేందుకు కొంతకాలం పాటు కష్టపడ్డామని, వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ అందరినీ ఒక్కచోటుకు చేర్చడానికి తీవ్రంగా శ్రమించామన్నారు. కష్ట పడితే ఫలితం దక్కుతుందనడానికి ఈ కార్యక్రమమే నిదర్శనమని, సంఘటిత కృషితో 2001-02 బ్యాచ్ విద్యార్థుల్లో ఇంతమంది హాజరుకావడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో నాటి..నేటి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజమార్గం

కోదాడ టౌన్ జూన్ 8 ( ప్రజా జ్యోతి)
సుదీర్ఘ కాలంగా కోర్టులలో పెండింగ్ లో వున్న కేసులను పరిష్కరించుకునేందుకు కక్షిదారులకు రాజీ మార్గమే రాజ మార్గమని కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్యాం సుందర్ అన్నారు. శనివారం కోదాడ కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాజీ పడతగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడడం వల్ల వారి సమయం, ధనం ఆదా అవుతాయని అన్నారు. రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల గ్రామాలలో



శాంతిభద్రతలు మెరుగుపడతాయని అన్నారు. ఈ సందర్భంగా కోదాడ కోర్టులలో వున్న 3,847 కేసులను లోక్ అదాలత్ లో పరిష్కారం చేసారు. 16,87, 920 జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సీ హెచ్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ ఆర్ కే మూర్తి, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు తాటి మురళీ, నాళం రాజన్న, అర్వపల్లి పవన్, ఆవుల మల్లికార్జున రావు, సీనియర్ న్యాయవాదులు మేకల వెంకట్రావు, పాలేటి నాగేశ్వర రావు, ఈదుల కృష్ణయ్య, రంజాన్ పాషా, దావీదు,ఉయ్యాల నర్సయ్య, మందా వెంకటేశ్వర్లు, బెల్లంకొండ గోవర్ధన్ , నాగుల్ పాషా , కంచర్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

## జలాల్ పూర్ లో భక్తి శ్రద్ధలతో బోనాల మహోత్సవం

భూదాన్ పోచంపల్లి, జూన్ 08 (ప్రజాజ్యోతి)
మండలంలోని జలాల్ పూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సురమాంబ కంఠమహేశ్వర స్వామి శ్రీ వనం ఎల్లమ్మ తల్లి వనం





మైసమ్మ తల్లి బోనాల మహోత్సవ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి గుడి చైర్మన్ బైరు వెంకటేష్ గౌడ్ గౌడ సంఘం అధ్యక్షులు పాలకూర కుమార్ గౌడ్ మాజీ ఉప సర్పంచ్ బైరు బాలరాజ్ గౌడ్ లక్ష్మయ్య గౌడ్ రాజయ్య గౌడ్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్ నరసింహ గౌడ్ బైరు శ్రీనివాస్ గౌడ్ గడ్డం ప్రభాకర్ గౌడ్ పాలకూర నవీన్ గౌడ్ ఉపేందర్ గౌడ్ బైరు భరత్ గౌడ్ కొయ్యడ రవీందర్ గౌడ్ మహిళా భక్తులు పాల్గొన్నారు.

## అక్షర యోధుడు రామోజీరావుకు ఘనంగా నివాళులు

మిర్యాలగూడ, జూన్ 08,( ప్రజా జ్యోతి ):
ప్రముఖ పాత్రికేయుడు, ఈనాడు గ్రూపు సంస్థల యజమాని చెరుకూరి రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరని లోటు అని



మిర్యాలగూడ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బంటు వెంకటేశ్వర్లు, పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద ఏర్పాటు చేసిన సంతాప సభలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనాడు పేరుతో పత్రికను స్థాపించి, అనేక సంస్థలను ఏర్పాటు చేసి వేల మందికి ఉపాధి చూపిన మార్గదర్శి రామోజీరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాటి గోపాలకృష్ణ, దాసరాజు జయరాజు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ఇండ్ల గణేష్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, ఎంపీటీసీల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజం సాయి,పట్టణ సీనియర్ పాత్రికేయులు ఖాజా అమిదుద్దీన్, అస్లాం, రంగా శ్రీనివాస్, నాగయ్య, మట్టయ్య, నాగచారి,రాంప్రసాద్, వేణు, రమేష్, ఉమర్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలి

హాలియా,జూన్8(ప్రజా జ్యోతి) :
బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని అనుముల మండల విద్యాధికారి లావూరి బాలు నాయక్ అన్నారు.శనివారం అనుముల మండల పరిధిలోని హాలియా, అనుముల ప్రాథమిక



పాఠశాల ఉపాధ్యాయులతో కలసి బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు.బడి బాటలో తల్లిదండ్రులకు ఇంగ్లీష్ మీడియం పై అవగాహన కల్పిస్తూ ఇంటింటికి తిరిగి ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను వివరించారు. కార్యక్రమంలో భాగంగా బాలు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉచిత విద్య, మధ్యాహ్నం భోజనం,ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు, రెండు జతల యూనిఫామ్ ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రుడు నాయక్,రామ్మూర్తి, వెంకటేశ్వర రావు,మంచి కంటి మధు,కృష్ణమూర్తి,లోక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షర యోధుడు రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరని లోటు

కోదాడ టౌన్ జూన్ 8 ( ప్రజా జ్యోతి)
పద్మవిభూషన్ అవార్డు గ్రహీత,అక్షరయెధుడు చెరుకూరి రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరని లోటు అనీ తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రేటరీ ముత్తినేని సైదేశ్వర్ రావు అన్నారు. శనివారం కోదాడ పట్టణం లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రామోజీరావు సంతాప సభ నిర్వహించి మాట్లాడారు. రామోజీరావు సామాన్యకుటంబంలో జన్మించిన రామోజీరావు ఉ



మ్మడి ఆంధ్ర ప్రదేశ్ లోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా తనకంటూ ఒక ప్రత్యేక మైన గుర్తింపు తీసుకొచ్చారన్నారు. రాష్ట్రంలో అనేక వ్యాపార వాణిజ్య సంస్థ లు ఏర్పాటు చేసి వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగాలు అవకాశం కల్పించిన పారిశ్రామికవేత్త రామోజీరావు అని ఆయన కృషిని స్మరించారు.ఆయన మృతి రాష్ట్ర అభివృద్ధికి తీరని లోటు అన్నారు. రామోజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంతాప కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు మండల పట్టణ నాయకులు చాపలశ్రీనివాసరావు . ఉప్పుగండ్ల శ్రీనివాసరావు. సజ్జారామెహన్ రావు. ఉన్నం హన్మంతరావు. సోమపంగు సహదేవ్. చావాహరినాద్. ముత్తవరపుకోటేశ్వరావు. మాదాలరాంబాబు. పొందూరి వెంగళరావు. గద్దే వెంకటేశ్వరావు . బండారుపల్లి వెంకటేశ్వరావు. సిరిపురపు బోస్ .నర్రారమేష్. పొందూరి కార్తీక్.మన్నే శ్రీరామ్.తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు మరణం పత్రికా రంగానికి తీరని లోటు

### రామోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు

చిలుకూరు జూన్ 8 (ప్రజా జ్యోతి):
ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మరణం పత్రికా రంగానికి తీరనిలోటని మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మల్లం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ లో రామోజీరావు సంతాప సభ నిర్వహించారు. 50 సంవత్సరాల క్రితం పత్రికను స్థాపించి ఎంతోమందికి ఉపాధిని కల్పించడమే కాకుండా బడుగు బలహీన వర్గాల జీవన స్థితిగతులను పత్రిక ద్వారా ప్రభుత్వానికి తెలియజేశారని అన్నారు.




ఈ సందర్భంగా రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రెస్ క్లబ్ సభ్యులు దొడ్డ శ్రీధర్, గోవిందా చారి, బ్రహ్మం, సైదులు, శ్రీనివాసరావు, జనార్ధన్ నాయకులు తదితరులు పి ఏ సి ఎస్ చైర్మన్ జనార్ధన్, కొల్లు నాగేశ్వరరావు, అంబాల వెంకటి, అలస్కాని వెంకటయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం



రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 08 : మూడు నుంచి ఐదు సంవత్సరాలలోపు అంగన్వాడీలో ఉన్నటువంటి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరుగుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి అన్నారు. శనివారం రెంజల్ మండలంలోని అంబేద్కర్ నగర్లో అంగన్వాడిలోని చిన్నారులను ప్రైమరీ పాఠశాలలో చేర్పించినట్లు ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలో ఉన్నటువంటి విద్యార్థులతో పాటు బడి బయట ఉన్నటువంటి విద్యార్థులను గుర్తించి పాఠశాలలో చేర్పించాలని, జీరో జీరో నుండి మూడు సంవత్సరాలు ఉన్న విద్యార్థులను గుర్తించి బడిబాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీలో చేర్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు అంగన్వాడి కేంద్రంలో పోషకాహారం, ఉచిత విద్య ప్రభుత్వ సౌకర్యాలను అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సరస్వతి, అంగన్వాడి కార్యకర్త, ఆశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు మరణం పట్ల సంతాపం తెలిపిన తెలుగుదేశం పార్టీ నాయకులు



బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 08 :- ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మరణం పట్ల తెలుగుదేశం పార్టీ బోధన్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంతాపం వ్యక్తం చేశారు. శనివారం బోధన్ లో తెలుగుదేశం నాయకులు రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామోజీ అమర్ రహే అని నినాదాలు చేశారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలుగుజాతికి, పత్రిక రంగానికి, జర్నలిజానికి రామోజీరావు చేసిన సేవలను కొనియాడారు. నిబద్ధతతో కూడిన జర్నలిజాన్ని ఐదు దశాబ్దాలుగా కొనసాగించటం సామాన్య విషయం కాదని ఏ రాజకీయ పార్టీకి బహిరంగ మద్దతు తెలుపకుండా పక్షపాతం వహించకుండా అన్ని వర్గాల పార్టీలకు చెందిన వార్తలను ప్రజలకు యధావిధిగా అందజేసి తన నిబద్ధతను చాటుకున్నారని కొనియాడారు. పత్రికా రంగంతోపాటు వివిధ వ్యాపార సంస్థలను నెలకొల్పి ఎందరో వేలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన ఘనత రామోజీరావుదని అన్నారు. జర్నలిజంలో నూతన ఒరవడి సృష్టించి, సామాజిక అంశాలు తోపాటు ప్రజలను చైతన్యపరిచే విధంగా కథనాలను ప్రచురించి ప్రజలకు అందించి చైతన్యపరచిన ఘనత రామోజీ రావుకే దక్కిందన్నారు. సామాజిక ఉద్యమాలు తెలుగు నేలపై పురుడు పోసుకొని తమ ఆకాంక్షల మీద ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడానికి సహకరించాయని అన్నారు. పత్రికలు భవిష్యత్తులో కూడా ఇదే ప్రమాణాలు పాటించాలని అభిప్రాయపడ్డారు. రామోజీ ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకిచ్చే ఘనమైన నివాళి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి న్యాయవాది, సిహెచ్ వి హనుమంతరావు, ఉపాధ్యక్షులు పావులూరు వెంకటేశ్వరరావు, బోధన్ నియోజకవర్గ ఇన్చార్జ్ కోట గోపాల్ రెడ్డి, తెలుగు యువత నాయకులు రావెళ్ల శ్రీనివాస్, తెలుగు విద్యార్థి నాయకులు సచిన్ పటేల్, పార్టీ నాయకులు విఠల్ పటేల్, కృష్ణారెడ్డి, రవికుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బోధన్‌లో కత్తిపోట్ల కలకలం



బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 08 :- బోధన్ పట్టణంలో కత్తి పోట్ల సంఘటన కలకలం రేపింది. పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల కల్లు దుకాణంలో రాజుకున్న చిన్నపాటి గొడవ ఘర్షణకు దారితీసింది. రాకాసిపేట్ కు చెందిన గంగాధర్ కొత్త బస్టాండ్ వద్ద గల దుకాణంలో కల్లు తాగే సమయంలో పట్టణానికి చెందిన జీవన్ సింగ్ అనే వ్యక్తితో గొడవ జరిగింది. మాట మాట పెరిగి జీవన్ సింగ్ వద్ద ఉన్న కత్తితో గంగాధర్ మెడపై కత్తితో దాడి చేశాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో బాధితుడిని వెంటనే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పట్టణ సీఐ వీరయ్య నిందితుడు జీవన్ సింగ్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన పోలీసులు



రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 08 : మండలంలోని సాట పూర్ లో గల ఫర్టిలైజర్ దుకాలను బోధన్ రూరల్ సీఐ నరేష్ కుమార్ తనిఖీ చేపట్టారు. శనివారం మండల వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డితో కలిసి సాటాపూర్లో గల ఫెర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, నకిలీ మందులు విక్రయించినట్లయితే చట్టపరమైన చర్యలు, క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని సిఐ సూచించారు. రైతులకు ఎరువులకు మరియు మందులకు సంబంధించిన బిల్లులు ఇవ్వాలని, రైతులను మోసాలకు గురిచేసినట్లయితే వారి యొక్క షాప్ లైసెన్స్ రద్దుచేసి క్రిమినల్ కేసు చేయడం జరుగుతుందన్నారు. గుర్తింపు పొందిన ఎరువులను మరియు మందులను విక్రయించాలన్నారు. ఆయన వెంట రెంజల్ ఎస్సై ఈ సాయన్న, యజమాన్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అంగన్వాడి కేంద్రం సమస్య పరిష్కారం



సిరికొండ, జూన్ 8 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్ మండలంలోని తాళ్ల రామడుగు గ్రామంలో దళితులు తమ దళితవాడలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని వడ్డెర కాలనికి మార్చి బాలింతలు గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు ఇబ్బంది అవుతుందని సిడిపిఓ స్వర్ణలతకి ఫిర్యాదు చేయగా శనివారం భీంగల్ ప్రాజెక్టు సిడిపిఓ స్వర్ణలత ఆధ్వర్యంలో విచారణ నిమిత్తం గ్రామానికి వచ్చి విచారణ చేపట్టారు అనంతరం గర్భిణీ స్త్రీలు బాలింతలకు చిన్న పిల్లలకు అందించే పౌష్టికాహారం ప్రతి నెలలో రెండుసార్లు రామడుగు గ్రామంలోని పాఠశాలలు అందజేస్తామని వారు హామీ ఇచ్చారు అనంతరం అంగన్వాడి కార్యకర్తలకు వారం లోపల పూర్తి ఎంక్వయిరీ చేసి నివేదిక సమర్పించాలని వారు ఆదేశించారు దీనితో గ్రామంలో ఉన్న దళితులు శాంతించారు కార్యక్రమంలో నక్క రాజేందర్, పులింటి రంజిత్, దర్శనం రంజిత్ అంగన్వాడి సూపర్వైజర్ ప్రియదర్శిని, అంగన్వాడి కార్యకర్తలు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఎనిమిది మంది విద్యార్థుల చేరిక



రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 08 : రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద వ్యక్తులకు మంచి విద్యను అందించాలని ఉద్దేశంతో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పాఠశాలలో విద్యార్థులను చేర్చుకోవడం జరిగినట్లు పిఆర్టియు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, కార్యదర్శి సాయ రెడ్డిలు తెలిపారు. శనివారం రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామంలో ప్రైమరీ మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో విద్యార్థులను చేర్పించేందుకై బడిబాట కార్యక్రమంలో భాగంగా మూడవరోజు కూడా నిర్వహించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని 8 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్చుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పాఠశాలలో అన్ని మౌలిక వసతులతో పాటు భోజన వ్యవస్థను ఏర్పాటు చేసి మంచి విద్యను అందిస్తూ, బంగారు భవిష్యత్తులను తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ దేవమ్మ, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు సాయన్న, శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేప మందు కోసం వెళ్లి అనంత లోకాలకు



సిరికొండ, జూన్ 8 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్ ఉబ్బసం అస్తమ తదితర రోగాలకు సంబంధించి మృగశిర కార్తె రోజు హైదరాబాదులో చేప మందు పంపిణీ చేస్తారు శనివారం మండలంలోని తాళ్ల రామడుగు గ్రామానికి చెందిన కస్ప రాజన్న చేపమందు పంపిణీ చేస్తున్నారని తెలుసుకొని హైదరాబాద్ వెళ్లి చేప మందు తీసుకోవడానికి క్యూలో నిలబడ్డాడు అనివార్య కారణాల వల్ల కుప్పకూలి అక్కడికక్కడే చనిపోయాడు ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామ ప్రజలు శోక సంద్రంలో మునిగిపోయారు చనిపోయిన వ్యక్తి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వారు కోరారు.

### జిల్లా ఎస్పీని కలిసిన
## మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ



కామారెడ్డి ప్రజాజ్యోతి క్రైమ్ జూన్ 8. కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మా ని శనివారం కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి, మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఇందుప్రియ మాట్లాడుతూ కామారెడ్డి లోని శాంతి భద్రత గురించి మరియు ట్రాఫిక్ సమస్యల గురించి చర్చించడం జరిగింది దీనికిగాను జిల్లా ఎస్పీ సింధు శర్మ సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలోని కామారెడ్డి పట్టణ కౌన్సిలర్, పాత శివ కృష్ణమూర్తి, చాట్ల వంశీకృష్ణ పాల్గొన్నారు.

## ఆర్మీ జాబ్ సాధించిన యువకునికి ఘన స్వాగతం



08 జూన్ బిచ్కుంద ప్రజా జ్యోతి కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రనికి చెందిన లంకల లక్ష్మన్ కుమారుడు సాయి కుమార్ ఇండియన్ ఆర్మీ లో అర్హత సాధించి హైదరాబాద్ లో తన ట్రేనింగ్ పూర్తి చేసుకొని తొలి సారి స్వగ్రామమైన బిచ్కుంద కు రావడం తో కుల సభ్యులు మరియు కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బిచ్కుంద ముదిరాజ్ అధ్యక్షులు సాయిరాం, కప్ప గణేష్, బసన్ బోయ్ హన్మాండ్లు, భాశెట్టి, సాయిలు తౌటి, సచిన్, బంటు శ్రీనివాస్, సిద్రం, పిట్ల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాలలందరినీ బడిలో చేర్పించాలి



ఎల్లారెడ్డి , జూన్ 8, (ప్రజా జ్యోతి) బాలబాలికలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి సకల సౌకర్యాలతో నాణ్యమైన విద్యను అందజేయడం జరుగుతోందని అడివిలింగాల గ్రామ ఉన్నత పాఠశాల ఇంచార్జి హెచ్ ఎం ఎం. విజయ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని అడివి లింగాల గ్రామంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడి బాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి హెచ్ ఎం విజయ్ కుమార్, ఉపాధ్యాయులు కిషన్ లు విద్యార్థుల తల్లితండ్రులకు, ప్రభుత్వ బడుల్లో కల్పిస్తున్న సదుపాయలు, వసతులను వివరించి పిల్లలను ప్రభుత్వ బడికి పంపాలని కోరారు. బడీడు పిల్లల వివరాలు నమోదు చేసుకున్నారు. గ్రామానికి చెందిన బడి ఈడు విద్యార్థి అదిత్యను తండ్రి మల్లేష్ తో మాట్లాడి బడిలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెచ్ ఎం విజయ్ కుమర్, ఉపాధ్యాయులు కిషన్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా మండలంలో మృగశిర కార్తె



రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 08 : రెంజల్ మండలంలోని ఆయా గ్రామాలలో శనివారం మృగశిర కార్తెను ఘనంగా నిర్వహించారు. తొలకరి చిరుజల్లులతో, పుడమి తల్లి పులకరించి, వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని, రైతుల ఇంట్లో సిరులు పండాలని మృగశిర కార్తె పండుగను ఘనంగా నిర్వహిస్తారు. వేసవికాలం తాపం నుండి చిరుజల్లులతో విముక్తి చేస్తుంది. మృగశిర కార్తె నుండి రైతులు వ్యవసాయ పనులను ప్రారంభిస్తారు. మృగశిరే కార్తె రోజున చేపలను ప్రత్యేకంగా వంటలు చేసుకుని తింటారు. సంప్రదాయ ఆచరణ మేరకు మామిడి పండ్లతో, అట్లు పోసుకొని మృగశిర కార్తె పండుగ జరుపుకుంటారు.

# మృగశిరకార్తె.. చేపలకు భలే గిరాకీ..!





ఎల్లారెడ్డి జూలై 8 (ప్రజా జ్యోతి) మృగశిర కార్తె ప్రవేశం సందర్భంగా ప్రతి ఇంట్లో చేపలు తినడం ఆనవాయితీగా వస్తోంది. శనివారం మృగశిర కార్తె సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణంలోని చేపల మార్కెట్లో సందడి నెలకొంది. రోహిణి కార్తె వెళ్లిపోయి మృగశిర కార్తె రావడంతో శరీరంలో కలిగే చిరు మార్పులను తట్టుకోవడానికి మృగశిర కార్తి తొలి రోజున చేపల ఆహారం పూజించడం మంచిదన్న విశ్వాసం ఉండటంతో ప్రజలు చేపలు కొనుగోలు పట్ల ఆసక్తి చూపారు. దీంతో వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా చేపలను విక్రయించారు. సమీపంలోని నిజాంసాగర్ ప్రాజెక్ట్ అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లోని చెరువుల వద్ద తెల్లవారుజమున నుంచే చేపలను కొనేందుకు జనాలు ఏకపడ్డారు. తమకు నచ్చిన చేపల రకానికి కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపడంతో వినియోగదారులతో కిటకిటలాడాయి. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో శనివారం మత్స్యకారులు చెరువుకుంటలో పుష్కలంగా నీళ్లు ఉండటంతో పెద్ద ఎత్తున చేపలు పట్టి గ్రామాలలో విక్రయించారు. చేపలు కిలోకు రూ.150, కుర్ర మట్టలు కిలో రూ.500 పైగా ధర పలికి వివిధ చేప విక్రయాల్లో గ్రామాల్లో మార్కెట్లో ప్రజలతో సందడి నెలకొంది.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సంవత్సరం పాటు మన్నికగా ఉండేలా యూనిఫామ్స్ ఉండాలి

– జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్





కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 8. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సంవత్సరం పాటు మన్నికగా ఉండేలా యూనిఫామ్స్ కుట్టాలనిజిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్మహిళా సంఘ సభ్యులకు సూచించారు. శనివారం కామారెడ్డి మండలం గర్గుల్ లో, బిబిపేటలో కుట్టు శిక్షణ కేంద్రాలను సందర్శించి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కుట్టుతున్న యూనిఫార్మ్ ప్రక్రియను పరిశీలించి మంచి నాణ్యతతో మన్నికగా కుడుతుండడం పట్ల మహిళా సంఘ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా యూనిఫామ్స్ కుడుతున్న మహిళలతో మాట్లాడారు. మీకు ఎన్ని యూనిఫామ్స్ ఇచ్చారు, రోజుకు ఎన్ని కుడుతున్నారు, ఇప్పటివరకు ఎన్ని కుట్టారు, ఎప్పటి వరకు పూర్తవుతాయి అని అడిగి తెలుసుకున్నారు. యూనిఫామ్స్ దుస్తులను మీ పిల్లలవి అనుకొని బాగా కుట్టాలని సూచించారు. ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి కోసం పాఠ శాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అందించిందని తెలిపారు. దుస్తులు మన్నికగా కుట్టండని వచ్చే విద్యా సంవత్సరం కూడా మీకే దుస్తులు కుట్టే బాధ్యతను అప్పగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో 128 కేంద్రాల ద్వారా 1979 మహిళా సంఘం సభ్యుల చే 77,889 దుస్తులను కుట్టిస్తున్నామని ఈనెల 11 లోగా అన్ని దుస్తులు సిద్ధం చేసి ఎంఈఓ లకు అందజేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ అడిషనల్ పిడి మురళీకృష్ణ,, ఏపీఎంలు సుధాకర్ ,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# గుట్కా తయారీ అమ్మకాలపై నిషేదం

* అమ్మితే కఠిన చర్యలు ఏఎస్ఐ గంగయ్య



**ఝరాసంగం, జూన్ 08( ప్రజా జ్యోతి న్యూస్ )** మండల కేంద్రంలోని దుకాణాలను వారి సిబ్బందితో కలిసి ఏఎస్ఐ గంగయ్య తనిఖీలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గుట్కా పాన్ మసాలా నిషేధ తనిఖీ నిర్వహించిన ఝరాసంగం పోలీసు ఏఎస్ఐ గంగయ్య ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి కీలక నిర్ణయం తీసుకోనందున్న ఇక నుంచి గుట్కా తయారీ అమ్మకాలపై నిషేదం విధించింది. మండల పరిసరి ప్రాంతాలలో పాన్ షాప్, హోటల్, కిరాణా షాపులో తదితరుల ప్రాంతాలలో తనిఖీలు నిర్వహిచిన్న పోలీసు సిబ్బంది అధికారులు మండలంలో ఎవరైనా నిషేధిత గుట్కాలు విక్రయిస్తే చట్ట పరమైన చర్యలకు తీసుకుంటామని ఏఎస్ఐ గంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సతీష్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 68 కేసులు పరిష్కారం

* మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కె.సూరికృష్ణ



**జహీరాబాద్, జూన్ 08( ప్రజా జ్యోతి న్యూస్ )** మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో శనివారం స్థానిక కోర్ట్ కాంప్లెక్స్ లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో సీనియర్ కోర్టు విభాగంలో 29 బ్యాంకు పిఎల్సీ మరియు 10 సైబర్ క్రైమ్ కేసులు పరిష్కారం కాగా బ్యాంకు పిఎల్సి మరియు సైబర్ క్రైమ్ కేసుల నుండి 37,84,134/- రూపాయలు వసూలు అయ్యాయని అలాగే జూనియర్ కోర్టు విభాగంలో సివిల్ 1 కేసు, క్రిమినల్ కాంపౌండ్ 8 కేసులు, 1 సెకండ్ క్లాస్ కేసు, 5 అడ్మిషన్ కేసులు,14 ఎక్సయిజ్ కేసులు పరిష్కారం కాగా 1,14,000/- వసూలు అయ్యాయని సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కె.సూరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

# కుటుంబ సమస్యలతో మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** పెద్ద శంకరంపేట కేంద్రంలోని ప్రియాంక కాలనీకి చెందిన నాందేడ్ యాదగిరి 31 కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై శనివారం తన ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందాడు.. పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్ అందించిన వివరాల ప్రకారం నాందేడ్ యాదగిరి వయసు 31 (డ్రైవర్) కు నాందేడ్ ఉషతో వివా హం జరిగింది .. ఇద్దరు కూతుర్లు ఒక కొడుకు సంతానం కలరు గత కొన్ని రోజుల నుంచి తన భర్త తాగి వచ్చి కుటుంబం విషయాల్లో గొడవ పడుతూ ఉండడం వల్ల భార్య ఉష ఆరు నెలల నుంచి తన పిల్లల ను సహ ఇంటి నుంచి వెళ్లిపోయి తన అమ్మ గారి ఇంటి వద్ద ఉన్నది మళ్లీ రెండు రోజుల క్రితం కుటుంబ సభ్యుల సముదాయించడం వల్ల భర్త వద్ద శంకరంపేటకు వచ్చినది నిన్న మధ్య రాత్రి ఒకటి గంటలకు తన భర్త తాగి ఇంట్లో గొడవ పెట్టుకుంటుండగా కుటుంబ సభ్యు లందరూ వచ్చి సముదాయించగా ఈరోజు ఉదయం 4 గంటల సమ యంలో పడుకుంటానని చెప్పి ఇంట్లో అక్కడే వెళ్లి తలుపు వేసుకు న్నాడు ఉదయం బయటికి రాకపోయేసరికి ఏడు గంటల సమయం లో తలుపులు తీయగా అప్పటికే తన భర్త ఇంట్లో చీరతో దులానికి ఉరివేసుకొని చనిపోయాడని భార్య ఉష తెలిపింది.. తన భర్త తాగుడుకు బానిసై కుటుంబ సమస్యలతో మనస్తాపం తో ఉరివేసుకొని చనిపోయాడని పోలీసులకు దరఖాస్తు ఇవ్వగా ఎస్సై శంకర్ పోస్టుమార్టం నిమిత్తం డెడ్ బాడీని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు....

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాజ్యోతి, సిద్దిపేట, కొండపాక :** కొండపాక మండల కేంద్రానికి చెందిన కుమ్మరి నర్సింలు అనే వ్యక్తి ఇటీవల మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కొమ్ము విజయకుమార్ తన సోదరుడు మల్లేశం సహకారంతో పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం నర్సింలు కుటుంబానికి అందజేయడం జరిగింది. అనంతరం ఫోన్ ద్వారా మృతుడు నర్సింలు కుటుంబ సభ్యులతో మల్లేశం మాట్లాడుతూ ఇలాంటి సమయంలోనే ధైర్యంగా ఉండాలని వారికి మనోధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు వడ్ల కొండ రవీందర్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ జంజిరపు నర్సింలు , ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి కొమ్ము భాను చందు , వెంకటరమణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షను విజయవంతంగా పూర్తి చేయాలి

**గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి**
**చరవాణీలు, ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష హాల్లోకి అనుమతి లేదు**
**అభ్యర్థులు పరీక్ష కేంద్రాన్ని ముందే చూసుకోవాలి**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు**



**మెదక్,08 జూన్ 2024:** అభ్యర్థులు ఉదయం 10 గంటలకల్లా పరీక్ష కేంద్రంలోకి చేరుకోవాలనిసమయపాలనలో ఎలాంటి మినహాయింపు లేదు, లేటుగా వచ్చిన అభ్యర్థులను పరీక్ష హాల్లోకి అనుమతి నిరాకరణ జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ నెల 9 న ఆదివారం జరిగే గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలు సజావుగా, నిష్పక్షపాతంగా జరిగే లా అంకితభావంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.శనివారం మెదక్ జిల్లా మంబోజిపల్లి గ్రామంలో గీతా హై స్కూల్ నందు, మెదక్ పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన టీజీ పీఏస్సీ గ్రూప్ -01 ప్రిలిమ్స్ టెస్ట్ పరీక్ష కేంద్రాలను సందర్శించారు. పరీక్ష పగడ్బందీగా నిర్వహణపై ఇన్విజిలేటర్స్ కు అవగాహన సదస్సు కార్యక్రమంలో పరీక్షల సమర్థ నిర్వహణకు కలెక్టర్ తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ -01 పరీక్షలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండ కేటాయించిన విధులను నిబద్ధత తో నిర్వర్తించాలని అన్నారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు కొనసాగే గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు జిల్లా నుండి గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షకు హాజరవుతున్న 3,912 మంది అభ్యర్థుల కొరకు10 కేంద్రాలలో కనీస సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. డిపార్ట్మెంటల్ అధికారులు, పర్యవేక్షకులు, రూట్ ఆఫసిర్లను నియమించినట్లు తెలిపారు. కేవలం చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఎవరూ పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్ తీసుకెళ్లవద్దని స్పష్టం చేశారు. ప్రతి కేంద్రంలో మహిళలు, పురుషులకు వేరువేరుగా తనిఖీ గదులు ఏర్పాటు చేయాలనిసూచించారు.తొమ్మిదవ తారీకు ఉదయం 10 గంటలకల్లా అభ్యర్థులు పరీక్ష హాల్లోకి చేరుకోవాలని సమయపాలనలో ఎలాంటి మినహాయింపు లేదని చెప్పారు బయోమెట్రిక్ హాజరు నమోదు (ఆఫ్ లైన్ ) ద్వారా /ఉదయం 9: 30 గంటలకు మొదలు కాబోతుందని వివరించారు.

సీసీ కెమెరాల పర్యవేక్షణలో టీజీపీఎస్సీ గ్రూప్ -1 పరీక్ష పేపర్లు ఓపెన్ చేయాలని చెప్పారు, మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్ ఐటమ్స్ ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని సూచించారు.

పరీక్ష పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధిస్తున్నామని, పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపర్డెంట్ అబ్జర్వర్, ఇన్విజిలేటర్, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు,ఆశా ఏఎన్ఎం, సెల్ఫోన్ స్టోరేజ్ స్టాఫ్ తప్ప మరి ఇతర వ్యక్తులు పరీక్ష పరిసర ప్రాంతాల్లో ఉండకూడదని తెలియజేశారు.

### అభ్యర్థులకు సూచనలు

పరీక్షా సమయానికి గంటన్నర ముందు నుంచే అభ్యర్థుల్ని హాల్లోకి అనుమతిస్తారు. పరీక్షకు అరగంట ముందే గేట్లు మూసివేస్తారు. అభ్యర్థులు కేవలం చెప్పులు ధరించాలి. బూట్లు వేసుకుని రాకూడదన్నారు

### బయోమెట్రిక్ తప్పనిసరి

పరీక్ష కేంద్రంలో ప్రవేశించిన అభ్యర్థి నుంచి బయోమెట్రిక్ వేలిముద్రలు సేకరిస్తారు. ఒకవేళ బయోమెట్రిక్ ఇవ్వకుంటే సదరు అభ్యర్థి జవాబు పత్రం మూల్యాంకనం చేయబోమని కమిషన్ స్పష్టం చేసిందని వివరించారు.

బయోమెట్రిక్ పూర్తయ్యేవరకు అభ్యర్థులెవరూ పరీక్ష కేంద్రం నుంచి బయటకు వెళ్లడానికి వీల్లేదని అభ్యర్థుల సౌకర్యార్థం అరగంట కోసారి బెల్ మోగించి పరీక్ష సమయాన్ని తెలియజేస్తారు. అవసరమైతే ఇన్విజిలేటర్లను అడిగి సమయం తెలుసుకోవచ్చు. అని అన్నారు.

ప్రింటెడ్ హాల్ టిక్కెట్లో అభ్యర్థి ఫోటోగ్రాఫ్, సంతకం స్పష్టంగా ఉన్నప్పుడే అది చెల్లుబాటు అవుతుందని. కాబట్టి లేజర్ ప్రింటర్తో లేదా కలర్ ప్రింటర్తో ఏ4 సైజు కాగితంపై ముద్రించిన హాల్ టిక్కెట్ని తీసు కోవాలని,. పరీక్షా కేంద్రానికి వచ్చే ముందు ప్రింటెడ్ హాల్ టికెట్లోని నిర్దేశిత స్థలంలో అభ్యర్థి పాస్పోర్ట్ సైజ్ ఫోటోను అతికించవలసి ఉంటుందన్నారు. లేనిపక్షంలో అనుమతించరు. అని చెప్పారు.

ఒకవేళ డౌన్లోడ్ చేసిన హాల్ టిక్కెట్లో అస్పష్టమైన ఫోటో ఉన్నట్లయితే, అభ్యర్థి మూడు (3) పాస్పోర్ట్ సైజు ఫోటోలను విధిగా అండర్ టేకింగ్తో పాటు చివరిగా చదువుకున్న విద్యా సంస్థ గెజిటెడ్ అధికారి/ప్రిన్సిపాల్ చేత ధ్రువీకరణతో తీసుకురావాలి (ఫార్మాట్ వెబ్సైట్ https://www.tspsc.gov.in) లో అందుబాటులో ఉంది). లేకుంటే పరీక్షా కేంద్రంలోకి అనుమతించారని చెప్పారు.

అభ్యర్థులు పరీక్ష ముగిసేవరకు పరీక్ష కేంద్రాన్ని విడిచి వెళ్లకూడదు పరీక్ష ముగిసిన తరువాత ఓఎంఆర్ పత్రాన్ని ఇన్విజిలేటర్కు అప్పగించాలని. హాల్ టికెట్ పై ముద్రించిన సూచనల కాపీని కూడా కమిషన్ ఇప్పటికే వెబ్సైట్లో అందుబాటులో ఉంచిందని సూచనలు జాగ్రత్తగా చదివి పరీక్ష సమయంలో వాటిని పాటించాలి. అభ్యర్థులు పొరపాట్లు చేసినా, ఓఎంఆర్, హాల్ టికెట్లలోని నిబంధనలు పాటించకున్నా.. కమిషన్ ఎలాంటి బాధ్యత వహించదని చెప్పారు.

ఈ సమావేశంలో టీజిపిఎస్సి అబ్జర్వర్ రోహిత్ కుమార్, రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ కే హుస్సేన్, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ సంబంధిత ఇన్విజిలేటర్సు పాల్గొన్నారు.

# జహీరాబాద్‌లో అతి భారీ వర్షం



**జహీరాబాద్, జూన్ 08 ( ప్రజా జ్యోతి న్యూస్)** సంగారెడ్డి జిల్లా శాసనసభ నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణ పురపాలక సంఘ విలీన మైన 65 నెంబర్ జాతీయ రహదారిపై పక్కనే ఉన్న భారత్ నగర్ ( తమ్ముడ్ పల్లి )లో శనివారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. జహీరాబాద్ పట్టణ ప్రజలు వర్షంతో ఎదురుచూపుతో వేసవికాలం సందర్భంగా ఇక్కడున్న ప్రజలకు ఎండలకు రాత్రి పగలు నిద్ర లేక ఇబ్బందులు గురి అయ్యారు. శనివారం కురిసిన వర్షం వల్ల పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు వాతావరణం చల్లగా పడినందున ఈ వర్షంతో ఊపిరి పీల్చు కున్నారు. జహీరాబాద్ పట్టణ ప్రజలు వరుణ దేవుడు కరుణించాడని సంతోషం వ్యక్తం చేశారు. విస్తారంగా కురుస్తున్న వర్షనికి పలు ఇబ్బందులకు కూడా గురి కావాల్సి వస్తుంది. ఎందుకంటే రాకపోకలకు తీవ్రంగా ఇబ్బంది రోడ్డు పైన అక్కడక్కడ గుంతలు పడి వర్షం కురుస్తున్న సమయంలో ప్రయాణికులకు ముఖ్యంగా బైకు మీద వెళ్లే వాళ్లు జారి పడుతున్నారు. గుంతలు మరమ్మతి ప్రభుత్వం తక్షణమే రోడ్డు మరమ్మత్తులు ప్రధాన రహదారులపై చేపట్టాలని ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా గుంతలు లేకుండా పూర్తి చేయాల్సిందిగా పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# అశ్రు నయనాలతో మల్లేష్ అంత్యక్రియలు



**కొల్చారం ప్రజాజ్యోతి :** ఎంతో ఆప్యాయతతో అందరిని పలుకరించే సూర్య దినపత్రిక విలేఖరి మంగలి మల్లేష్ అంత్యక్రియలు శనివారం అశ్రునయనాలతో ముగిశాయి. మండల కేంద్రం కొల్చారంకి చెందిన మల్లేష్ స్వంత పనులను ముగించుకొని బైక్ పై కొడిపల్లి నుండి కొల్చారం తిరుగు ప్రయాణం లో కొడిపల్లి శివారు బట్టమ్మ ఆలయం దాటగానే ప్రమాద వషాత్తు జాతీయ రహదారి సైడ్ రెలింగ్ కు బైక్ డి కొట్టింది. దింతో తలకు తీవ్ర గాయలైన మల్లేష్ ను మెదక్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించిన ఫలితం దక్కలేదు. తీవ్ర రక్త స్రావం కావడంతో మరణించినట్లు వైద్యులు తెలుపడంతో బంధువులు, స్నేహితులు బోరున విలపించారు. పోస్ట్ మార్టం అనంతరం మృతదేహన్ని స్వగృహానికి తీసుకోచ్చారు.అకాల మరణం వార్త విన్న బంధువులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలి వచ్చి కన్నీటి పర్యంతమయ్యారు. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోవడం తో మృతుని భార్య స్వప్న రోదనలు మిన్నంటాయి.వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేసుకుంటున్నట్లు ప్రజా ప్రతినిధులు, ఆకాంక్షించారు. మల్లేష్ మరణం కుటుంబానికి తీరని లోటని పలువురు సంతాపం వ్యక్తం చేశారు.స్నేహితులు బంధువుల అశ్రునయనాలతో అంత్యక్రియలు ముగిసాయి. అంత్యక్రియలలో జడ్పీటీసీ మేఘమాల సంతోష్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చింతల యాదగిరి, జర్నలిస్ట్ లు నాగభూషణం, రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, అనిల్, లక్ష్మి నారాయణ గౌడ్, నవీన్, భూపాల్, రాజు, వంశీ, మాజీ సర్పంచ్ కిష్టయ్య, బిజెపి నాయకులు సంతోష్, భూమేష్ తదితరులు ఉన్నారు.

# రానున్న రోజుల్లో దేశంలో బిజెపి పార్టీ కూలిపోతుంది

* రామోజీరావు మృతి పట్ల సిపిఐ పార్టీ సంతాపం
* సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**జహీరాబాద్, జూన్ 08( ప్రజా జ్యోతి న్యూస్)** పట్టణంలోని భరత్ నగర్ లో సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... రామోజీరావు మృతి మీడియా రంగానికి తీరని లోటు అని ఆయన సేవలు మరువ లేనివి అని కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సానుభూతిపరులు ఆయన సేవలు పార్టీకి అనేక రూపాలుగా అందించడం జరిగింది. మీడియా లోకానికి కాకుండా పత్రిక రంగాన్ని దేశవ్యాప్తంగా విస్తరించిన గొప్ప ఘనుడు అని కొనియాడి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ప్రస్తుతం దేశ రాజకీయ పరిస్థితులు చూసుకున్నట్లయితే ప్రజలు కులమత బేధాలు లేకుండా పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని ప్రజా స్వేచ్ఛను గెలిపించారన్నట్టుగా ఫలితాలు వెలివేచాయన్నారు. బిజెపి ప్రభుత్వం సంపూర్ణ మెజార్టీ రాకపోవడంతో రానున్న కాలంలో ప్రభుత్వం కూలిపోతుందని అన్నారు. తెలుగు రాష్ట్రాలకు అన్యాయం చేసిన బిజెపి పార్టీకి చంద్రబాబు నాయుడు మద్దతు ఇవ్వడం సరికాదన్నారు .ఇక మీదటైనా తమ వైఖరిని మార్చుకుంటూ మత విద్వేషాలు రెచ్చగొట్టి ఓట్లు దండుకుని రాజ్యమేలుతున్న పార్టీలకే కాకుండా ప్రజాస్వామ్యం కాపాడే దిశగా ఆలోచన చేసుకుంటే బాగుండేది అన్నారు. జహీరాబాద్ లో ఎంతో కొంత పరిశ్రమలు ఉండడం వలన అనేక ప్రాంతాల నుండి వలస జీవులుగా వచ్చి ఏళ్ల తరబడి నుండి నివాసం చేసే వారు అనేకమంది ఉన్నారని స్థానికులకు కూడా ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలను గుర్తించి వారందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే దిశగా స్థానిక నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం చేయాలన్నారు. అనంతరం సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి జలలొద్దీన్ మాట్లాడుతూ.. త్వరలో ప్రజలందరికీ కూడాగట్టి సమస్యల పరిష్కారానికై పోరాటాలు నిర్వహిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్ పార్టీ నాయకులు నర్సింలు, అజారుద్దీన్, చిరంజీవి, అశోక్, దత్తు రెడ్డి, ప్రవీణ్ సిపిఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బయాలజీ టీచర్ పోస్ట్ భర్తీకి వినతి

**ప్రజా జ్యోతి, సిద్దిపేట,కొండపాక ( కుకునూరు పల్లి) :**

లకుడారం హైస్కూల్లో బయలాజికల్ సైన్స్ టీచర్ లేక విద్యా ర్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని బీసీ జిల్లా అధ్య క్షులు కందూరి ఐలయ్య తెలిపారు. ఇదే విషయమై డిసిసి అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సా రెడ్డికి శనివారం వినతి పత్రం అందజేయడం జరిగింద న్నారు. బయాలజీ టీచర్ లేకపోవడం తో విద్యార్థులకు ఆ సబ్జెక్టుపై పూర్తిస్థాయి అవగాహన కలగడం లేదని ఇంటర్ బైపిసి గ్రూపు తీసుకోవడానికి అంతగా ఆసక్తి చూపించడం లేదని, బేసిక్ లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నార న్నారు. నర్సారెడ్డికి వినతి పత్రం అందజేయగానే జిల్లా విద్యాధికారిని ఫోన్ ద్వారా సంప్రదించి పరిస్థితిని వివరించినట్లు తెలిపారు. డిఈఓ సానుకూలంగా స్పందిస్తూ టీచర్ల కొరత లేకుండా చూస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.



# పాఠశాలలను ప్రారంభిస్తాం

- ఎంఈఓ ఉదయ్ భాస్కర్ రెడ్డి



**జగదేవపూర్, జూన్ 8(ప్రజాజ్యోతి):** జగదేవపూర్ మండలంలో వివిధ గ్రామాల్లో గత కొంతకాలంగా మూతపడిన పాఠశాలలను పున ప్రారంభిస్తామని ఎంఈఓ ఉదయ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం అలిరాజుపేట, నిర్మల్ నగర్ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల భవనాలను పరిశీలించారు. అలాగే గ్రామంలో పర్యటించి విద్యార్థుల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు మూడు ఏళ్ల క్రితం విద్యార్థుల సంఖ్య తగ్గడంతో కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం మూతపడిన పాఠశాలలను తిరిగి ప్రారంభించడం జరు గుతుందన్నారు. గ్రామాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలోని నాణ్యమైన విద్య లభిస్తుందని, అలాగే మధ్యాహ్న భోజనం ఉంటుందని తెలిపారు. అలాగే రాంనగర్ గ్రామంలో కూడా పాఠశాలను ప్రారంభిస్తామన్నారు. గ్రామాల్లో యువత, మహిళ సంఘాల సభ్యులు ప్రభుత్వ పాఠశాలల పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం సైదులు, అంగన్‌వాడీ టీచర్లు , ఆయాలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసినందున కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని బీజేవైఎం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నీలం దినేష్ డిమాండ్ చేశారు.శనివారం ఆయన సిద్దిపేటలో మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచేందుకు తొలి కేబినెట్ సమావేశంలోనే హామీలన్నీ అమలు చేస్తామన్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని మండిపడ్డారు.గ్యారంటీలంటూ గారడీ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నా రు.కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన చెందారు.పంటల సీజన్ ప్రారంభమైనా విత్తనాలు దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ ఇంకా ఎప్పుడు చేస్తారని ప్రశ్నించారు.అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ అలవికాని హామీలు ఇచ్చిందని దుయ్యబట్టారు.హామీల అమలుకు ఎంత డబ్బు కావాలి..ఎలా సమీకరించాలి అనే విషయాలపై కాంగ్రెస్ సర్కారుకు కనీస స్పష్టత కూడా లేదని విమర్శించారు.ప్రజాగ్రహానికి గురికాకముందే ఇచ్చిన హామీ మేరకు గ్యారెంటీలు అమలు చేయాలని దినేష్ డిమాండ్ చేశారు.

### స్వామి వివేకానంద విగ్రహ భూమి పూజలో

## పాల్గొన్న కరణం ప్రహ్లాద్ రావు, బూనేటి మారుతి కిరణ్





**పరిగి, జూన్ 08 : (ప్రజా జ్యోతి)** కులకచ్చర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో శనివారం స్వామి వివేకానంద విగ్రహ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు కరణం ప్రహ్లాద్ రావు, బిజెపి పరిగి నియోజకవర్గం ఇంచార్జ్ బూనేటి మారుతి కిరణ్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు గణపురం వెంకటయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వామి వివేకానంద యొక్క అడుగుజాడల్లో నడవాలని, వారి జ్ఞానం అనంతమైనదని, ప్రతి యువకుడు వారిని ఆదర్శంగా తీసుకొని రాబోవు తరానికి స్వామి వివేకానంద యొక్క సేవా గుణాన్ని దేశం పట్ల అంకిత భావాన్ని దేశానికి ఇవ్వడమే గాని దేశం నుంచి ఏది ఆశించకుండా సేవభావం కలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కాటన్ పల్లి అంజయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గిరిగంటి కేశవులు, జానకిరామ్, కమ్మరి మోనాచారి, బుచ్చన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్, ఆంజనేయులు, జాజుల అనిల్, బిజెపి నాయకులు విజయందర్ పటేల్, వెంకటయ్య, నర్సిములు, రాతికింది రాజు మండల ప్రధాన కార్యదర్శులు హనుమంతు, వెంకటేశ్, స్థానిక గ్రామస్తుల పూజారి విజయ్ కుమార్, పోమాల అనంతయ్య , మల్లేశం, కాకి బిచ్చయ్య , ఉప్పు శివకుమార్, ప్రభాకర్, అమర్, సదానంద్, ముసలి బాబు, పులింగ గోపాల్, గుండా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## చేతికందేల వేలాడిన విద్యుత్ కేబుల్ వైరు

- ప్రమాదం జరిగితే తప్పు పట్టించుకోరా..?
- విద్యుత్ కేబుల్ వైర్లను పరిశీలించడంలో నిర్లక్ష్యత అంటున్న ప్రజలు..?





**నవాబుపేట్ జూన్ 8 (ప్రజా జ్యోతి)** నవాబుపేట్ మండల పరిధిలోని గొల్లగూడ గ్రామం వద్ద మెయిన్ లైన్ విద్యుత్ కేబుల్ వైరు వేలాడుతున్నదని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... కాంట్రాక్టర్లు స్తంభాలు నిలబెట్టేటప్పుడు కేబుల్ వైర్లను ఎక్కువ డీల చేయకుండా సరైన విధంగా బిగించకపోవడంతో విద్యుత్ కేబులు వేలాడటం జరుగుతుందన్నారు. గొల్లగూడ రైల్వే గేటు ప్రక్కన ఉన్నటువంటి స్తంభం వద్ద మనిషి పట్టుకొవడనికి అందేస్థితిలో విద్యుత్ తీగలలో వేలాడుతుంటే అధికారులు మాత్రం నిద్రమత్తులో ఉన్నారా అని ప్రశ్నిస్తున్నారు. దాంబర్ రోడ్డు ప్రక్కనే ఈ విద్యుత్ తీగలు ఉండటం వలన ఎవరైనా తెలియని పరిస్థితుల్లో కానీ అనుకోకుండా రోడ్డు దిగి పక్కకు వెళితే మనిషి పట్టుకొని అపాయం జరిగే స్థితిలో ఈ విద్యుత్ తీగల సమస్య ఉన్న అధికారులుస్పందించకపోవడం విడ్డూరం అని తెలిపారు. మండల స్థాయి అధికారులు కూడా ప్రతి గ్రామంలో ఏ సమస్య ఉందో విద్యుత్తు సంబంధించిన అధికారులు తెలుసుకోవలసింది పోయి మరి వారు కూడా నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఈ విద్యుత్ కేబుల్ వైర్లను సరి చేయవలసిందిగా గ్రామస్తులు మనవి చేశారు.

## పోటీ పరీక్షలకు సర్వం సిద్ధం

- తాండూరులో నాలుగు పరీక్ష కేంద్రాలు
- కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- వెల్లడించిన డీఎస్పీ బాలకృష్ణారెడ్డి



**తాండూరు జూన్ 8 ప్రజా జ్యోతి :-** తాండూర్ లో ఆదివారం జరిగే గ్రూప్-1 పోటీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూ ర్తి చేశామని తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి గుర్తు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తాండూరు పట్టణంలో గ్రూప్ వన్ పోటీ పరీక్షల కోసం నాలుగు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పట్టణ శివారులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సింధూ డిగ్రీ కళాశాల,సింధూ బాలికల జూనియర్ కళాశాల.సిద్దార్థ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు ఇట్టి పోటీ పరీక్షలలో మొత్తం 1488 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు చెప్పారు. ఆదివారం జరిగే గ్రూప్ వన్ పోటీ పరీక్షలకు సంబంధించిన పరీక్ష పేపర్లను స్ట్రాంగ్ రూంలో భద్రపరిచినట్లు చెప్పారు. పరీక్షలు జరిగే సమయానికి ముందు ప్రశ్నపత్రాలను తరలించేందుకు ప్రత్యేక రూట్ ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష జరిగే సమయంలో అన్ని కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పార్కింగ్ కోసం ఏర్పాటు చేసిన స్థలంలో మాత్రమే వాహనాలను పార్కింగ్ చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద సీఐల పర్యవేక్షణ ఉంటుందన్నారు. పరీక్షలు రాసే అభ్యర్థులు పోలీసులకు సహకరించాలని కోరారు.

## నీటి కష్టాలకు నిలువుతద్దం కాంగ్రెస్



**యాలాల్ జూన్ 8 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ వచ్చింది నీటి కష్టాలు తెచ్చిందని మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని జుంటుపల్లి గ్రామంలో నీటి ఎద్దడికి సజీవ సాక్షంగా అక్కడి కాలి బిందెలు దర్శనమిస్తున్నాయి. శనివారం నీటి ఎద్దడికి తాళలేక వచ్చే కొద్దిపాటి మిషన్ భగీరథ నీళ్లపై ఆధారపడుతూ క్యూ లైన్ లో నిలబడ్డ ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మారగానే నీటి కష్టాలు ఎదురయ్యాయని గ్రామ ఉపసర్పంచ్ శేఖర్ ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాగునీటికీ త్రాగునీటికి ఎలాంటి కష్టం ఉండేది కాదన్నారు. ప్రతి ఊరిలో ఉన్న చెరువులు నిండుకుండగా ఉండేవన్నారు. నేడు ఎండిపోయిన చెరువులు, తాగునీటి కష్టాలు ప్రతి ఊరిని పలకరిస్తున్నాయన్నారు. వెంటనే ప్రభుత్వం సాగునీటి తాగునీటి కష్టాలు తొలగే విధంగా పూర్తిస్థాయి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### రైతులను అవమానించిన

## కంగనా రనౌత్ను ఎంపీ పదవి నుంచి బర్తరాఫ్ చేయాలి

### - కాంగ్రెస్ పార్టీ నాయకుడు పరిగి గోవర్ధన్



**చౌడాపూర్ మండల్ (ప్రజా జోతి)జూన్ 8 :** మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమం చేస్తున్నపుడు ఆ ఉద్యమానికి వచ్చిన రైతులను వాళ్లంతా 100 రూపాయల కిరాయికి వచ్చినోళ్ళని అంటూ దేశానికి అన్నం పెట్టే అన్నదాతలను అవమానించిన కంగనా రనౌత్ ను చండీగఢ్ ఎయిర్పోర్ట్ లో సిఐఎస్ఎఫ్ జవాన్ గా పనిచేస్తున్న ఒక రైతు బిడ్డ ఎంపీ కంగనా రనౌత్ చెంపపై లాగి కొట్టి రైతు ఉద్యమంలో నా తల్లి కూడా ఉంది అని కంగన రనౌతు ను హెచ్చరించడం జరిగింది. దేశానికి అన్నం పెట్టే రైతన్నలను మనకరంగా మాట్లాడిన ఎంపి కంగనా రనౌత్ వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవర్ధన్ డిమాండ్ చేయడం జరిగింది.

## లాలు కుటుంబాన్ని ప్రభుత్వ ఆదుకోవాలి

- చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్



**చౌడపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 8 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని లింగన్నపల్లి గ్రామలో పిడుగుపాటు కు గురైన నిరు పేద రైతు లాలు కు చెందిన 5 గేదెలు పొలంలో చెట్టు కింద పిడుగుపాటుకు గేదెలు మరణించడం జరిగింది.ఇట్టి విషయం తెలుసుకున్న చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ అక్కడికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి పరికి మనోధైర్యాన్ని కల్పించి శ్రీ గౌరవ పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి తో మాట్లాడి అధికారులతో చర్చించి ప్రభుత్వం చే ఆర్థిక సాయం అందే విధంగా కృషి చేస్తాను అని ఆ కుటుంబానికి మనోధైర్యం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో కొత్తపల్లి తండా గ్రామ కమిటీ అధ్యక్షులు అంజు నాయక్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

- స్మశాన వాటిక వెనకాల త్రవ్వకాలు - తవ్వకాలకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా..?లేవా..?
- రెండు ఎకరాల ప్రభుత్వ భూమిలో 16 ఫీట్ల మైనింగ్ తవ్వకాలు - నిద్రమత్తులో సంబంధిత అధికారులు
- స్మశాన వాటికకు ఉన్న ఫెన్సింగ్ తీసి మరి త్రవ్వకాలు జరిపింది ఎవ్వరూ..? - ప్రభుత్వ స్థలాన్ని కాపాడవలసిన అధికారులు ఇంత తతంగం నడిచిన నిర్లక్ష్యం ఎందుకు వహించారు..?
- మొరం తవ్వకంలో అసలు సూత్రధారులు ఎవరున్నారు..? - హరితహారం మొక్కలను తొలగించి మరీ త్రవ్వకాలు జరిపింది ఎవ్వరూ..?
- హరిత హారంలో పెట్టిన మొక్కలను తొలగించి మరి తవ్వకాలు..? - విచారణ జరిపించి సంబంధించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలి అంటున్న ప్రజలు

## నారే గూడా గ్రామపంచాయతీ పరిధిలో సుమారు
## 50 లక్షల నుండి కోటి రూపాయల వరకు అక్రమ మోరం మైనింగ్ మాఫియా త్రవ్వకాలు



**నవాబుపేట్ జూన్ 8 ( ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నారెగుడ గ్రామపంచాయతీ పరిధిలోని స్మశాన వాటిక వెనక సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ భూమిలో 16 ఫీట్ల లోతుతో అక్రమంగా మొర%శీ% తవ్వకాలు జరిపారని స్మశాన వాటికకు దగ్గర ఉన్నటువంటి ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. ఆయా గ్రామాల ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం... నారెగుడ గ్రామానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న స్మశాన వాటికకు హరితహారం కోసం ప్రభుత్వం స్థలం కేటాయించడం జరిగిందన్నారు.ఈ స్థలములో స్మశాన వాటికకు అనుకొని కొంతమంది అక్రమంగా మోరం వారి ఇష్టానుసారంగా తొవ్వి ఈ స్థలము నుంచి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు.ఇది తీసుకెళ్లిన మట్టిని దేనికి ఉపయోగించుకున్నారు. అమ్ముకున్నారా...?వారి కాంట్రాక్ట్ అవసరాలకు వాడుకున్నారా...?తెలియదు కానీ ఈ ప్రభుత్వ స్థలాన్ని ఎవరికి తెలియకుండా త్రవ్వకాలు జరపడం ఎంత విడ్డూరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ త్రవ్వకాలకు ప్రభుత్వ రెవెన్యూ అధికారులు అనుమతి ఇచ్చారా...? ఇవ్వలేదా...? వారికి తెలియాలి కానీ ఇంత తవ్వకాలు జరిపిన అధికారులు నిర్లక్ష్యం ఎందుకు మౌనం వహించారు అనే విషయంపై సందిగ్ధం ఏర్పడిందన్నారు.ఏ ప్రాంతంలో ఏమి జరిగిందో తెలిసే ఈ పరిస్థితులలో ఇంత పెద్ద ఎత్తున కుంభకోణం జరిగిన అధికారులు నిద్రమత్తులో ఉన్నారా...? లేక ఈ మైనింగ్ వెనకాల ప్రజాప్రతినిధుల హస్తం ఉందా...?దీని వెనకాల ప్రభుత్వ అధికారులు ఉన్నారా...? అనే కోణంలో అనుమానాలు వస్తున్నాయని వారి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిని కాపాడవలసిన పాలకులు అధికారులు ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తున్నారా అనే కోణంలో కూడా ఒకసారి ఆలోచించి ఉన్నతాధికారులు దర్యాప్తు చేయాలని ప్రజలు అంటున్నారు.గత ప్రభుత్వం హరితహారం పథకం కింద చెట్లను నాటితే ఈ స్మశాన వాటిక యందు ఉన్న హరితహారంలో సుమారుగా 20 గుంటల భూమిలో ఉన్న మొక్కలను తొలగించి ఈ విధంగా మట్టిని తొవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్మశాన వాటికకు ఉన్న ఫెన్సింగ్ తొలగించి కడీలని ఒకచోట సమకూర్చి ఇంత పకడ్బందీగా దర్జాగా ఇంతతంగము నడుస్తున్న మరి అధికారులు దీనిలో ఎవరైనా పాలిభాగస్తులు ఉండి కిందిస్థాయి అధికారులను బెదిరించి ఈ తతంగం నడిపించారా అని అనుమానాలు వస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎందుకంటే గ్రామపంచాయతీ కార్యదర్శి అడిగితే ఇందులో నా ప్రమేయం ఏమీ లేదని ఈ సంఘటన నాకు తెలియకుండానే జరిగిందని బదులు జవాబు ఇస్తున్నారని ప్రజలు అంటున్నారు.లక్షల్లో వచ్చిన డబ్బు ఎక్కడ సమకూర్చబడింది...? దీని వెనక అసలు సూత్రధారులు ఎవరు కనిపెట్టవలసిన బాధ్యత ప్రభుత్వా అధికారులకు ఉందని స్థానికులు అంటున్నారు.స్మశాన వాటికను తొలగించి హరితహారం మొక్కలను తొలగించి అక్కడ ఉన్న స్థలాన్ని కబ్జా చేసి అమ్ముకునే అవకాశాలు కూడా ఉన్నాయని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఇంత పెద్ద ఎత్తున తవ్వకాలు జరిగిన ఈ గ్రామ పరిధిలోని స్మశాన వాటికను సంబంధిత జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకొని ఈ మొరం తవ్వకానికి పాల్పడిన వారందరిని గుర్తించి అధికారులు చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని అక్రమార్కుల చేతిలోకి పోకుండా కాపాడి గ్రామ అభివృద్ధికి తోడ్పడే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## పలు రోడ్డు పనులకు
## శంకుస్థాపన చేసిన ఎనుముల తిరుపతిరెడ్డి



**కొడంగల్ జూన్ 8 ప్రజా జ్యోతి న్యూస్::** కొడంగల్ నియోజకవర్గంలోని బొంరాస్పేట్ , దుద్యాల , కోస్గి , దౌల్తాబాద్ మరియు కొడంగల్ %=ఒదీ% మరియు %్గా=% రోడ్ ల కు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఎనుముల తిరుపతి రెడ్డి మరియు ఆయా మండలల నాయకులు, కార్యకర్తలతో శంకుస్థాపనలు గావించారు. నియోజకవర్గంలోని కుదురుమల నుండి పోలేపల్లి వయ దుద్యాల లింగంపల్లి గేట్ నుండి దుద్యాల నాచారం నుండి సర్జఖంపెట్ హుస్నాబాద్ నుండి నీటు ర్ అంగడిరాయిచూర్ గేట్ నుండి రుద్రారం రావులపల్లి నుండి మద్దూర్ వరకు బీటీ రోడ్డు శంకుస్థాపనలు గా వించారు. కార్యక్రమంలో కొడంగల్ ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ , కోడంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా . యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు , కొడంగల్ మండల ప్రచార కార్యదర్శి ఆనంద్ రెడ్డి ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వనములో ఎండుకు పోతున్న మొక్కలు

- గ్రామపంచాయతీ కార్యదర్శి పరిశీలిస్తున్నారా లేదా అని ప్రశ్నిస్తున్న గ్రామస్తులు..?
- విషవాయువు చెట్లను తొలగించి మంచి చెక్కను పెంచాలంటూ ఉన్న గ్రామస్తులు




**నవాబుపేట్ జూన్ 8 (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని గంగ్యాడ గ్రామంలో గత ప్రభుత్వం పల్లె పకృతి వనము నిర్మించడం జరిగింది. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని... చెబుతున్న ఈ సామెత ఈ గంగ్యాడ గ్రామానికి వర్తించదని ప్రజలు ప్రశ్నించారు. ఈ చెట్లు ఎందుకు పోవడానికి గల కారణం ఏందో తెలుసుకోవలసిన గ్రామపంచాయతీ కార్యదర్శి మరి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని అంటున్నారు. ఈ పకృతి వనంలో విషవాయువు చెట్లు వాటిని తొలగించాలని వాటి స్థలాలలో మంచి చెట్లను నిర్మించాలని కోరారు. పల్లె ప్రకృతి వనం ద్వారా గ్రామం అందంతో పాటు ఒక పార్కులా ఉంటుందని అదేవిధంగా మనిషికి కావలసిన ఆక్సిజన్ ఇస్తాయని ఇన్ని రకాలుగా ఉపయోగపడుతున్న ఈ చెట్ల పట్ల ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం డబ్బులు వెచ్చించి మరి నిర్మిస్తే మరి ఈ విధంగా మొక్కలు ఎండిపోవడానికి గల కారణాలు తెలుసుకొని సరి చేయవలసిన బాధ్యత పైన సంబంధిత అధికారుల పైన ఉందని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి దేని నిమిత్తము ఈ మొక్కలు ఎండిపోయిన తెలుసుకొని కావలసిన పచ్చదనాన్ని ఏర్పాటు చేయాలని అవసరమైతే మరికొన్ని మొక్కలు నాటి ఈ యొక్క పల్లె ప్రకృతి వనం అందాన్ని పకృతిని కాపాడాలని కోరారు.

## పిడుగు పాటుకు గేదెలు
## చనిపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలి





**చౌడాపూర్ మండల్ (ప్రజా జోతి) జూన్ 8 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని లోని లింగన్నపల్లి గ్రామంలో శుక్రవారం రోజు పిడుగు పాటు కారణంగా ఆలకుంట లాలు అనే రైతు యొక్క ఐదు గేదెలు మృతి చెందిన విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ రామన్న పరామర్శించారు.ఘటన స్థలానికి చేరుకుని రైతు లాలు ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన స్థానిక ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక తహసీల్దార్, పశు వైద్యాధికారిలతో ఫోన్ లో మాట్లాడి, పరిస్థితి వివరించారు. పశువైద్యాధికారి సిబ్బంది వచ్చి మృతిచెందిన గేదెలు పరిశీలించిన అనంతరం జేసిబీ సహాయం తో వాటిని మట్టిలో పాతిపెట్టి పూడ్చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,రైతు లాలు జీవనొపాధిగా నమ్ముకుని పెంచుకుంటున్న ఐదు గేదెలు పిడుగు పాటు కారణంగా అకాల మరణం చెందడం బాధాకరమన్నారు.రైతు లాలు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించి రైతును ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

– జూనియర్ సివిల్ జడ్జి రాణి




**సుల్తానాబాద్ జూన్ 8 (ప్రజా జ్యోతి)** రాజీ మార్గమే రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు సమన్యాయం జరుగుతుందని సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టు ఇంచార్జీ జూనియర్ సివిల్ జడ్జి కే.రాణి అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్ట్ ఆవరణలో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి రాణి మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన నేరాలకు కోర్టుల చుట్టూ తిరిగి వ్యయప్రయాసాలకు గురికాకుండా రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చునని, ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించబడ్డ కేసులలో ఇరువర్గాలకు న్యాయం జరుగుతుందనీ అన్నారు. లోక్ అదాలత్ లో పరిష్కరించబడ్డ కేసులకు ఎలాంటి అప్పీల్ ఉండదని పేర్కొన్నారు. ఈ లోక్ అదాలత్ లో పలు క్రిమినల్, చెక్ బౌన్స్ , కుటుంబ తగాదాలు, ఆబ్కారీ శాఖ కేసులు, భార్యాభర్తల వివాదాల సంబంధించి 100 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. పలువురు న్యాయవాదులు వివిధ చట్టాలపై కక్షదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, సిఐ సుబ్బారెడ్డి, జూలపల్లి, శ్రీరాంపూర్ ఎస్ఐ లు శ్రీధర్, ఓంకార్ యాదవ్, న్యాయవాదులు మాదూరి ఆంజనేయులు, బోయిని భూమయ్య, ఆవుల శివకృష్ణ సామల రాజేంద్రప్రసాద్, రుద్రారపు నరసయ్య, వడ్లకొండ రవి కిరణ్, బొబ్బిలి శ్యాం లతో పాటు కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ ప్రారంభించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

● రైతులకు సేవలో సొసైటీలది ప్రధాన భూమిక ● తీరనున్న వాహనదారుల కష్టాలు



**జమ్మికుంట,జూన్8( ప్రజా జ్యోతి):** రైతులకు, వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్,డీజిల్ అందించడంలో సొసైటీలు ఉపయోగపడతాయని హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మండల పరిధిలోని జగ్గయ్యపల్లి గ్రామములో నూతనంగా పెట్రోల్ బంక్ ను ఆయన ప్రారంభి వారు మాట్లాడుతూ పెట్రోల్ బంక్‌తో పాటు ఏటీఎం, ఆయిల్ చేంజ్ 24 గంటల పాటు అందుబాటులోకి తీసుకువచ్చామని,రైతులు వాహనదారుల దీన్ని ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ మాట్లాడుతూ 2018 లో డీజిల్ బంక్ గా ఏర్పడ్డ ఈ బంక్ అనధికాలంలోనే నాణ్యమైన డీజిల్ అందించి ప్రజల మన్ననలను ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తి మేరకు పెట్రోల్ బంక్ ను కూడా ప్రారంభించుకున్నామని, దీనికి సంఘం సభ్యులు,ప్రజలు సహకరించారని అన్నారు. సొసైటీ పరిధిలోని ఏడు గ్రామాల ప్రజల సహకారం మరువలేనిదని అందరి సహకారంతో ప్రారంభమైన ఈ బంక్ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు,వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సొసైటీ సీఈఓ రవి,డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, సొసైటీ మాజీ సీఈవో ప్రకాష్ రెడ్డి,ఉమ్మడి కరీంనగర్, వరంగల్ కోపరేటివ్ మోటివేటర్ పొనగంటి రాజయ్య, నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించండి: డీఈఓ మాధవి



**సుల్తానాబాద్ జూన్ 8 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని డిఇఓ మాధవి అన్నారు సుల్తానాబాద్ మండలం ఐతరాజు పల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఈవో మాధవి హాజరై మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులలో మౌలిక వసతులు తోపాటు నాణ్యమైన విద్యా భోధన అందించడం జరుగుతుందని, తల్లిదండ్రులు తప్పకుండా ప్రభుత్వబడుల్లోనే తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుం దరికీ ఉచిత విద్య, ఉచిత పుస్తకాలు, నోట్బుక్స్, మధ్యాహ్నభోజనం విద్యార్థులకు ఉచితంగా దుస్తులు అందించడం జరుగుతుందని. మంచి విద్యార్హత గల ఉపాధ్యాయులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని కోరారు అనంతరం ప్రైవేట్ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు డిఇఓ మాధవి సమక్షంలో ప్రభుత్వ పాఠశాలలో చేరారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేందర్ ఎమ్మెన్వో దివాకర్ హెచ్ఎం కవిత మాజీ సర్పంచ్ గుజేటి దేవమ్మ వెంకన్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ స్వప్న ప్రధానోపాధ్యాయులు బుచ్చిరెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు తోపాటు పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉత్సవాల భవిష్యత్తుకు ప్రభుత్వ బడి

● ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ ● రెండు జతల స్కూల్ యూనిఫామ్



**జమ్మికుంట,జూన్8( ప్రజా జ్యోతి) :** బడి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కొరకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేర్పించాలని, విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని జమ్మికుంట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడిబాటలో భాగంగా ఉపాధ్యాయులు ఇంటింటి సర్వే చేయడం జరుగుతుందని తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన ఉన్నదని తమ పాఠశాలలో చేర్పించేందుకు తల్లిదండ్రులు సంసిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ప్రభుత్వం ఉచితంగా రెండు జతల స్కూల్ యూనిఫామ్,పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలు, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం ఉచితంగా అందిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలతో కూడిన సైన్స్ ల్యాబ్,డిజిటల్ క్లాసులు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులకు అందుబాటులో గ్రంధాలయ పుస్తకాలు అందుబాటులో ఉంటాయాని తెలిపారు.విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించి వారికి మంచి విద్యను అందించేందుకు కృషి చేయాలని వారు కోరినారు. బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్,రమేషాచార్య, వెంకటేశ్వర్లు, సారయ్య, భాగ్యలక్ష్మి, రమాకుమారి, రమాదేవి, అవినాష్, ఐలయ్య, సారంగపాణి, రేణుక, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



# అక్షర యోధుడు రామోజీరావుకి నివాళులు

● తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు
● జర్నలిజంలో సరికొత్త వెలుగులు తెచ్చిన మహనీయుడు
● టిడబ్ల్యూజేఎఫ్. నియోజకవర్గ కమిటీ




**జమ్మికుంట, జూన్8( ప్రజా జ్యోతి):** ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు శనివారం ఉదయం తుది శ్వాస విడవడంతో, రామోజీరావు మృతి పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజే ఎఫ్) హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు. సౌడమల్ల యోహాన్, అయిత. రాధాకృష్ణ, లు నియోజకవర్గం పాత్రికేయుల పక్షాన గణ నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ నెల 5న గుండె సంబంధిత సమస్యలతో ఆయన హైదరాబాద్‌లోని స్టార్ ఆసుపత్రిలో చేరి అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఫిల్మ్‌సిటీలోని నివాసానికి ఆయన పార్థివ దేహాన్ని తరలించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు. సౌడమల్ల యోహాన్, అయిత. రాధాకృష్ణ, మాట్లాడుతూ రామోజీరావు మృతి మీడియా రంగానికి తీరని లోటని కింది స్థాయి నుండి అనేక ఒడిగడుగులు ఎదుర్కొని పత్రికారంగాన్ని, సినీ పరిశ్రమను స్థాపించి పత్రిక రంగంలో తనదైన శైలిలో ముద్ర వేసుకున్నారని అన్నారు. పత్రికా రంగానికి వారు చేసిన సేవలు అనిర్వచనీయమని, తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు అని, కష్టపడి పైకి వచ్చే ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాత అని,పత్రికా రంగంలో వారు లోని లోటు ఎవరు తీర్చలేనిది అని అన్నారు.

# ఉరుసు ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జమ్మికుంట సిఐ

● భక్తులకు అన్ని సౌకర్యాలకు ఏర్పాట్లు
● జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి



**జమ్మికుంట, జూన్ 8 (ప్రజా జ్యోతి ) :** జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గాలో ఈనెల 17 న జరిగే ఉర్సు ఉత్సవానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి దర్గా కమిటీతో కలిసి మాట్లాడి, ఏర్పాట్ల ను జమ్మికుంట పట్టణ సీఐ వరంగంటి రవి పరిశీలించారు..బక్రీద్ పండుగను పురస్కరించుకొని బిజిగిరి షరీఫ్ దర్గాలో జరిగే ఉర్సు ఉత్సవానికి తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, చత్తీస్గడ్ ఇలాంటి ఇతర రాష్ట్రాల నుండి కూడా భారీ ఎత్తున దర్గాకు వచ్చి భక్తులు మొక్కులు చెల్లించుకుంటారని అలా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్గా కమిటీ ఏర్పాటు చేస్తున్న పనులను సిఐ వరగంటి రవి కమిటీ సభ్యులకు కలిసి శనివారం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భారీ ఎత్తున భక్తులు దర్గాకు రావడం జరుగుతుందని రెండు రోజుల పాటు జరిగే ఈ ఉర్సు ఉత్సవంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను కమిటీ సభ్యులు చేస్తున్నారని, అలాగే శాంతి భద్రతల విషయంలో పోలీస్ శాఖ తగు జాగ్రత్తలు తీసుకుంటుందని ఈనెల 17న జరిగే ఉరుసు ఉత్సవం సమయానికి మరొకసారి ఏసిపి తో వచ్చి పనులను పరిశీలిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# ఇంటర్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

● విస్ డమ్ కళాశాల 1998-2000 బ్యాచ్ ● 25సంవత్సరాల తరువాత గురువులకు సన్మానం



**జమ్మికుంట, జూన్8 (ప్రజా జ్యోతి):** జమ్మికుంట పట్టణంలోని విస్ డమ్ కళాశాలలో 1998-2000పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు.25 సంవత్సరాల క్రితం తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను ఒకే వేదిక పై ఏకం చేసి వారికి స్వాగతం పలికారు..అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరువేసుకుంటూ తాము చదువుకున్న కళాశాల కబుర్లు, తమ అనుబంధాలను స్మరించుకున్నారు.తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు, కుటుంబ నేపథ్యాల విషయాల గురించి ఒకరికొకరు చెప్పుకుంటూ, సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ ఎంతో ఆనందోత్సాహాలతో గడిపారు.పూర్వ విద్యార్థులు అధ్యపకులకు శాలువాలతో, మెమొంటోస్ తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమ ముఖ్య అతిథులు కళాశాల చైర్మన్ దెబ్బట రవీందర్,కరస్పాండెంట్ మల్లారెడ్డి, ప్రిన్సిపాల్ విజేందర్ రెడ్డి మాట్లాడుతూ గత 25 సంవత్సరాల క్రితం ఇంటర్ విద్యను బోధించిన తమని గుర్తుపెట్టుకుని ఆప్యాయంగా ఆహ్వానించడం గొప్ప విషయమని అన్నారు... తమ వద్ద క్రమశిక్షణ తో కూడిన విద్యను అభ్యసించిన విద్యార్థులు ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు ఇతర బిజినెస్ రంగాలలో స్థిరపడి మరి కొంతమందికి సహాయం చేసే స్థాయిలో నిలబడినందుకు వారిని అభినందిస్తూ ఆశీర్వదించారు..బైపీసీ విద్యార్థులకు విద్యాబోధన చేసిన అధ్యపకులు బండి ప్రభాకర్,మధు సుధన్, నర్సింగరావు పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొండి శ్రీదేవి, అయిత స్వప్న, అల్లంకి కవిత, రామిడి శ్వేత, గొట్టముక్కల సాగర్ రెడ్డి, కృష్ణ మోహన్, మహేష్, రమేష్, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# కమిషన్ కక్కుర్తి కొరకే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆరాటం

● ఎమ్మెల్యే మాటలు వింటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ● అధికారంలో ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఏం చేశావు? ● ఇల్లందకుంట దేవాలయం మాజీ చైర్మన్ దేశిని కోటి



**జమ్మికుంట, జూన్ 8 (ప్రజా జ్యోతి):** రామగుండం నుండి ఖమ్మం వెళుతున్న బూడిద లారీలను హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆపి మంత్రి పొన్నం ప్రభాకర్ కోట్ల రూపాయల స్కామ్ చేస్తున్నాడని ఆరోపించడాన్ని ఇల్లందకుంట దేవాలయం మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి ఖండించారు..ఈ సందర్భంగా దేశిని కోటి మాట్లాడుతూ హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఎన్టిపిసి నుండి వస్తున్న బూడిద లారీలను హుజురాబాద్ లో ఆపి ఓవర్ లోడుతో నడుస్తున్నాయని, 32టన్నుల కంటే అధిక లోడ్ చేసి నడుపుతున్నారని, మంత్రి పొన్నం ప్రభాకర్ కి ముడుపులు ముడుతున్నాయని ఆరోపించారని, ఈ బూడిద లారీలు, ఇసుక లారీలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే నడుస్తున్నాయా, గతంలో కూడా నడిచాయా ఒకసారి ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లారీల ఓనర్స్ నుండి కమీషన్లకు కక్కుర్తి పడి వాటిని ఆపి రాద్ధాంతం చేశారని అన్నారు.. గత ప్రభుత్వంలో మానేరు వాగు నుండి ఇసుకను ఇష్టానుసారంగా అధిక లోడులతో తీసుకెళ్లారని, అప్పుడు ఈ ప్రాంతంలోని వావిలాల, తనుగుల, గంద్రపల్లి, శాయంపేట, ధర్మారం, కొత్తపల్లితో పాటు హుజురాబాద్ నియోజకవర్గం రోడ్లు మొత్తం ధ్వంసం అయ్యాయని తెలిపారు. రోడ్లు చిధ్రంగా మారి, అస్తవ్యస్తంగా తయారు కావడానికి కారణం అధికలోడు రవాణ కాదా అని ప్రశ్నించారు. ఆ సమయంలో కౌశిక్ రెడ్డి ఏమయ్యారు..? అప్పుడు ఎందుకు ఆరోపించలేదు..? ఇప్పుడు ఎందుకు ఆరోపిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. బూడిద లారీల యజమాన్యం దగ్గర్నుండి పైసల్ వసూలు చేయడం కోసమే ఎమ్మెల్యే లారీలు ఆపుతున్నాడనంలో సందేహం లేదన్నారు. పోన్నం ప్రభాకర్ ను మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నావు, పోన్నం ప్రభాకర్ ను కాదు.. ఈ తెలంగాణ రాష్ట్రం నుండి కౌశిక్ రెడ్డిని భర్త రఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ద్రోహి, తెలంగాణ ప్రజలపై తెలంగాణ విద్యార్థులపై రాళ్ళు రువ్విన గుండా పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కష్టపడి పార్లమెంటులో ప్రాణాలు సైతం లెక్క చేయకుండా, తెలంగాణ రాష్ట్రం తెచ్చిన వీరుడు పోన్నం ప్రభాకర్ అన్న అని కొనియాడారు. పొన్నం ప్రభాకర్ ను విమర్శించే స్థాయి అధికారం కౌశిక్ రెడ్డికి లేదని తెలంగాణ కోసం పార్లమెంటులో పోరాడిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని తెలంగాణ కొరకు పోరాటం చేస్తున్న ఉద్యమకారులపై రాళ్లు రువ్వి న చరిత్ర కౌశిక్ రెడ్డి ది అని ఆయన అన్నారు. పొన్నం ప్రభాకర్ పేరును కూడా పలకడానికి కౌశిక్ రెడ్డికి అర్హత లేదని ఇకనైనా బుద్ధి తెచ్చుకొని అనవసరపు భజనలు ఆపాలని లేకపోతే ప్రజాక్షేత్రంలో అభాసుపాలు కావడం జరుగుతుందని ఇంకోసారి పోన్నం ప్రభాకర్ పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే నిన్ను ఈ హుజురాబాద్ నియోజకవర్గంలో తిరగ నియ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బుర్ర రమేష్ జిల్లెల్ల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# అవినీతికి తెరలేపిన మంత్రి పొన్నం ప్రభాకర్‌ని భర్త రఫ్ చేయాలి

● రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 100 కోట్లు స్కామ్ ● మంత్రి పొన్నంకి రోజుకు 50 లక్షల కమీషన్
● హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి






**జమ్మికుంట, జూన్8( ప్రజా జ్యోతి):** తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా సంస్థ అధికారులతో కుమ్మక్కై రోజుకు 50 లక్షలు సంపాదిస్తున్నారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు.... శనివారం వే బిల్లు లేకుండా అధిక లోడ్ రూల్ ప్రకారం 32 టన్నులతో పోవాల్సిన లారీలు 80 టన్నుల లోడ్ తో వెళ్తున్న ఫ్లై యాష్ లారీలను అడ్డుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. రోజుకి రెండు మూడు వందల ఫ్లై యాష్ లారీలు రామగుండం ఎన్ టి పి సి నుంచి ఖమ్మం వైపు వే బిల్లులు లేకుండా అధిక లోడ్ తో తరలిస్తున్నారని అన్నారు. మంత్రి కనుసనల్లోనే ఈ అక్రమ ఫ్లై యాష్ రవాణా జరుగుతుందన్నారు. ఒక్కో లారీలో సుమారు 70 నుంచి 100 టన్నులు కూడా ఉంటుందని ఆరోపించారు... ఈ రవాణా ద్వారా వందల కోట్ల స్కాం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఇంత పెద్ద స్కామ్ జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్టు ఉందన్నారు. ఇంత పెద్ద స్కాం ను లైవ్ లో పట్టుకున్నామని అన్నారు. ఒక లారీ వెళ్లడానికి సుమారు 25 వేల వరకు ఖర్చు అవుతుందని, అందులో కేవలం 32 టన్నులు వెళ్లడానికి మాత్రమే అనుమతులు ఉంటాయని అన్నారు. అక్రమంగా తరలిస్తున్న దానిపై వచ్చే ఆదాయం ఒక్కోలారికి 40,000 వరకు ఉంటుందని రోజుకు రెండు నుంచి 300 లారీలు వెళ్తే సుమారు 50 లక్షలు వరకు అవుతుందని అన్నారు. మంత్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని రోజుకు 50 లక్షలు సంపాదిస్తున్నారని ఇప్పటి వరకు 100 కోట్లు స్కామ్ చేసారని ఆయన అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మంత్రి పొన్నం ప్రభాకర్ ను పదవి నుంచి భర్త రఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కార్మికులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

మణుగూరు, జూన్ 8, ప్రజాజ్యోతి:
హిందుస్థాన్ ఓవర్సీస్ ప్రైవేట్ కంపెనీ యాజమాన్యం కార్మికులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఏఐటీయూసీ మణుగూరు బ్రాంచ్ ఉపాధ్యక్షులు వై.రాంగోపాల్, కార్యదర్శి ఆదేర్ల సురేందర్ ప్రకటనలో తెలిపారు. కార్మిక వేతన చట్ట ప్రకారం వేతనాలు అడిగితే వేధింపులు చెయ్యడం పనిలో నుండి తొలగించడం కార్మికులను రెచ్చగొట్టమే అవుతుందని అన్నారు. అనేక మార్లు విన్నవించిన మణుగూరు హిందుస్థాన్ ఓవర్సీస్ ప్రయివేటు కంపిని యాజమాన్యం పట్టించుకోకపోవడం సహనాన్ని కోల్పోయే పరిస్థితికి కారణం



కావద్దని అన్నారు. రోజుకి 12 గంటలు పని చేపించడం కార్మిక చట్టానికి విరుద్ధామని అన్నారు. అలాంటి యాజమాన్యపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనివార్యంగ 6గురి కార్మికులను తీసివేయాంపై వారు మండి పడ్డారు. వెంటనే అట్టి కార్మికులను పనిలోకి తీసుకోవాలని లేకుంటే జరిగే నష్టానికి హిందుస్థాన్ కంపినే బాధ్యత వహించాలని అన్నారు. రక్షణ పరికరాలు లేకుండా పని చేపిస్తే జరిగే ప్రమాదాలకు ఎవరు బాధ్యత వహిస్తారో...చెప్పాలని హెచ్చరించారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని లేకుంటే సమ్మె తప్పదని అన్నారు. మణుగూరు ఏరియా ఎస్ ఓ టు జనరల్ మేనేజర్ శ్యాంసుందర్ కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు అవినాష్ జావీద్ శివ కార్మికులు పాల్గొన్నారు.

## వాహనాలను దొంగిలించే ముఠాను పట్టుకున్న పోలీసులు

**మూడు ఆటోలు,ఒక కారు, ఒక ద్విచక్ర వాహనం స్వాదీనం**

కొత్తగూడెం క్రైమ్, జూన్ 08, ప్రజాజ్యోతి :
కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో శనివారం ఉదయం వాహన తనిఖీల నిర్వహణలో భాగంగా అన్ని వాహనాలను క్షుణ్ణంగా చెక్ చేస్తుండగా ఒక కారు అనుమానాస్పదంగా కనిపించడంతో అందులో ఉన్నవారిని అదుపులోకి తీసుకుని



విచారించడం జరిగిందని సిఐ కరుణాకర్ తెలిపారు. కారులో ఉన్న ఏడుగురు వ్యక్తులను విచారించగా వీరు దొంగతనాలు చేస్తుంటారని తేలింది. ఈ ముఠాలో వి.ఎం బంజరు, పెనుబల్లికి చెందిన గోపి, శ్రీను అను వ్యక్తులు విద్యానగర్ కాలనీ,చుంచుపల్లిలో నివాసం ఉంటున్నారు. వి.ఎం బంజరకు చెందిన ముత్తారావు, శివరాం, కొటయ్య, గద్దల శివ, లక్మణరావులతో ముఠాగా ఏర్పడి వరుస దొంగతనాలు చేస్తున్నట్లు తెలిపారు. భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెంలో ఇళ్ల ముందు ఉన్న ఆటోలను, బైకులను, కార్లను దొంగిలించి అమ్ముకుని వచ్చిన సొమ్మును అందరూ పంచుకునేవారు. ఇలా కొత్తగూడెంకు చెందిన ఒక ఆటోను అమ్మేందుకు వచ్చి పట్టుబడినట్లు తెలిపారు. వీళ్ళు అందరూ కార్లలో తిరుగుతూ దొంగతనాలు చేయడం అలవాటుగా చేసుకున్నారని అన్నారు. వీరందరినీ అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్ట్ నకు తరలించినట్లు సీఐ కరుణాకర్ తెలిపారు. పట్టుబడిన వీరివద్ద నుండి ఒక కారు,మూడు ఆటోలు,ఒక బైకును స్వాదీనం చేసుకోవడమైనదని వెల్లడించారు.

## సైడ్ డ్రైనేజీ లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలి

మణుగూరు, జూన్ 8, ప్రజాజ్యోతి
మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని స్టేట్ బ్యాంక్ పక్కన ఉన్న సైడ్ డ్రైనేజీ, పాత ఆంధ్ర బ్యాంకు పక్కనే ఉన్న సైడ్ డ్రైనేజీ లో ఉన్న చెత్తను రానున్న వర్షాల



దృష్ట్యా ముందస్తు గా తొలగించాలని మణుగూరు సామాజిక కార్యకర్త కర్నె రవి కోరారు. ఈ మేరకు శనివారం మణుగూరు సింగరేణి ఎస్ఓ టు జిఎం శ్యామ్ సుందర్ కు శనివారం వినతి పత్రం అందజేశారు. రానున్న వర్షాకాలంలో భగత్ సింగ్ నగర్, సుందరయ్య నగర్, బాలాజీ నగర్ మొదలైన వార్డు లో ఉన్న ఇల్లులు నీటిలో మునిగే అవకాశం ఉందని, గతంలో 2020 సంవత్సరం ఇది విధంగా నీటి మునిగే ప్రజలు ఇబ్బంది పడ్డారని పేర్కొన్నారు. గతాన్ని దృష్టిలో ఉంచుకుని సింగరేణి అధికారులు తక్షణమే స్పందించి సైడ్ డ్రైనేజీ పుడిక తీసే లా చర్యలు తీసుకోవాలని కోరారు.

## తెనాలి రఘుకు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

తల్లాడ, జూన్ 8 (ప్రజా జ్యోతి న్యూస్):
తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామానికి చెందిన తెనాలి రఘు(48) శనివారం గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి, సీనియర్ నాయకులు గణేషుల రవి, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం తం గి వెంకటేశ్వరరావు ఆయన మృతదేహానికి



పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో స్థానిక నాయకులు ఉన్నారు.

## మొదట విడతలో ఇళ్లు...!రెండో విడతలో ఇళ్ల స్థలాలు ఇస్తాం..!!

కూసుమంచి మండల పర్యటనలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి జూన్08 ప్రజా జ్యోతి
అర్హులైన పేదలందరికీ మొదటి విడతలో ఇళ్లు.రెండో విడతలో ఇళ్ల స్థలాలు ఇస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల





మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా నాయకన్ గూడెం, భగత్ వీడు తండా, మంగళి తండా, ఈశ్వర మదారం, రాజుపేట బజార్, రాజు పేట, గోరిలపాడు తండా, హిరామాన్ తండా, పెరిక సింగారం, జక్కేపల్లి, జక్కేపల్లి ఎస్సీ కాలనీ, మల్లేపల్లి, గట్టు సింగారం, గంగబండ తండా, లింగారం తండా, కోక్యా తండా, లోక్యా తండా, నేలపట్ల, అగ్రహారం, మునిగేపల్లి గ్రామాలను సందర్శించారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలు జరిగిన ఇన్ని సంవత్సరాల్లో ఏ సభ్యుడికి రాని మెజారిటీ రఘురాం రెడ్డి కి వచ్చిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీలన్ని పరిష్కరిస్తానన్ని హామీ ఇచ్చారు. గడిచిన పది సంవత్సరాల్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రేషన్ కార్డు,ఇళు ఇవ్వలేదని విమర్శించారు. పాలేరు తన సొంత ఇల్లు కాబట్టి అక్కడి ప్రజలు ఇచ్చిన పదవితో వారందరి కోరికలు తీరుస్తానన్నారు. రాబోయే మూడు సంవత్సరాల్లోపే పాలేరులోని అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇప్పిస్తానని స్పష్టం చేశారు. అతి కొద్ది రోజుల్లోనే అర్హులైన వారందరికీ తీపి కబురు అందుతుందని తెలిపారు. ఉచిత కరెంటు కోసం అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను వెలికి తీసి వాటిలో పేదలకు ఇళ్ళు నిర్మాణం చేస్తామని తెలిపారు. ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేయిస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ వివిధ శాఖ అధికారులు, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్టంలో కాంగ్రెస్కు పెరుగుతున్న ఆదరణ

కారేపల్లి, జూన్8, ప్రజా జ్యోతి:
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్కు పార్టీకి రోజురోజుకు ఆదరణ



పెరుగుతుందని ఎమ్మెల్సీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్న గెలుపుతో ఈ విషయం రుజువైందని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. శనివారం సింగరేణి మండలంలోని కాంగ్రెస్ నాయకుడు ఎండి యాకూబ్ అలీ నివాసంలో తేనేటి విందు స్వీకరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న గెలుపుతో ప్రజాస్వామ్యం రాష్ట్రంలో బలపడిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత చెప్పిన విధంగానే అభయహస్తం 6 గ్యారంటీలను దాదాపుగా పూర్తి చేశామని మిగతా అభివృద్ధి కార్యక్రమాలను చేసేందుకు ఎన్నికల కోడ్ తో అభివృద్ధికి అంతరాయం కలిగిందని ఇక పూర్తిస్థాయిలో అభివృద్ధి దిశగా ప్రభుత్వం దృష్టి సారిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేస్తున్నారని ఆ దిశగా రాబోయే రోజులలో స్పష్టమైన అభివృద్ధి సంక్షేమం దిశగా పయనిస్తామన్నారు. నియోజకవర్గ ఏజెన్సీ ప్రాంతం కావడంతో అభివృద్ధి ఫలాలు అధికంగా చేయాల్సిన బాధ్యత ఉందని ఆ దిశలోనే పనిచేస్తానన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పాలన సాగిస్తానన్నారు. అంతకుముందు పార్టీ కార్యాలయం వద్ద తీన్మార్ మల్లన్న గెలుపు సందర్భంగా బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిత్య కృషి వలుడు..అక్షర యోధుడు రామోజీరావు

-టియుడబ్ల్యూజే (ఐజేయు) ఘన నివాళులు -ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సంతాప సభ

-రామోజీ అంటే ఒక నమ్మకం, విశ్వాసం: రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్ నారాయణ

ఖమ్మం ప్రతినిధి జూన్ 8 ప్రజా జ్యోతి.
నిత్య కృషి వలుడు.. అక్షర యోధుడు రామోజీరావు అని పలువురు వక్తలు కొనియాడారు. ఆయన వ్యక్తి కాదు ఒక శక్తి అని అన్నారు. సమాజంలో చైతన్యం, సామాజిక సేవ, ఆయన ఏ పని చేపట్టిన అందులో కొత్త వరవడి సృష్టించారన్నారు. ఈనాడు పత్రిక అధినేత రామోజీరావు అకాల మరణం పట్ల టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ఆయన మృతికి నివాళులర్పిస్తూ ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సంతాప సభ ఏర్పాటు చేశారు. రామోజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంతాప సభలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్టేకొల రామనారాయణ మాట్లాడారు. నిత్య కృషి వలుడు.. అక్షర యోధుడు రామోజీరావు అని కొనియాడారు. రామోజీ అంటే ఒక నమ్మకం, ఒక విశ్వాసమన్నారు. ఖమ్మంలో జరిగిన సారా వ్యతిరేక ఉద్యమ సభలో రామోజీరావు పాల్గొన్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన ఒక సంఘ సంస్కర్త అని కొనియాడారు. రామోజీరావు ప్రారంభించిన పత్రిక, సినిమా, పచ్చళ్ళు, వస్త్రాలు ఫిలిం సిటీ ఇతర వ్యాపారం ఏదైనా తన ముద్ర వేశార న్నారు. పత్రికా రంగంలో అబద్దాలు ఆడకూడదు, నిజాలు రాయాలి, సమాజానికి ఉపయోగపడాలని నిత్యం పరితపించేవారని అన్నారు. రామోజీ రావు లాంటి వ్యక్తులు దొరకటం బహు అరుదన్నారు. ఈనాడులో ఏదైనా వార్త వస్తే అది గెజిట్ గా అధికారులు భావించిన రోజులు ఉన్నాయన్నారు. అనేక మందిని కలం సైనికులుగా తీర్చిదిద్దారని కొని యాడారు. రామోజీ గ్రూప్ సంస్థల ఉద్యోగ, ఉపాధి ద్వారా అనేక కుటుంబాలు బాగుపడ్డాయన్నారు.
ఆయన వంద సంవత్సరాలు బతుకుతారని అనుకున్నాను అంతలా వ్యాయామం, ఆహారపు అలవాట్లు, శరీర నిర్మాణం ఉండేదని విన్నాని కానీ ఆయన అకాల మరణం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. ఆయన మరణం పత్రిక రంగానికి తీరని లోటన్నారు. టియుడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణు, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు నలజాల వెంకట్రావు, ఖమ్మం నగర అధ్యక్షులు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మైస



పాపారావు, , జిల్లా నాయకులు గోగిరెడ్డి శ్రీనివాస రెడ్డి యన్ శివ కె. గోపి మొయినుద్దీన్, నామ పురుషోత్తం కె వెంకటేశ్వర్లు కళ్యాణ్ చక్రవర్తి, నాగేందర్ రెడ్డి, మధులత, ఈనాడు సీనియర్ పాత్రికేయులు అర్జున్ సింగ్ మాట్లాడారు. రామోజీరావు సేవలు, ఈనాడు అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు శివ, భూపాల్, వేణు, ఈనాడు విలేకరులు లాల, శేష వర్ధన్ రెడ్డి, ఉపేందర్(ఈటీవీ), పవన్ తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ ఫిజియోథెరపీ హాస్పటల్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

కూసుమంచి జూన్08 ప్రజా జ్యోతి
కూసుమంచి మండలంలో శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



పర్యటించారు. పర్యటనలో భాగంగా కూసుమంచి మండల కేంద్రములో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండి కలిమ్ కుమార్తె డాక్టర్ అర్షియ జబీన్ ఆధ్వర్యంలో నూతన స్టార్ ఫిజియోథెరపీ హాస్పటల్ ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నూతన హాస్పటల్ లో ఆర్థోపెడిక్ ,న్యూరాలజీ ,గైనకాలజీ , పేడియాట్రిక్, గేరియాటిక్,పోస్ట్ ఆఫ్ రీహాబిటేషన్ సంబంధించిన వైద్యం ప్రజలకు అందుబాటులో ఉండనుందని డాక్టర్ అర్షియ జబీన్ తెలిపారు. అలాగే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా హాస్పటల్ ను ప్రారంభించడం శుభపరిణామం భావిస్తూ మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పాపులర్ ఛానల్ చైర్మన్ సాదిక్ అలీ , కూసుమంచి గ్రామ స్థానిక ఎంపీటీసీ మాదాసు. ఉపేందర్, కూసుమంచి గ్రామ మాజీ సర్పంచులు చెన్న మోహన్ , గుండా దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండ శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు నున్న వత్. బిక్షం నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు భారీ వీరభద్రం, అర్వపల్లి జనార్దన్ గౌడ్, భూపాల్ రెడ్డి, కొండ మైపాల్, ఎస్కే నాగుల్ మీరా, సైదా నాయక్, పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ని ప్రారంభించిన జిల్లా జడ్జి జి. రాజగోపాల్

ఖమ్మం లీగల్ జూన్ 8 ప్రజా జ్యోతి.
పెండింగ్ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని జిల్లా జడ్జి జి. రాజగోపాల్ కక్షిదారులకు సూచించారు. రాజ మార్గమే రాజీ మార్గమని అభిప్రాయపడ్డారు. శనివారం లోక్ అదాలత్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా జడ్జి మాట్లాడుతూ దీర్ఘ కాలంగా పరిష్కారం కాని కేసులు లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవడం వల్ల సత్వర న్యాయం జరుగుతుంది అన్నారు. కేసులు ట్రయల్ పూర్తయి, తీర్పు రావడానికి ఒక నిర్ధారిత సమయం వుండదని, లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకుంటే ఇరు పార్టీలకు న్యాయం జరగడంతో బాటు, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ సక్సెస్ కావడంతో బార్ అసోసియేషన్ సహకారం వుంటుందని, గతంలో కూడా న్యాయవాదులు సహకరించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో రాజీ పడిన ఇద్దరు దంపతులను, యక్సిడెంట్ కేసులో రాజీ పడి 14లక్షల అవార్డ్ పొందిన పిటిషనర్ నీ జిల్లా జడ్జి అభినంచి, వాటికి మొక్కలను బహుకరించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ జిల్లా జడ్జీలు, సీనియర్ సివిల్ జడ్జీలు, జూనియర్ సివిల్ జడ్జీలు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు మరియు కక్షిదారులు పాల్గొన్నారు.




## కె.వి స్కూల్ ను ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే.

కారేపల్లి,మే 08, ప్రజా జ్యోతి:
నాణ్యమైన విద్యను అందించి మండల ప్రజల మన్ననలు పొందాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు.శనివారం



సింగరేణి మండల కేంద్రం కారేపల్లి లోని జడల కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటుచేసిన కె.వి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ఆయన ప్రారంభించారు.ముందుగా కళాశాల ప్రిన్సిపల్ కోటేశ్వరరావు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు పుష్పగుచ్చం అందించి,శాలువాకప్పి సన్మానించారు. రిబ్బన్ కట్ చేసి పాఠశాలను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల నిర్వాహకులు నాణ్యమైన విద్యను బోధించాలని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ప్రారంభించడం సంతోషకరమని, భవిష్యత్తులో విద్యార్థులు రాణించాలంటే ఇంగ్లీష్ మీడియం తప్పనిసరి అయిన ఈ రోజుల్లో మారుతున్న కాలానికి అనుగుణంగా ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని అన్నారు.విద్యార్థులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో పాఠశాల యాజమాన్యం తగు ప్రమాణాలు పాటించాలని సూచించారు.సుదూర ప్రాంతాలకు ఇంగ్లీష్ మీడియం చదువులకు తమ పిల్లలను పంపిస్తున్న తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కే.వి స్కూల్ కరస్పాండెంట్ కోటేశ్వరరావు,ప్రిన్సిపల్ నరేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,రామ్మూర్తి నాయక్,సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య,ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాస్,మల్లెల నాగేశ్వరరావు,ఎస్సీ అధ్యక్షులు మేదరి ప్రతాప్,ఎండి యాకూబ్ అలీ,ధారావత్ వినోద్,జడల వెంకటేశ్వర్లు,గుగులోత్ భీముడు, హీరాలాల్,మేదరి రాజా,తదితరులు పాల్గొన్నారు.

## ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటిసారిగా 32 మంది గాయకులతో 32 గంటల పాటు సుదీర్ఘ గానలహరి

ఖమ్మం కల్చరల్ జూన్ 8 ప్రజా జ్యోతి.
ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో 32 గంటల పాటు 32 మంది గాయకులతో సుదీర్ఘ గానలహరి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు నాగబత్తిని రవి , సాయిశ్రీ





డెవలపర్స్ %డ% కన్స్ట్రక్షన్స్ యం.డి కమర్తపు శ్రీధర్ , పారుపల్లి సురేష్ , అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళాసాంస్కృతిక సంస్థ కార్యదర్శి అన్నాబత్తుల సుబ్రహ్మణ్య కుమార్ , 32 గంటల సుదీర్ఘ గానలహరి గాంధర్వరాలు శ్రీమతి వంజా మాలతీ నాయుడు , ప్రముఖ సీనియర్ గాయకుడు వీవీ.రెడ్డి తదితరులు పాల్గొని నటరాజ విగ్రహానికి మరియు గానగాంధర్వులు కీర్తిశేషులు యస్.పి.బాలసుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారని స్వర మధురిమ కల్చరల్ ఈవెంట్స్ అధ్యక్షుడు ఇసనపల్లి నగేశ్ తెలిపారు . ఈ కార్యక్రమానికి ఖమ్మం తో పాటు ఇతర జిల్లాలు , రాష్ట్రాల నుండి గాయని గాయకులు మరియు జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్ , ఇండియా కో- ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ , వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ కో- ఆర్డినేటర్ , 30 గంటల నాన్స్టాప్ సింగర్ %డ% 8 ఇంటర్నేషనల్ రికార్డ్ హెూల్డర్ శ్రీమతి. డా ll నాగశ్రీ , తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ , జిల్లా చీఫ్ కో- ఆర్డినేటర్ , ఖమ్మం యడ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు .

## ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళలకు చట్టపరంగా రక్షణ కల్పించాలి

ఖమ్మం జూన్ 8 ప్రజా జ్యోతి.
వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం జిల్లా కమిటీ నిర్వహించడం జరిగింది . ఈ సమావేశానికి మహిళా సంఘం జిల్లా నాయకులు చిప్ప సత్యవతి



అధ్యక్షత వహించారు . ఈ సందర్భంగా వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం అధ్యక్షురాలు పి.ఆర్ దేవి మాట్లాడుతూ సమాజంలో మహిళలపై ఎక్కువగా అత్యాచారాలు , అఘాయిత్యాలు , జరుగుతున్నాయి . ఆకతాయిల ఆగడాలు ఎక్కువయ్యాయి . ఇదే కాక తెలిసి తెలియని వయసులో వివాహాలు జరిగి పిల్లలయిన తర్వాత ఆర్థిక ఇబ్బందులతో పాటు కుటుంబ కలహాలు వచ్చి భార్యాభర్తల మధ్యలో అవగాహన లేక జరిగే గొడవలలో పిల్లల పోషణ భారం మహిళలపై పడి మహిళలు ఇబ్బంది పడుతున్నారు . మహిళలకు సమాజంలో రక్షణ లేదు చట్టపరంగా కూడా మహిళలకు న్యాయం జరగడం లేదు అని అన్నారు . ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళలకు రక్షణ కల్పించాలని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు . విద్య , వైద్యం , ఉద్యోగాలలో అన్ని రంగాలలో యువతి యువకులకు అవకాశాలు కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు . నిరుపేదలకు అట్టడుగు వర్గాల ప్రజలకు అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు , ఇల్లు , రేషన్ కార్డులు , వృద్ధులకు ఒంటరి మహిళలకు పింఛన్లు , వికలాంగులకు పింఛన్లు ఇవ్వాలని కోరారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు భీ.మణి , ఉపాధ్యక్షులు కే.అనంతలక్ష్మి , జిల్లా నాయకులు ఈశ్వరి , కే.లక్ష్మి , ఉపాధ్యక్షురాలు చాట్ల సునీత , వినోద , ఎం.ధనలక్ష్మి , ఎస్.మంగమ్మ , రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు .

## అంతక్రియ ఖర్చులకు ఆర్థిక సాయం

నాంపల్లి,జూన్ ,08(ప్రజాజ్యోతి): మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన ఆవుల బిక్షమయ్య అదే గ్రామ నివాసి దుబ్బ శోభ ఇరువురు అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం విషయం తెలుసుకున్న స్థానిక తాజా మాజీ సర్పంచ్



అంగిరేకుల పాండు మృతుల కుటుంబాలను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం ఇరువురి కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు మారగోని శంకర్, గోపు యాదయ్య, గోపు వెంకటయ్య,నల్లపు బాలరాజు, బచ్చనగోని శంకర్, నల్లగాసు ఎల్లయ్య ,నూనె వెంకటయ్య, మట్టిపల్లి అంజయ్య,దుబ్బా యాదయ్య, గజ్జల లక్ష్మయ్య, మేడిపల్లి జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేపప్రసాదం ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

మందు కోసం ఆస్తమా బాధితులు పెద్దఎత్తున వస్తున్నారు. క్యూలైన్‌లో ఉన్నవారికి నాలుగు గంటలకుపైగా సమయం పడుతోంది. భారీ సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో నాంపల్లి పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జాం అయ్యింది. జూన్ 9 ఉదయం 11గంటల వరకు పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. బత్తిని సోదరులు అందించే చేప ప్రసాదం రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. అది తీసుకుంటే ఆస్తమా, ఉబ్బసం, శ్వాస సమస్యలు తొలగి పోతాయంటూ కొందరు విశ్వసిస్తారు. దీంతో ప్రతి సంవత్సరం రెండ్రోజులపాటు బత్తిని సోదరులు చేప మందు పంపిణీ చేస్తుంటారు. మృగశిర కార్తె తర్వాత మాత్రమే



వారు చేప మందు ఇవ్వడం ప్రత్యేకం. బత్తిని సోదరుల ఇంట్లో ఉన్న బావి నీటిలో ఔషధ గుణాలు ఉంటాయని కొంతమంది విశ్వసిస్తారు. ఆ నీటితో ప్రసాదం తయారు చేయడంతో శ్వాస సంబంధిత బాధితులు ఎగబడుతున్నారు. మందును చేప పిల్లల నోట్లో కుక్కి.. దాన్ని బాధితుల గొంతులో వేస్తారు. దీంతో వారికి శ్వాస సంబంధిత వ్యాధులు తగ్గుతాయని బత్తిని సోదరులు చెప్తుంటారు. కానీ ఈ మందుకు ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవు. చేపమందు కోసం వచ్చే వారి కోసం టీజీ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. నగరంలోని ప్రధాన ప్రాంతాల నుంచి నాంపల్లికి ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించింది. చేప ప్రసాదం పంపిణీలో విషాదం చోటుచేసుకుంది. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో చేప ప్రసాదం కోసం క్యూ లైన్ నిలబడ్డ వ్యక్తి సొమ్మసిల్లి కిందికి పడిపోవడంతో స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గంటల వ్యవధిలోనే ఆ వ్యక్తి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి నిజామాబాద్ జిల్లావాసిగా గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతిని కుటుంబ సభ్యులకు ఈ ఘటనపై సమాచారం ఇచ్చేందుకు దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. నాంపల్లిలో నిన్న సాయంత్రం నుంచే చేప మందు కోసం నాంపల్లి ఎగ్జిబిషనల్ కు పెద్ద సంఖ్యలో పలుప్రాంతాలనుంచి ప్రజలు తరలి వచ్చారు. టోకన్ల కోసం క్యూ లైన్లో నిలబ్బారు. అయితే చేప ప్రసాదం కోసం క్యూ లైన్ లో నిలబడిన వ్యక్తి ఒక్కసారిగా కిందికి పడిపోవడంతో అక్కడున్న వారు తట్టి లేపిన ఆ వ్యక్తిలో చలనం లేకపోవడంతో స్థానికులు అక్కడే వున్న పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో అక్కడకు చేరుకున్న మహిళా పోలీసు స్పృహతప్పిన వ్యక్తిపై నీళ్లు చెల్లింది. వ్యక్తి స్పందించ లేదు. సీపీఆర్ చేసిన ఫలితం కనిపించకపోవడంతో అంబులెన్స్ ను పిలిపించారు. వెంటనే అక్కడి నుంచి కేర్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. అయితే సొమ్మసిల్లి పడిపోయిన వ్యక్తితో ఎవరు వచ్చారు? నిజామాబాద్ నుంచి ఆ వ్యక్తి ఒక్కడే వచ్చాడా? అనే దానిపై ఆరా తీస్తున్నారు. అయితే చేప మందుతో ఆస్తమా లేకుండా చేసుకుందామని వచ్చిన వ్యక్తి కానరాని లోకానికి వెళ్లిపోయాడు అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలు నిలబెట్టుకునేందుకు వస్తే.. వ్యక్తే మృత్యువాత పడ్డాడని కన్నీరుమున్నీరయ్యారు. వ్యక్తి మృతితో అధికారులు అప్రమత్తమయ్యారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎవరికైనా ఆరోగ్యం బాగాలేదనిపిస్తే వారు నిలబడిన చోటే సేదతీరాలని తెలిపారు .

## యూపిలో కాంగ్రెస్ ధన్యవాద్ యాత్ర

మొదటిపేజీ తరువాయి..

తెలుపుతూ కాంగ్రెస్ రాష్ట్రవ్యాప్తంగా యాత్ర చేపట్టేందుకు సిద్ధమైంది. యూపీలోని 403 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 'ధన్యవాద్ యాత్ర' పేరిట కాంగ్రెస్ యాత్రను చేపట్టనుంది. జూన్ 11న ప్రారంభమై 15న ముగియనున్నట్లు తెలుస్తోంది. ఈ యాత్రలో పార్టీ సీనియర్ నేతల నుంచి కార్యకర్తలు పాల్గోనున్నారు. రాష్ట్రంలోని ప్రజలను కలిసి కృతజ్ఞతలు తెలుపనున్నారు. భారత రాజ్యాంగ ప్రతిని ఇచ్చి వారిని సత్కరించనున్నారు. 80 ఎంపీ స్థానాలున్న యూపీలో విపక్ష 'ఇండియా కూటమి' 43 సీట్లు గెలుచుకోగా.. భాజపాకు 33 మాత్రమే దక్కాయి. సమాజ్‌వాదీ పార్టీ 37.. కాంగ్రెస్ 6 స్థానాలను సొంతం చేసుకున్నాయి. హస్తం పార్టీకి కంచుకోటగా పేరొందిన రాయ్‌బరేలీ నుంచి రాహుల్ గాంధీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. 2019 ఎన్నికల్లో భాజపా 62 స్థానాలు గెలుచుకోగా.. ఎస్పీ, కాంగ్రెస్‌లు వరుసగా ఒకటి, ఐదు స్థానాలకు పరిమితం అయ్యాయి. అయితే, ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు భిన్నంగా యూపీ ఎన్నికల్లో వచ్చిన ఈ గణనీయమైన మార్పుపై కూటమి హర్షం వ్యక్తంచేసింది.



## మఖ్తల్ - బైరంపల్లి మధ్య రాకపోకలకు అంతరాయం

### శుక్రవారం కురిసిన భారీ వర్షానికి కోతకు గురైన ప్రధాన రహదారి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 08 (ప్రజా జ్యోతి): శుక్రవారం సాయంత్రం అరగంట పాటు కురిసిన భారీ వర్షానికి వాడుకలు,వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తుండడంతో బైరంపల్లి





గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి కోతకు గురైంది. నారాయణపేట జిల్లా మాగనూర్ మండలంలో శుక్రవారం సాయంత్రం ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం అరగంట పాటు కురవడంతో బైరంపల్లి గ్రామంలో వాడుకలు, వాగులు మఖ్తల్ నుండి బైరంపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై ఉద్ధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో భారీ వర్షానికి బైరంపల్లి గ్రామం నుండి మఖ్తల్ పట్టణానికి వెళ్లేందుకు అంతంత మాత్రంగానే ఉన్న మట్టి రోడ్డు కోతకు గురికావడంతో బైరంపల్లి గ్రామ ప్రజలు దినసరి పనిమీద మఖ్తల్ పట్టణానికి వెళ్లి తిరిగి తమ గ్రామానికి వెళ్లేందుకు మరియు మఖ్తల్ పట్టణానికి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బైరంపల్లి గ్రామం తెలంగాణ,కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఉ ఒడటంవల్ల నేటికీ ఆ గ్రామ ప్రజలు రహదారి చూడని పరిస్థితి దశాబ్దాల కాలం నుంచి రోడ్డు సదుపాయం లేక గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర సమయాలలో అంబులెన్స్ రావాలంటే కూడా రాలేని పరిస్థితి అని తమ గ్రామానికి సరైన రోడు సౌకర్యం లేక ఒకరిద్దరూ హాస్పటల్ కు తీసుకెళ్తుంటే మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయారని అన్నారు. మఖ్తల్ నియోజకవర్గ కేంద్రానికి తమ గ్రామం కేవలం 13 కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ కూడా రోడ్డు వేసే నాధుడు లేడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఎందరో రాజకీయ నాయకులు వచ్చి ఓట్ల కోసం నెరవేర్చని హామీ ఇచ్చి తమ ఓటమి దండుకొని ఎన్నికల ముగిశాక తమ గ్రామానికి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా గాలికి వదిలేస్తున్నారని అన్నారు. మాగనూర్ మండలంలోని పునరావాస గ్రామమైన ఉజ్జెల్లి గ్రామానికి వేసిన బీటీ రోడ్డు నుండి కేవలం 5 కిలోమీటర్ల దూరంలో గల తమ గ్రామానికి రోడ్డు వేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వర్షాలు కురిస్తే చాలు గ్రామానికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయని ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు అధికారులు బైరంపల్లి గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి రోడ్డు పనులను ప్రారంభించాలని ప్రజలు కోరారు.

## రాజీమార్గమే రాజ మార్గము

### ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్ డిఎల్ఎస్ఎ మహమ్మద్ అబ్దుల్ రఫీ

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్08: నారాయణపేట జిల్లాలో రాజీమార్గమే రాజ మార్గమని,రాజిమార్గంతో ఎలాంటి కేసులైనా పరిష్కరించుకోవచ్చని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి





కం చైర్మన్ డిఎల్ఎస్ఎ నారాయణపేట మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు.శనివారం కోర్టు ఆవరణలో జరిగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో డిఎల్ఎస్ఎ కార్యదర్శి కం సీనియర్ సివిల్ జడ్జి జి. శ్రీనివాస్,జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జకియా సుల్తానా, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప,లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్,ఇతర న్యాయ వాదులు కలిసి లోక్ అదాలత్ కు వచ్చిన వివిధ రకాల కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ...ప్రజలకు సేవ చేయడం మన కర్తవ్యం అన్నారు. ప్రజలు తమకు అండగా నిలిచి సహకరించాలని కోరారు.కాగా శనివారం నాటి లోక్ అదాలత్ లో నారాయణపేట జిల్లా కోర్టు పరిధిలో 5021 కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించారు.జిల్లాలో 12 పోలీస్ స్టేషన్లతో పాటు రెండు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల (కోస్గి,నారాయణపేట) పరిధిలో ఉన్న కేసులకు న్యాయవాదులు సహకరించి పరిష్కారానికి కృషి చేశారు.కాగా మొత్తం కేసుల పరిష్కారానికి గాను రూ 12, 15790ఆదాయం



ప్రభుత్వానికి సమకూరిందని కోర్టు సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి జి. శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇరువురు అవగాహనతో కేసులను రాజీ చేసుకుని సంతోషంగా ఉ ఒడాలని సూచించారు.జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్ మాట్లాడుతూ..లోక్ అదాలత్ మంచి అవకాశమని లోక్ అదాలత్ లో ఇద్దరూ గెలుస్తారని తెలిపారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ..ప్రతి రెండు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందన్నారు. చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ కే. లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేని వారి కేసులను ఉచితంగా వాదించడానికి న్యాయవాదులను నియమిస్తుందని, అలాగే లోక్ అదాలత్ కేసుల సమస్యల కోసం 15100 టోల్ ఫ్రీ నంబర్ ను ఉ పయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇతర న్యాయవాదులు కక్షిదారులు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజీగా సిఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

రాహుల్, ప్రియాంకలను సిఎం రేవంత్ అభినందించారు. ఇదిలావుంటే తెలంగాణలో నామినేటడె పోస్టుల కోసం నేతలు ఎదురు చూస్తున్నారు. తాజాగా లోక్‌సభ ఎన్నికలు ముగియనున్న నేపథ్యంలో ఈ అంశంపై చర్చించే అవకాశం ఉంది. నామినేటెడ్ పోస్టుల భర్తీ, పీసీసీ కొత్త అధ్యక్షుడి ఎంపికపై చర్చించనున్నట్లు సమాచారం. సీడబ్ల్యూసీ సమావేశంలో తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపదాస్ మున్సి కూడా పాల్గొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు వంశీ చంద్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఇతర నేతలు కూడా హాజరు అయ్యారు. మంత్రివర్గ విస్తరణ జరిగితే తనకు అత్యంత సన్నిహితులకు అవకాశం ఇవ్వాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. గత ఎన్నికల్లో అందరికీ సీట్లు ఇచ్చే అవకాశం లేదు. అలాంటి వారికి ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించి మంత్రివర్గంలోకి తీసుకుంటామని గతంలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు ఇద్దరు ముగ్గురు నేతలను మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. అందుకు తగ్గట్టుగానే పార్టీ అగ్రనాయకత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లభిస్తే తదుపరి ప్రక్రియను పూర్తి చేసేందుకు రేవంత్ రెడ్డి సన్నాహాలు చేస్తున్నారు.



## జగన్, కెసిఆర్‌లకు బుద్ధి చెప్పిన ప్రజలు: వివేక్

తిరుమల,జూన్8: తెలుగు రాష్ట్రాల మాజీ సీఎంలపై చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో కేసీఆర్, జగన్‌కు ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. అహంకారంతో విర్రవీగితే ప్రజలు ఇలాగే సమాధానం చెప్తారని ఘాటుగా స్పందించారు. ఈ మేరకు ఎమ్మెల్యే వివేక్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ.. తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కేంద్రంలో మోడీకి సైతం ఆదరణ తగ్గిందని, దానికి ఎన్డీయే కూటమి గెలుపొందని సీట్లే నిదర్శనమన్నారు ఎమ్మెల్యే వివేక్. లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఈడీ, సీబీఐలతో అభ్యర్థులను బెదిరించి గెలవాలని చూసిందని ఆరోపించారు. కానీ ప్రజలంతా గమనిస్తున్నారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి లోక్ సభ, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మంచి మెజారిటీ వచ్చిందన్నారు. పెద్దపల్లి ఎంపీగా వంశీకృష్ణ మంచి మెజారిటీతో గెలవడం చాలా సంతోషంగా ఉ ఒదన్నారు. అహంకార నేతలకు ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు.



## మీడియా దిగ్గజం రామోజీ కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

ఉన్న ఆయన తిరిగి కోలుకుంటారని తామంతా భావించామని.. కానీ ఇలాంటి వార్త వినాల్సి వస్తుందని అనుకోలేదని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు వారి జీవితాల్లో అత్యంత ప్రభావవంతమైన ముద్ర వేసిన రామోజీరావు తెలుగు ప్రజల ఆస్తి అని.. ఆయన మరణం రాష్ట్రానికే కాదు, దేశానికి కూడా తీరని లోటని చంద్రబాబు అన్నారు. సమాజ హితం కోసం అనుక్షణం పనిచేసిన ఆయన కీర్తి అజరామరం అని పేర్కొన్నారు. ఈనాడు గ్రూపు సంస్థలు స్థాపించి వేల మందికి ఉపాధి కల్పించారన్నారు. మీడియా రంగంలో రామోజీరావుది ప్రత్యేకమైన శకం అని చంద్రబాబు కొనియాడారు. ఎన్నో సవాళ్లను, సమస్యలను అధిగమించి...ఎక్కడా తలవంచకుండా విలువలతో సంస్థలను నడిపిన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. దశాబ్దాల పాటు తన ప్రయాణంలో అనుక్షణం ప్రజల మంచి కోసం, సమాజ హితం కోసం రామోజీరావు పనిచేశారని అన్నారు. మీడియా రంగంలో ఆయనొక శిఖరమని, ఆయన ఇక లేరు అనే విషయాన్ని తాము జీర్ణించుకోలేక పోతున్నామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రామోజీరావుతో తన 4 దశాబ్దాల అనుబంధాన్ని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. మంచిని మంచి, చెడును చెడు అని చెప్పే ఆయన తీరు.. తనను ఆయనకు ఎంతో దగ్గర చేసిందని అన్నారు. సమస్యలపై పోరాటంలో ఆయన తనకు ఒక స్ఫూర్తి అని కొనియాడారు. ప్రజలకు మంచి పాలసీలు అందించే విషయంలో తాను రామోజీ సూచనలు, సలహాలు తీసుకునేవాడినని గుర్తు చేసుకున్నారు. రామోజీ అస్తమయంపై ఆయన కుటుంబ సభ్యులకు, ఈనాడు గ్రూపు సంస్థల సిబ్బందికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని చంద్రబాబు ప్రార్థించారు. ఆయన పార్థివదేహాన్ని రామోజీ ఫిల్మ్ సిటీకి తరలించారు. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు అక్కడికి తరలివెళ్లి మీడియా సంస్థ అధినేతకు నివాళులర్పిస్తున్నారు. రామోజీ రావు మరణ వార్త సినీ ఇండస్ట్రీని తీవ్రంగా కలచివేసింది. ఈ నేపథ్యంలో రామోజీ మృతి పట్ల సినీ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఆయన మరణానికి సంతాప సూచికంగా ఆదివారం చిత్ర పరిశ్రమకు బంద్ ప్రకటించారు. ఈ మేరకు చలనచిత్ర నిర్మాతల మండలి ప్రకటన విడుదల చేసింది. ఆదివారం అన్ని షూటింగ్‌లూ నిలిపివేస్తున్నట్లు తెలిపింది. ఇదిలావుంటే ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు శనివారం ఉదయం తుది శ్వాస విడిచారు. ఆయన పార్థివదేహాన్ని రామోజీ ఫిల్మ్‌సిటీకి తరలించారు. ఈ సందర్భంగా ఆయనకు నివాళులర్పించేందుకు



పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చారు. టాలీవుడ్ దర్శకధీరుడు ఎస్-ఎస్ రామజౌళి, ఆయన భార్య రమా రాజమౌళి, కీరవాణి, రాజేంద్ర ప్రసాద్, ఏపీ మాజీ మంత్రి పరిటాల సునీత, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు, బ్యాడ్మింటన్ కోచ్ పు÷-లలెల గోపీచంద్ తదితరులు రామోజీ పార్థివదేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు.

## రామోజీ మహత్తర దార్శనికుడు

మొదటిపేజీ తరువాయి..

ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, అసంఖ్యాక అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు చెప్పారు. ఆయన మృతి దిగ్భ్రాంతికి గురిచేసినట్లు తెలిపారు. ఈనాడు సంస్థల అధినేత రామోజీ రావు మరణం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ మేరకు ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సంతాపం ప్రకటించారు. రామోజీరావు మృతితో దేశం ఓ మీడియా దిగ్గజాన్ని కోల్పోయిందన్నారు. 'రామోజీ మరణంతో మీడియా, వినోద రంగం ఓ టైటాన్‌ను కోల్పోయింది. రామోజీరావు ఓ వినూత్న వ్యాపారవేత్త. ఈనాడు వార్తా పత్రిక, ఈటీవీ న్యూస్ నెట్‌వర్క్, రామోజీ ఫిల్మ్ సిటీ సహా అనేక సంస్థలను స్థాపించి ఎంతో మందికి ఉపాధి కల్పించారు. తన దూరదృష్టితో ఎన్నో విజయాలు సాధించి సమాజంలో చెరగని ముద్రవేశారు. మీడియా, సినీ పరిశ్రమలకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. పద్మవిభూషణ్ అందుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులు,



శ్రేయోభిలాషులకు నా ప్రగాఢ సానుభూతి' అని రాష్ట్రపతి ముర్ము తన ట్వీట్‌లో పేర్కొన్నారు. రామోజీరావు మృతి పట్ల భాజపా, కాంగ్రెస్ అగ్రనేతలు రాజ్‌నాథ్‌సింగ్, మల్లికార్జున ఖర్గే సంతాపం ప్రకటించారు. రామోజీరావు మరణం మీడియా, సినీ రంగానికి తీరని లోటని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. మీడియా, చలనచిత్రాల రంగాల్లో ఆయన తనదైన ముద్ర వేశారన్నారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పాత్రికేయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కొనియాడారు. సినీ నిర్మాతగా, మీడియా సంస్థల అధినేతగా, విద్యావేత్తగా రామోజీరావు అనేక సేవలు అందించారని, ఆయన మరణం విచారకరమన్నారు. మీడియా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన దూరదృష్టి గల వ్యక్తి రామోజీరావు అని అన్నారు. సినిమా, పాత్రికేయ రంగానికి విశేష కృషి చేశారని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ఖర్గే ప్రకటించారు.ఈనాడు సంస్థల అధినేత రామోజీరావుమృతి పట్ల పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు రామోజీరావుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'ఈనాడు గ్రూప్, ఈటీవీ నెట్‌వర్క్, ఫిల్మ్ సిటీ వ్యవస్థాపకులు రామోజీరావు మరణవార్త దిగ్భ్రాం÷-రతికి గురిచేసింది. కమ్యూనికేషన్ ప్రపంచానికి ప్రత్యేకంగా తెలుగు మీడియాకు ఆయన దార్శనికుడు. ఆయన గురించి నాకు బాగా తెలుసు. మంచి పరిచయం ఉంది. ఓసారి ఫిల్మ్‌సిటీకి నన్ను ఆహ్వానించారు. ఫిల్మ్‌సిటీ సందర్శన మధురానుభూతి నాకు ఇంకా గుర్తుంది. ఆ జ్ఞాపకాలను ఎప్పటికీ మర్చిపోలేను. ఆయన కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను' అని దీదీ పోస్ట్ పెట్టారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967